REGD. No. H 18

విడి ప్రతి 0–25 పై.

14–4–67 శుక్రవారం

VISIT
LEELA MAHAL
NELLORE.
'SANDS OF THE KALAHARI'
See the most daring adventures in the Australian desert,
Colour — Cinemascope

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 15

అమ్మకానికి
6 ఎకరాలు

నెల్లూరు సమీప గ్రామములో, నెల్లూరు చెరువు-నెల్లూరు కాయింకు పొరుగలగల 6 ఎకరాల మాగాణి అమ్మబడును. కావలసినవారు-
Advt. Box No. 158,
జమీన్ రైతు–నెల్లూరు

బొంబయి మిత్రుని లేఖాంశాలు


# మీనన్ గెలుస్తారా?

## చక్కెర, పాలధరల పెంపకం : కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చినందుకు ప్రజలపై అపరాధం!

(బొంబయినుండి ఒకమిత్రుడు మా కొకలేఖవ్రాశాడు. అందులో పాఠకులకు ఆసక్తి నికల్గించే విషయాలు కొన్ని వున్నాయి. ఆ భాగాలను దిగువ యిస్తున్నాము. –సం.]

...ఇక్కడ బొంబయిలో ప్రభుత్వం చేసిన మొట్టమొదటిపని చక్కెరధరను 4 పైసలు పెంచడం. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అధికారం కట్టపెట్టినందుకు మాపై విధింపబడిన అపరాధం ఇది. తాము పంపకంచేస్తున్న పాలధరకూడా పెంచబోతున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వమే ధరలు పెంచేస్తుంటే, ఇక ప్రయివేటు వ్యాపారులు పెంచకుండావుంటారా; వారూ పెంచేశారు. ఒక మామూలు హోటల్‌లో ఈరోజు (10 తేది) నుండి కప్పు టీ 25 పైసలకు, కప్పు కాఫీ 40 పైసలకు పెంచబడినవి. రెండుఇడ్లీలు 40 పైసలకు పెంచబడింది. వడ వగైరాల సంగతి సరేసరి.

దేశంలోనే పెద్దనగరంక్రింద భావింపబడుతూ, దాదాపు 50 లక్షల జనసంఖ్యగల బొంబయిలో వస్తువులకంటే మనిషి ప్రాణమే నలీసా అనిపిస్తుంది. మంచి జీతాలు సంపాదించుకునేవారికికూడా జరుగుబాటు కష్టమైపోతున్నది. ఇంతెందుకు, నానంగతిచూడండి; నాకు నెలకు రూ. 650 లు జీతంవస్తుంది; కాని ఏంలాభం?; ఒకమూలకు చాలడంలేదు. ఇదీ బొంబయి పొరుగస్థితి.



ఇక దేశంలో, దేశంలోనేగాదు యావత్ ప్రపంచంలో ఆసక్తినికల్గించే ఈశాన్య బొంబయి పార్లమెంటు ఉపఎన్నికను గూర్చి రెండుమాటలు: బార్వే మృతివల్ల యేర్పడిన ఈ ఉపఎన్నిక పోలింగ్ 23 తేది జరుగుతుంది. శ్రీ కృష్ణమీనన్, స్వర్గీయ బార్వే సోదరి పోటీచేస్తున్నారు. ఇప్పటిపరిస్థితినిబట్టి అవకాశాలు 50:50 అని చెప్పవచ్చు. అంటే ఇరువురూ సమాన బలంలో వున్నారన్నమాట. గత వర్యాయం కాంగ్రెస్ ఏదోచేసి విజయం సంపాదించిందనే అభిప్రాయం ఇక్కడ పౌరుల్లో ఈనాటికీవుంది. అందువల్ల ఈసారి మీనన్‌ను బలపరచేవారు తేలిగ్గా వదలిపెట్టదలచుకున్నట్లు కనబడదు. కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై, బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ గారలు వచ్చి మీనన్‌ప్రచారాన్ని ప్రారంభించినప్పుడుగాని ఎన్నికల ప్రచారం వేడి అందుకోదు.

ఒక్క జనసంఘంతప్ప, అన్ని వామపక్షాలు మీనన్‌ను బలపరుస్తున్నాయి. ఈ కారణంగా మీనన్ విజయావకాశాలు హెచ్చుగా కన్పిస్తున్నాయి. ఎస్. కె. పాటిల్‌ను ఓడించిన జార్జిఫెర్నాండెస్ కూడా మీనన్ అభ్యర్థిత్వాన్నే బలపరుస్తున్నాడు. పాటిల్ ఓటమికి కారణం వారి మిత్రబృందంలోని 'అతివిశ్వాసమే' నని యిచ్చటివారి అభిప్రాయం.

— —

# రాష్ట్రపతి ఎన్నిక : కాంగ్రెస్ పరిస్థితి

సాధారణంగా ఎన్నికలంటే జనానికి 'సరదా'. రాష్ట్రపతి పదవికి యీసారి జరుగుతున్న ఎన్నికలు దేశీయుల్లో విశేషమైన ఆసక్తినే రేకెత్తిస్తున్నాయి. నామినేషన్లు దాఖలైనాయి. అసలు ఎన్నికల రంగం సన్నద్ధమైంది. ఏమవుతుందో ఎవరు గెలుస్తారోననే ఆసక్తి, కుతూహలం సర్వత్రా కనపడుతున్నది. మే 6 తేదిన ఎన్నిక జరగవల్సివున్నది. మే 12 తేది నాటికి శ్రీ రాధాకృష్ణన్‌గారి టరమ్ పూర్తి అవుతుంది.





రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిపదవులకు కాంగ్రెస్ అభ్యర్థులు
డాక్టరు జకీర్‌హుసేన్ శ్రీ వి. వి. గిరి

రాష్ట్రపతి ఎన్నికలు ఎట్లా జరగాల్సి రాజ్యాంగచట్టంలో నిర్దేశించబడి వున్నది. ఈ ఎన్నిక విధానం సామాన్యుడికి కొంచెంకొంచెం అగమ్యంగానే, తికమక కల్గించేదిగానే వుంటుంది. ఓటు విలువలు, భాగారింతలు, అనాబా లెక్కలు, సవరింపులు, కూడికలు, తీసివేతలు –యిట్లా కొంచెం గజిబిజి వ్యవహారం గాబట్టి సామాన్య పాఠకుని సౌకర్యార్థం యీ ఎన్నిక విధానంగూర్చి యీక్రింద సంక్షిప్తంగా యిస్తున్నాం;

రాష్ట్రపతిని ఎన్నుకొనేందుకు వివిధ రాష్ట్రాల శాసనసభలలోని మొత్తం సభ్యులు; పులియు పార్లమెంటు సభల సభ్యులతో కూడిన ఓటర్లబృందం వొకటి యేర్పడుతుంది. శాసనమండలి సభ్యులకు, కేంద్ర పాలిత ప్రాంతాలశాసనసభా సభ్యులకు యీ ఎన్నికలతో ప్రమేయం వుండదు.

పార్లమెంటు సభ్యుల ఓటు విలువలో

—కొరప 6 వ పేజీలో

## నేను వూరుకుంటాననుకున్నారా?

—తెనాలిలో శ్రీ పి. సి.

"మంత్రివర్గంలో మావర్గానికి తగు ప్రాతినిధ్యం కల్పించలేదు. అయితే నేను వూరుకుంటానని అనుకున్నారా? మావారికోసం పోరాడితీరుతాను"

—హోంమంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు 11 తేది నెల్లూరునుండి హైదరాబాదుకు పోతూ తెనాలి స్టేషన్‌లో తనను కలుసుకొని ప్రశ్నలువేసిన విలేఖరులతో పైవిధంగా అన్నారట. నెల్లూరులోమాత్రం శ్రీ పి. సి. ఈవివాదంలోకి దిగలేదు; రాష్ట్ర రాజకీయాలపై ఏ అభిప్రాయమూ వెలిబుచ్చలేదు; పైగా తనను ఇందులోకి లాగవద్దని కోరారటకూడా!

ముంజేతి కంకణానికి అద్దం పనిలేదన్నట్లు, పి. సి. పై అభిప్రాయంపై మనవ్యాఖ్య ఎందుకు!

# తిరుగుబాటువర్గం ముందున్న రెండు మార్గాలు

ఒక్క "పి. సి."నే మంత్రివర్గంలో చేర్చడంవల్ల కాంగ్రెస్ పార్టీలోని తిరుగుబాటు వర్గమంతా సంతృప్తి చెందుతుందని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారుకూడా ఆశించలేదు కనుక, వారంరోజులపాటు మధనపడి ఈవర్గం నాయకత్రయం–బసిరెడ్డి, వెంగళరావు, రాజారామ్–చేసిన సంయుక్తప్రకటన ఇక్కడ ఎవరికీ ఆశ్చర్యాన్ని గొలుపలేదు.

తమవర్గానికి తగినంత ప్రాతినిధ్యం ఇవ్వలేదని ఈ నాయకులు పేర్కొన్నప్పటికి, వారు మంత్రిపదవులనే కోరుతున్నారని తాము భావించడంలేదనీ, కాంగ్రెస్ సంస్థను పునరుజ్జీవింపజేయడంలో సహకరిస్తామంటున్నారు, సంతోషం, కాంగ్రెస్ వాదులదేకాక, ప్రతిపక్షాలవారి సహకారం కూడాపొందాలని కాంక్షిస్తున్నప్పుడు, వారి సేవలనుకూడా ఉపయోగించుకుంటామని బ్రహ్మానందరెడ్డి సమాధానంచెప్పి తిరుగుబాటువర్గం విమర్శలను తేలికగా కొట్టివేశారు.

తిరుగుబాటువర్గంవారు గమనించవలసిన సత్యాలు కొన్నిఉన్నాయి సాధారణ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఏర్పడిన కలతలు, ముఖ్యంగా ఎన్నికల అనంతరం పార్టీ నాయకత్వం ఎవరు వహించాలనే విషయమై జరిగిన రభస, పోటీలు, పరస్పరదూషణలు, విద్రోహాలు వగైరా గమనించినప్పుడు, బ్రహ్మానందరెడ్డిగారు తమపట్ల తాముకోరిన వైఖరినే అవలంబిస్తారనుకొనడం పొరబాటు అవుతుంది. రెండవది, మూనంరోజుల క్రితం నాటికంటే ఈనాడు తిరుగుబాటువర్గం సంఖ్య చాలా క్షీణించింది. కనుక తమ సంఖ్యాబలాన్నిబట్టి మంత్రివర్గంలో ప్రాతినిధ్యాన్నికోరే అర్హత వారికిలేదు.

ఇంతవరకు కాంగ్రెస్‌వాదుల్లో విభేదాలకు ఆశయాలు కార్యక్రమాలు కారణమని ఎవరూ భావించడంలేదు. తిరుగుబాటు వర్గంవారు తమకలాంటి విభేదాలేమైనా ఉంటే వాటినాధారంగా వారు పార్టీనాయకత్వాన్ని విమర్శిస్తే, ప్రజల్లోకూడా వారికి పలుకుబడి, సానుభూతి లభ్యమవుతుంది. అలాంటిదేమీలేకుండా వారునాయకత్వంపై దాడులుజేస్తే పదవులకోసం ప్రాకులాటగానే ద్యోతకమవుతుంది.

లేదా తిరుగుబాటువర్గం వారు తమ

### మా హైదరాబాదు విలేఖరి

వర్గాన్ని రద్దుచేసుకొని బేషరతుగా తమ సహకారాన్ని ముఖ్యమంత్రికివ్వి, రాష్ట్రానికి, సంస్థకు తమ సేవలనెలా ఉపయోగించుకోవాలో ఆయనకే వదలివేయాలి.

వ్యక్తిగతమైన కారణాలవైనగాని మరేఇతర కారణాలవైనకాని ఇది సాధ్యం కాదనుకుంటే, కాంగ్రెస్ పార్టీనుండి వైదొలగడమే వారికి మిగిలిన మార్గం. ఇతరరాష్ట్రాలు పెక్కింటిలో అధికారంలో నున్న గ్రూపుతో సర్దుబాటు చేసుకోలేని కాంగ్రెస్‌వాదులు, మంత్రులుకూడా, పార్టీనుండి వైదొలగి జనక్రాంతిదళ్, జనకాంగ్రెస్‌వంటి సంఘాలు పెట్టుకొని పనిచేస్తున్నారు. అలాగే మన రాష్ట్రంలోని తిరుగుబాటువర్గం కాంగ్రెస్ వాదులుకూడా బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వమున్నంత కాలం తమకు రాజకీయంగా భవిష్యత్తు వుండదని నమ్ముతున్నట్లయితే, కాంగ్రెస్

—కొరప 7 వ పేజీలో

జమీన్‌రైతు

# జమీన్‌రైతు

శ్రీ ప్లవంగ చైత్ర శుద్ధ చవితి ★ శుక్రవారం 14-4-1967

## ఇసకపాళెం మరణాలు

గతవారం పైర్లకు తగుల్డకు మందులు చల్లుతూ నెల్లూరు తాలూకా ఇనకపాళెంలో ఐదుమంది. అంతుపట్టకుండా నశ్వేచ్ఛల్లో ఒకరు దుర్మరణం పాలయ్యారు. హాస్పిటల్‌లో చేర్చబడిన మిగిలినవారు కోలుకున్నారు. ఈ విషాద మరణాలు అరుమందిలోనైనా నిల్చిపోవడం కొంతవరకు మేలని చెప్పవలసి వుంటుంది.

కిటికిటక నంహారకౌషధాలను వాడడం ఈనాడేమీ కొత్తకాదు. ఐదుమంది మరణించిన ఇనకపాళెంలోకూడా అనాదొక్కరోజేకాట్టలేదుఅంతకుముందుకూడా కొట్టడం జరిగింది. మరి ఆరోజుమాత్రం అంతమంది దుర్మరణం పాలగుటకు కారణమేమిటో దురూహ్యంగావుంది. కొట్టడంలోని లోపంవల్లనే ఈ విషాద సంఘటన సంభవించినట్లు భావించవలసి వస్తున్నది.

ఈ ప్రమాదానికి కారణాలేమిటో విచారించి తెల్సుకోవలసిన అవసరమున్నది. అంతకంటే ముఖ్యమైనది ఇకముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం అవసరం. అత్యంత ప్రమాదకరమైన ఈ మందులను శిక్షణలేని, చేతగాని కూలీలు కొడుతున్నారు. శిక్షణపొందిన, అనుభవమున్న వ్యవసాయ శాఖోద్యోగులు ప్రక్కనున్నా, కొద్దోగొప్పో మాత్రం అనుభవ శూన్యులైన కూలీలు, సేద్యగాళ్ళే. ఇది ఎప్పుడైనా ఇలాంటి ప్రమాదాలకు దారితీస్తుంది. అందువల్ల తగినశిక్షణపొందిన వుద్యోగులే ప్రమాదకరమైన ఈ మందులను చల్లడం అవసరం. మామూలు స్ప్రేయర్లుకాకుండా, పవర్ స్ప్రేయర్లు వుపయోగింపబడుతూ, విస్తృతంగా ఈ మందులు వాడుతున్న ఈరోజుల్లో, ఈ అవసరం మరింత ఎక్కువగా వున్నది. ఇనకపాళెంలో ఈ దుస్సంఘటన జరిగిన సమయంలో శిక్షణపొందిన వుద్యోగులుకాని, అధికార్లుగాని ఎవరైనా దగ్గరవుండినారో లేదో తెలియదు. ఉన్నా తగినంత జాగ్రత్త వహించారో లేదో కూడా తెలియదు. వ్యవసాయశాఖ తగినంతమందికి శిక్షణయిచ్చి, విస్తృతంగా వుపయోగించవలసినసందర్భాలలోనైనా పిరిని నియోగించి, ఇలాంటి ప్రమాదాలను నివారించడం అవసరం. లేకుంటే తెగుళ్ళు, క్రిమికుటములు విలువైన ప్రాణాలు బలిఅవుతాయి! వ్యవసాయశాఖ ముఖ్యంగా వ్యవసాయమంత్రి శ్రీ రెడ్డిగారు ఈ విషయంలో నత్వర చర్యలు తీసుకోగలరనే ఆశిస్తాము.

——

## లెవల్ క్రాసింగుల అసౌకర్యం

రైళ్ళ రైలు నెల్లూరుటవున మధ్యలో పోతున్న కారణంగా, తూర్పుగా టవున దినదినాభివృద్ధి చెందుతున్న కారణంగా, రాకపోకలకు అసౌకర్యం ఎక్కువైపోతున్నది. డబుల్ రైల అయి రైళ్ళసంఖ్య పెరిగిపోయిన కారణంగా ఈఅసౌకర్యం మరీమరీ తీవ్రమైంది.

నెల్లూరులో మూడు లెవల్ క్రాసింగులు వున్నవి. వీటిలో మరీ ముఖ్యమైనవి రెండున్నవి. మామూలు ప్రయాణీకుల రైళ్ళే రోజుకు పద్నాలుగున్నవి; ఇక గూడ్సుబండ్ల రాకపోకలకు విడుదలే లేదు. అందువల్ల ఈ లెవల్ క్రాసింగుల్లో గేట్లు తీసివున్న కాలంకంటే, మూసివున్నకాలమే ఎక్కువేమో అనిపిస్తుంది. రైలు రావడానికి వది వదిహేను నిమిషాలముందే గేట్లు మూయడం; ఒక్కొక్కసారి రెండురైళ్లు ఒకేసారి అటుయిటు రాకపోకలు సాగిందవలసివస్తున్నందున అరగంటకుపైగా గేట్లు మూతబడి, రాకపోకలు స్తంభించిపోతున్నవి. దీనివల్ల విలువైనకాలం ఎంతవ్యర్థమైపోతున్నదో, ఎందరికి ఎన్నివిధాల అసౌకర్యంకలుగుతున్నదో చెప్పశక్యము. రైళ్ళేరైలుకు తూర్పుగావున్నవారు టవుటకు వచ్చి పోవలెనంటే ఒకయుగమై పోతున్నది.

టవుటలోని మూడు లెవల్ క్రాసింగుల్లో సౌత్‌స్టేషనవద్ద వుండేది మరీ ముఖ్యమైనది. నెల్లూరునుండి పోయే అతిముఖ్యమైనరోడ్డో ఒకటైన ముత్తుకూరురోడ్డు ఈ లెవల్ క్రాసింగుగుండా పోవలసి వుంటుంది. రాత్రింబవళ్లు రాకపోకల రద్దీ ఎక్కువగావుండే రోడ్డుయిది. దిన్ను ఓవర్‌బ్రిడ్జిగా నిర్మాణమవుతున్న కృష్ణపట్నంపోయేరోడ్డుయిది. ఇక టవుటకు నంబంధించి రామమూర్తినగరు, రామలింగాపురం, హరనాధపురం వగైరా ముఖ్యమైన ప్రాంతాలకు ఈ లెవల్ క్రాసింగే దారి. ఇంత ప్రధానమైన లెవల్‌క్రాసింగు రోజులో ముప్పాతిక కాలం మూతబడేవుంటున్నది.

రెండవ లెవల్‌క్రాసింగు – క్రొత్తహాలువద్ద వుండేది. టవుటకు నంబంధించినంత వరకు ఇదీ చాల ముఖ్యమైనది. క్రొత్తకాల్వకు ఎదురుగావున్న నిర్మాణం జరుగుతున్నది కాబట్టి ఈ లెవల్ క్రాసింగ్ ప్రాధాన్యత మరీ హెచ్చుతుంది. వెంకటాచలపురం, పేదంవారి అగ్రహారం, క్రొత్తకాల్వకు తూర్పుగా పెరిగిపోయిన ప్రాంతానికి ఇదేమార్గం. ఇక మూడవ లెవల్ క్రాసింగ్ పెద్దరైల్వే స్టేషనకు వుత్తరంగా రంగనాయకుల పేటలో వుండేది. ఇదీ అప్రధానమైనదని చెప్పలేముగాని, మొదటి రెండింటంతప్రధానమైనదికాదు.

ఈ మూడు లెవల్ క్రాసింగులవద్ద స్టోర్ హవుస్‌పేటలోవలె సబ్‌వేలు నిర్మించాలనే ఆలోచన, ప్రతిపాదన ఎంతో కాలంగా వున్నది. మునిసిపాలిటీ ఈ విషయంలో తీర్మానాలుకూడా చేసింది; పిటి నిర్మాణంలో తనవంతు వ్యయాన్ని భరించుటకు నంసిద్ధతనుకూడా తెలియజేసింది. హైవేస్‌శాఖకూడా ఈప్రతిపాదనను గూర్చి ఆలోచించింది, చర్చించింది. రైల్వేశాఖ ఏమి చేసిందో తెలియదు. నెల్లూరులో ప్రజాభిప్రాయమంటూ వుండదు కాబట్టి, బాధలైనా వడ్డాదుగాని అసౌకర్యాలకైనా గురి అవుతాయిగాని, అడగగలిగినవారు కాదుకాబట్టి, అందోళన చేయగలిగిన

## ఈవారం విశేషాలు

స్వాతంత్ర్యానంతరం 19 వుగాదులు గడిచినతర్వాత ఇరవయ్యవ వుగాది వచ్చింది, పోయింది. ప్రపంచజ్ఞానంతక్కువైన మన కవి కుమారులు పద్యాల్లినట్టి కోయిలలా కూయలేదు, గీయలలా కూయలేదు. బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో అకలి కేకలు వినబడుతున్నాయి. బెంగాల్ కేరళలో అహారపరిస్థితి ఏకోజా కారోజా దినదినగండంగా గుండెబిగపట్టుకుంటబిగా గడుస్తున్నది.

బీహార్‌లో చాలామందిజనానికి కట్టుకోడానికి గుడ్డకూడా లేదట! బీహార్ క్షామనివారణ నంఘంవారు ఒక లక్ష దీరలు కొని వుచితంగా పీడాబిక్కికి పంపిణీ చేయాలని నిర్ణయించారట. ఇప్పటివరకు 13 లక్షల మందికి దీరలు, పంచలలా క్రొత్తపీతపీ పంపకం జరిగిందట. అక్కడక్కడా తాగడానికి నీళ్లుకూడా కానరావడం లేదట. నీళ్ల బావుల త్రవ్వకం జరుగుతూనేవున్నది.

పిటన్నిటికి తోడు అన్నిరాష్ట్రాల్లోను చక్కెర కోటాలు తగ్గించేశారు. ఈ చక్కెరకరువుకూడా త్వరలో వుధృతంగా కనపడబోతుంది. బొంబాయిలో చక్కెర కరువు, సిటి కరువులవల్ల కూల్‌డ్రింక్సు వర్గీశమ కటకటలాడి పోతున్నదని వార్త. అనేకులకు యీ ఉగాదినాడు వారుకాదు కాబట్టి, దశాబ్దాలు దాటిపోతూనేవున్నవి. లేకుంటే ప్రతిపాదన జరిగి, బహుశా స్కీముకూడా తయారై, వ్యయాన్ని ఎవరు ఎంత భరించాలనేది నిర్ణయమై, అందుకు తత్సంబంధీకులు సిద్ధపడినతర్వాత అలస్యం జరుగవలసిన అవసరమేమిటో ఆశ్చర్యంగావుంది. ఈ దౌర్భాగ్యపరిస్థితి, ఈదిక్కుమాలినతనం పీనాడుపోతుందో, ప్రభుత్వశాఖలు చురుగ్గా బాధ్యతాయుతంగా పీనాడు వ్యవహరిస్తాయో పీమో తెలియకున్నది. ఎన్నెన్నో కార్పొరేషన్లు, పెద్దపెద్ద పనులు, కోట్లకోట్ల వ్యయంతో దుబారాగాకూడా అమలుజరుగుతున్న ఈరోజుల్లో అత్యవసరమైన ఇలాంటి చిన్నకార్యాలు ఇంతంత అలస్యం కావడ మేమిటి?

ఆంధ్రకు ప్రత్యేకంగా రైల్వేజోను ఏర్పడింది. నెల్లూరు కాననసభ్యులు,పార్లమెంటుసభ్యులు ఎవ్వరైనా ప్రత్యేక శ్రద్ధవహించి, రైల్వేశాఖాధికారులు, అవసరమైతే మంత్రులవద్దకు రాయబారంపోయి, ఈ లెవల్ క్రాసింగులవద్ద సబ్‌వే నిర్మాణకార్యక్రమం సత్వరం ప్రారంభమయ్యేట్లు కృషిచేయవలసిందిగా కోరుతున్నాము. వ్యక్తిగతమైన వదవుల సంపాదనకువక్రమార్గంలో వదవవంతైనా వ్యక్తిసౌకర్య విషయాలకు వెచ్చించవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాము. ఈ విషయంలో నెల్లూరు పార్లమెంటుసభ్యుడు శ్రీ అంజయ్యగారు కించిత్ అయినా చొరవ తీసుకోగలిగితే సంతోషిస్తాము. నెల్లూరు మునిసిపల్ స్పెషలాఫీసరు; ఇలాంటి సౌకర్యాల విషయంలో వ్యక్తిశ్రద్ధానక్తులుగల కలెక్టరు శ్రీ మురళీధరరావుగారు తమ వంతు చర్యలు గైకొనవలసిందిగా ప్రార్థిస్తున్నాము. ఏమైనా వ్యక్తుల రాకపోకలకు తీరని అంతరాయాన్ని, అసౌకర్యాన్ని కల్గిస్తున్న ఈ లెవల్ క్రాసింగులబాధ ఇంకా ఎక్కువకాలం కొనసాగడం వుచితంకాదు.

——

రసి వింటున్నాము. పిరు గ్రామాదులలో అల్పనంఖ్యాకులు కాని అత్యధికనంఖ్యాకులైన పల్లెబూరి పేదలలోకి సోషలిస్టు పార్టీలైనా పూర్తిగా పొరబడలేదు. ఎక్కువగా పొరబడిన భావంలో నాయకస్థాయి ప్రైజెప్పిన అసామీలంటావారే. పిరిని దండించడానికి (అవసరమైనవుడు) జంకే ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కానేరదు. ఈ విషయంలో ముఖ్యంగా విచిర పక్షాలకు పీరాభిప్రాయం కావలెను.

' ' '

ఈ నందర్భంలో విద్యాలనంగతిగమనార్హం. వరిశ్రమలకిచ్చే రైనెన్సులలో విద్యారూపుకే విపరీతమైన లాభం కలిగిందని రిపోర్టువచ్చింది. పారిశ్రామిక రంగంలో విద్యాలు తదితర గుత్తవ్యాపారులెటువంటివారో, గ్రామసీమలలో ప్రైజెప్పిన అసామీలటువంటివారు. ప్రైగా, వల్లెలలో గుర్తించడం కష్టం. ఆ అసామీలట్టా కన్పించరు. చర్యలు మాత్రం అట్టివే.

ఖాననవ్యులకు, వందాయతి అధికారాలకు అధారాలు పిదు. అందువలననే అత్యధిక నంఖ్యాకులైన ప్రజలకు రాజకీయాలమీద పివగింపు కలిగింది. ఆ పివగింపు, ప్రతిపక్షాలు బలంగావున్న తావులలో ఎన్నికలందు కాంగ్రెస్ వ్యతిరేకభావంగా ప్రత్యక్షమైనది. లేగబోతి, పాతపాటి.



ఢిల్లీకివచ్చి లక్షరూపాయల నెహ్రూ శాంతి బహుమతిని ప్రప్రథమంగా స్వీకరించిన ఐక్యరాజ్యసమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్.

ఇంకొంచెం ముందుగా పేర్లు ప్రకటించివుండేదేమోననిపిస్తుంది.

రాష్ట్రపతిపదవి అభ్యర్థిత్వానికి రంగంలోవున్న ఇద్దరభ్యర్థులూ నమంగతూగకలిగినవారే. కోకా సుబ్బారావుగారు అత్యున్నతమైన వ్యాయమూర్తి అయితే, డాక్టర్ హుస్సేన్ మహోన్నతమైన నంస్కృతిమూర్తి, విద్యావేత్త. ఎవరుగెల్చినా నమభావంతో అవున్నతపదవికి అన్ని విధాలా అర్హతను తేగలరు.

' ' '

—కొరవ 7 వ పేజీలో

## వారం వారం

దవ ద్రిప్పురి

(3 పేజీ కొరవ)

రిక జేసెను. తమ పార్టీవారిని గూడదారులుగా సిద్ధంచేసి, స్థానికంగా దండయాత్రలు జరిపించడం మంచిది కాదనెను

మద్రాస్‌లో ఈ విషయంలో ద్రవిడ మున్నేత్రకజగం, స్వతంత్రపార్టీలు ఒక అగ్రిమెంటుకు రాగల్గితే, విభిన్నవ్యక్తుల సహజీవనంలో ఒకమెట్టు ఎక్కినట్లే అవుతుంది.

వల్లెలలో భాగ్యవంతులైన అసామీలు క్షామం వచ్చిన బీహార్‌లో సైతం దాన్యం దాదినారని, వూర్వపు పెద్దివ్యాపారుల స్థానాన్ని వీరు చాలవరకు ఆక్రమించారు. వీరు గ్రామాదులలో అల్పనంఖ్యాకులు కాని అత్యధికనంఖ్యాకులైన పల్లెబూరి పేదలలోకి సోషలిస్టు పార్టీలైనా పూర్తిగా పొరబడలేదు. ఎక్కువగా పొరబడిన భావంలో నాయకస్థాయి ప్రైజెప్పిన అసామీలంటావారే. పిరిని దండించడానికి (అవసరమైనవుడు) జంకే ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కానేరదు. ఈ విషయంలో ముఖ్యంగా విచిర పక్షాలకు పీరాభిప్రాయం కావలెను.

' ' '

ఈ నందర్భంలో విద్యాలనంగతిగమనార్హం. వరిశ్రమలకిచ్చే రైనెన్సులలో విద్యారూపుకే విపరీతమైన లాభం కలిగిందని రిపోర్టువచ్చింది. పారిశ్రామిక రంగంలో విద్యాలు తదితర గుత్తవ్యాపారులెటువంటివారో, గ్రామసీమలలో ప్రైజెప్పిన అసామీలటువంటివారు. ప్రైగా, వల్లెలలో గుర్తించడం కష్టం. ఆ అసామీలట్టా కన్పించరు. చర్యలు మాత్రం అట్టివే.

ఖాననవ్యులకు, వందాయతి అధికారాలకు అధారాలు పిదు. అందువలననే అత్యధిక నంఖ్యాకులైన ప్రజలకు రాజకీయాలమీద పివగింపు కలిగింది. ఆ పివగింపు, ప్రతిపక్షాలు బలంగావున్న తావులలో ఎన్నికలందు కాంగ్రెస్ వ్యతిరేకభావంగా ప్రత్యక్షమైనది. లేగబోతి, పాతపాటి.

అందువలన దేశంలో రావలసిన నైతిక విప్లవంలో ముఖ్యాంగం ఏమనగా–వగరాలలో, గ్రామాలలో తామే ప్రభువులమని విహరిస్తూ, తమ కలహాలే ప్రజల కలహాలని వివరిస్తూ వర్తించే ఈ అసామీల కోరలు పీకవలెను.

అందుకై మద్రాసులో డి. యమ్. కె. స్వతంత్ర ముందడుగువేస్తే, దేశమంతటా ప్రతిపక్షాలు ఐక్యతకు మార్గం ఏర్పడుతుంది.

' ' '

న్యాయానికి, యిటువంటి విషయాలలో వామపక్షాలనబడేవాటికి అధికంగా వికీభావం కుదురుతుంది. రెండు సోషలిస్టుపార్టీలు (గోరే-లోహియాగారల పక్షములు) ఏకమయ్యేసూచన వినిపిస్తున్నది.

కాంగ్రెస్‌లోని వామభావాలుగలవారు, కాంగ్రెస్ వెలుపలవున్న వామపక్షాలూ కలిసి ఒక సంయుక్తవేదికగా నిర్మించావడం సహజం, సాధ్యం అని కొందరు వరిశీలకులు మాదిస్తున్నారు.

కాని ఇటునూర్యుడటుపొడిచినా రెండు కమ్యూనిస్టు పార్టీలు ఏకం కాలేనట్లే తోస్తుంది. రెండూ రెండు పెద్దరాష్ట్రాలకు వ్యతిరేకులైవుండడమే పెద్దవ్యతిరేకం.

అందువల్ల యిప్పట్లో స్వతంత్ర, లోహియాపార్టీలు కలిసి దేశానికి ఒక మార్గాన్ని చూపడమే సరియైనమార్గంగా కన్పిస్తున్నది.

——

... వారం....వారం.... ...

# ప్రతిపక్షాల ఐక్యత-

## స్వతంత్ర-సోషలిస్టుపార్టీలమధ్య భేదాలు

జాతీయ ప్రభుత్వం రాకున్నా, ప్రతిపక్షాలన్నీ కలిసి జాతీయాధ్యక్ష పదవిని పొందినవి. కోకావారు ఏ కారణం చేతనైనా (ఇండిపెండెంట్ల పరివర్తన (!) వగైరా కారణాలలో ఏదైనా కావచ్చును) నెగ్గకున్నా, ఆ పదవికి తమ అభ్యర్థిని నూదించడంలో ప్రతిపక్షాలన్నీ కలిసి వర్తించినవైనం ఎన్నదగినది, గమనింపదగినది. ఎన్నో పేర్లు ఆ పదవికై తమ యెదుటకు వచ్చినవి. తమలో తాము చర్చలు జరిపి, ఆఖరు నిమిషంలో ఒక పేరును ఆ పక్షాలు నూదించగల్గినవి. ఉపాధ్యక్షపదవికి అభ్యర్థి చేసిన వి. ఆ పేర్లలో చాల అర్థమున్నది. ఒకరు శేఖరాగాన వున్నవారు: మరొకరు అలీఘడ్ విశ్వవిద్యాలయంలో సంకుచిత శక్తుల దౌర్జన్యానికిగురియై, ధైర్యంగా నిల్చినవారు.

ఇదే సమయంలో కాంగ్రెస్ కేంద్రంలో ఏమి జరిగిందో చూడండి. కామరాజ్-మొరార్జీ ఏకమై రా...గారిని, ఇందిరా-జాకీర్..ఫక్రుద్దీన్ ఏకమై జ...గారిని నమర్థించి, ఈ పంక్తులు వ్రాసేవరకు ఒప్పందానికి రాలేకపోయినారని విన్నాడి.

జనప్రకాశ్ విషయంలో కాంగ్రెస్ నాయకులు కలిసివచ్చివుంటే, తమ గౌరవం - దేశగౌరవం ఇనుమడించి వుండేది. అది లేనందువలన ప్రతిపక్షాలు ఉత్తములను ఉన్నతపదవులకై పెకిలెత్తి ఒప్పించవలసి వచ్చింది. కాంగ్రెస్ మకాంలో చేలకలు బయట పడినవి.

' ' '

రాష్ట్రపతి - ఉపరాష్ట్రపతి ఎన్నికల విషయంలో చూపిన విజ్ఞతనే ప్రతిపక్షాలు పార్లమెంటులో, ఇతరత్రా తమ కార్యక్రమంలో ప్రదర్శించదలచినవి. మరు టపాయే వలుకు: 'పార్లమెంటులోనూ, వెలుపలనూ సంపూర్ణమైన ఏకీభావాన్ని వ్యక్తపరచలు ప్రదర్శించవలెనని మా



ప్రతిపక్షాల అభ్యర్థి
శ్రీ కోకా సుబ్బారావు

విజ్ఞప్తి.' దానికి మద్దత్తు: 'సంతోషంతో ఆ విజ్ఞప్తిని నేను బలపరుస్తున్నాను' -రాజాజీ.

ప్రతిపక్షాలలో మహానాయకులు, వ్యక్తిగతంగా కొన్ని గట్టిఅభిప్రాయాలు కలిగినవారు, కొన్ని సిద్ధాంతాలకు కట్టుబడిన చక్కనివక్షాలను నడిపేవారు - ఇట్టివారు యిద్దరేవున్నారు: లోహియా, రాజాజీ.

ఉభయులు విజ్ఞులు. తమ సిద్ధాంతాలను విస్మరించక, తక్షణం సాధించవలసిన లక్ష్యంకోసం కృషిజేయగల్గిన సమృద్ధిని పరమేశ్వరుడు వీరికి ప్రసాదించాడు

ఐతే స్వతంత్రపార్టీ స్థాపనాదార్యుడు ఒక హెచ్చరికజేశాడు. 'సోషలిస్టుపార్టీల నాయకులలో ప్రభుత్వనంస్థలపై అపరిమితమైన విశ్వాసం, మార్కెట్ ఎకానమి (అర్థవిధానం)పై అవిశ్వాసం ప్రబలి వున్నవి. ఈ ధోరణిని వారు విడనాడకపోతే, ఐక్యత (ప్రతిపక్షాలలో ఐక్యత) రావడం సులభంకాదు.'

ప్రపంచంలో ఈ రెండు విధానాలకు మధ్య రేగిన వివాదం రెంటిలో ఏ ఒక్కరికీ అనుకూలంగా పరిష్కారమైనట్లు మనం ఎరగం.

ఈ సందర్భంలో, ప్రపంచపరిస్థితుల వత్తిడివలన అమెరికా-రష్యాలు తమ విధానాలను ఒకదానికొకటి దగ్గరగా రాగల మార్పులను అనునరించినట్లే, ఏకయారాప్ సమాజాలకు రష్యా అంగీకరించినట్లే, మన దేశంలోని పరిస్థితుల ఒత్తిడివలన ప్లానింగునూ, సోషలిస్టు స్వతంత్రపార్టీ - పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో ముఖ్యమైన స్వేచ్ఛను కొంతవరకు సోషలిస్టుపార్టీలు అంగీకరిస్తే, ప్రతిపక్షాల ఐక్యత ఏర్పడుతుంది. ఇది అసాధ్యంకాదు.

' ' '

ఉదా: మద్రాసులో చూడండి. ధాన్యసేకరణ విషయంలో కొత్త ప్రభుత్వాన్ని త్వరపడి నిందించరాదని రాజాజీ హెచ్చ

—కొరవ 2 వ పేజీలో



భారతీయ సంగీతమంటే చెవికోసుకునే అమెరికన్ వ్యాపారి జేమ్సురూపిన ఇటీవల మద్రాసు వచ్చినపుడు శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మిని ఆమె ఇంటిలో కలసుకున్నారు. చిత్రంలో ఎడమవైపు వున్నవారు శ్రీ రూపిన్, కుడివైపున వున్నవారు శ్రీమతి సుబ్బులక్ష్మి భర్త శ్రీ సదాశివన్.

స్వేత్లానా - పత్రికల ఘోష

# అడువాళ్లతో వేగలేకపోతున్న మనవిదేశాంగశాఖ!

మూడటోలే అడవాళ్లవ్యవహారాలు మన విదేశాంగశాఖవారికి సరిగా అబ్బిరావడం లేదనిపిస్తుంది. ప్రపంచ సుందరి రీటా హరియా వ్యవహారమై మొదట దిక్కుల్లో యిరుక్కున్నది. ఇప్పుడు మళ్లీ ఈ స్టాలిన్ కుమార్తె స్వేత్లానానంగతి పార్లమెంట్లోను, ఇంటా బయటా పెద్దరచ్చగా తయారైంది.

సోవియట్ రష్యానుండి స్టాలిన్ కుమార్తె స్వేత్లానా ఎందుకని తప్పించు

బం. గో. రె.

కొనివచ్చింది? ఎట్లా పారిపోయివచ్చింది? ఇండియాలో ఆశ్రయమిమ్మని, రక్షణ యిమ్మని కోరిందా? కోరితే ఇండియా నిరాకరించిందా? ఢిల్లీనుంది అమె అంతర్ధానమయ్యేముందు అమెరికన్ సి. ఐ. ఏ. సంస్థవారేమైనా సాయంచేసారా?

స్టాలిన్ నియంతతో అమెకేపాటి సన్నిహితత్వంవుండింది? అమె ప్రపంచానికి, లేదా పాశ్చాత్యప్రపంచానికి ఐహిరంగంచేసే రష్యాలోని గూఢాంశాలేమైనా వుందా? అనలు ఇంతకూ అమె రష్యానుండి ఎందుకు తప్పించుకొనివచ్చింది? - అనే ప్రశ్నలు ప్రపంచరాజకీయభావుకుల్ను వేధిస్తున్నవి.

ఈ ప్రశ్నల్లో వేటికీ సంతృప్తికరమైన సమాధానంకాని, స్పష్టమైన సమాచారంకాని లభించడంలేదు. లభించకపోయినా వార్తికలు గమ్మునుండిపోలేవు. మన దేశంలో లోహియావంటివారు గమ్మునుండిపోనివ్వడంలేదు. ప్రపంచవార్తికలు కొక్కొక్కటి కొక్కొక్కవిధంగా యీ విషయంపై తమవంతు వెలుగును వ్యాపింపస్తున్నవి; కొంతవివాదాన్ని సృష్టిస్తున్నవి. దేశదేశాలను రచ్చకీడ్చి అంతర్జాతీయ రగడను సృష్టించిన యీ మహిళపై బొత్తిగా విమి వ్యాయకుండడం కాకుండదు గనుక వీధోవాటి వ్యాఖ్యానించేదానికి వీధో వ్యాసిన వార్తికలూ లేకపోలేవు.

'న్యూస్‌వీక్' వారవార్తిక యీ క్రింది వివరాలకంటే యేమీ యివ్వలేకపోయింది: 1942లో చర్చిల్ రష్యావచ్చినపుడు స్టాలిన్ అయనకు క్రెమ్లిన్‌లో విందు యేర్పాటుచేసినపుడు యేర్పాట్లను హుందాగాచేసింది స్టాలిన్‌కుమార్తై స్వేత్లానా. ఈ మె ఎన్ని



దేశంలో పెద్ద వివాదాన్ని
రేకెత్తించిన స్వేత్లానా

సార్లు ఎందరిని పెళ్లాడిందో నిశ్చయంగా తెలియదు; కేంద్రమంత్రి దినేశ్ సింగ్‌గారి మేనకోడలు, భారతకమ్యూనిస్టుపార్టీ నాయకుడూ, ముఖ్యుడూ అయిన బ్రజేశ్వర్ సింగ్‌ను క్రెమ్లిన్ అనుమతిలోకల్సి ప్రేమించింది, పెళ్లిచేసుకొన్నదా, పెళ్లిచేసుకున్నది నిజమే అయితే అయనకు చట్టనమ్మతమైన భార్య అయిందీ లేదీ తెలియదు - అని విశ్వసించింది 'న్యూస్‌వీక్'.

మరి బ్రజేశ్వర్ సింగ్‌ను పెళ్లిచేసుకుని, అయన మరణించినతర్వాత విశాంతుడు అయితే అయనకు వంశపారంపర్యంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కలకంకార్ సంస్థానం అస్తిలోనుంచ్కర్పించే వాటాకు అమె వారసురాలు కాగలుగుతుందా? అనుమానాయకుడు ఎ. బి. వాజ్‌పాయ్‌గారు చెప్పినట్లుగా 'కరెంటు' వార్తిక వ్యాసించిగదా-నరిగ్గా యిందుకోసమే అమె ఇండియాకు వచ్చిందన్నది. పార్లమెంటులో విదేశాంగ మంత్రి శ్రీ దాగ్లా ప్రశ్నించర్వం ఎదుర్కొ

—కొరవ 7 వ పేజీలో

# 1960-70 అభివృద్ధి దశాబ్దిమే-

## కాని పెరుగుదల ఐదుశాతంకూడా లేదు!

ప్రీత్వాంలో శాంతికై ప్రతిపాదనలు అరాన కార్యదర్శిద్వారా జరిగినవని విన్నాముగదా! వర్యవసానం ఇంకా ఏమీ శేలశేదు. ఈ వంక్తులంచే లోపల సమాధానానికి మార్గంకన్పిస్తే ఆశ్చర్యపడము. ప్రీత్‌నాం పరిస్థితిని మించి చెడగొట్టే పిలుపులేదు. అక్కడి పరిస్థితి బాగుపడడానికే పిలుపున్నది. అందువల్ల, త్వరలో నత్పలితాన్ని ఆశిస్తున్నాము.

' ' '

ప్రీత్‌నాం స్థానిక సమస్య. ఇంతకంటె పెద్ద ప్రపంచికసమస్య మరొకటున్నది. 1960 - 70 దశాబ్దాన్ని అభివృద్ధి సమయంగా (development decade) లోకం నిర్ణయించింది. ఇందుకై వృద్ధికి వచ్చిన దేశాలకు 600 కోట్ల డాలర్ల ద్రవ్యసహాయం చేసినవి. కాని, ఎక్కడో మొలికవడిది. అర్థికంగా పెరుగుదలస్థాయి కనిసమైన అయిదో శాతంకూడాలేదు. అందువలన, రెండు రకాల దేశాలమధ్యవున్న అంతరం ఎక్కువైనది. గత దశాబ్దంలో కంటెకూడా పెరుగుదలస్థాయి నీరసించింది.

వృద్ధికివచ్చిన దేశాలలో ఒకవ్యక్తి సగటు ఆదాయం సాలుకు 235 డాలర్లు పెరిగింది. వృద్ధికివచ్చే సీమలలో ఈ పెరగడం రెండుడాలర్లుమాత్రమేసాలుకు. దీనిని నవరించే వారెవరన్నమన ప్రతినిధి




దత్తు ఐరాన తూర్పుసీమలనభలో ప్రశ్నించాడు.

ఈ ప్రశ్న ప్రపంచబ్యాంకు -ద్రవ్యనిధులవారిని సైతం పీడిస్తున్నది. ప్రపంచబ్యాంకథరిక్ క్రయిస్తవ పీఠాధిపతి పోప్ ఈ విషయమై దీర్ఘాలోచనచేసి ఒక ముఖ్యమైన ప్రకటన (శ్రీముఖం) జేశాడు. అందులోని అంశాలు:

1) సంహార ప్రక్రియలో వెచ్చించే ధనాన్ని యిటు త్రిప్పండి. వెనకబడిన వారి సాయం నిమిత్తం ఒక పెద్ద ప్రపంచ నిధిని సమకూర్చండి. ఆ నిధిని సద్వినియోగం జేస్తే శాంతి వస్తుంది.

2) ఒకవైపున సాయంజేస్తూ రెండవవైపున వ్యాపారాదులలో దిన్నదేశాలను పెద్దదేశాలు ఎక్కిరాసియకపోవడం అవివేకం; ఒక చేతితో యిచ్చి మరొక చేతితో పెద్ద రాళ్ళాలు తీసుకపోతున్నవని దిన్న రాళ్ళాలు కావిస్తే, ఇకసాయం అనే దానిలో విశ్వాసం పోతుంది. అందువలన ఒక అంతర్జాతీయ సమావేశాన్ని పిలవండి; అందులో కొన్ని నరకుల ధర నిర్ణయాలు, ఉత్పత్తి హామీలు, కొన్ని దిన్న పరిశ్రమలకు పోషణ వగైరా విషయాలు సాకల్యంగా చర్చించండి.

3) సాంకేతికసాయం చేయడంలో, సాయంపొందే సీమల అంతరంగిక విధానాలలో కోర్యం తగదు. ఒక సీమకొకటి సాయపడి ప్రతికే ప్రపంచంలో మనం వుండబోతున్నాము. దీనిని గుర్తెరగడం మంచిది.

' ' '

ఆవిధంగా వచ్చిన సాయాన్ని విని యోగింపుచేయడంలో మనవంటి వృద్ధికి వచ్చేదేశాలు నేర్పును చూపవలెను.

అట్టి నేర్పును పాకిస్తాన్ చూపిందని

—కొరవ 11 వ పేజీలో

## మన కళాశాలలు, కొన్ని విశేషాలు

# కందుకూరు కాలేజి బాధలు

## కావలి 'జిహ్వార్ భారతి'వేసవిగొడవలు

తిక్కనవరపు రామిరెడ్డిగారి రెండులక్షల రూపాయల ఔదారిర్యంతో, మంత్రి వెంకురానాయుడుగారి కృషితో కందుకూరులో ప్రభుత్వకాలేజి అవతరించి అప్పుడే ఏకవిద్యానంవత్సరం పూర్తయింది. మొన్న వార్షికోత్సవం కూడా జరుపుకొన్నది. కలెక్టరు మురళీధరరావుగారు వెళ్లి వార్షికోత్సవంలో పాల్గొని వచ్చారు. కేవలం పాల్గొనిరావడమేకాదు, కాలేజికి కలెక్టరుగారు రు. 200 ల విరాళమిచ్చి, దానిపై యేటా వచ్చే వడ్డీని ఉత్తమ ఆర్థిక శాస్త్రవిద్యార్థికి బహూకరించమని కోరారు. కలెక్టరుగారుచూపిన వితరణకు అందరూ ఆశ్చర్యపడ్డా, ఆనందపడ్డారు.

### సెలవలు లేవు

ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణస్వామిగారు కళాశాల నివేదికను సమర్పిస్తూ కాలేజి ఎదుర్కొంటున్న బాధలు కొన్నిటిని వివరించారు. అన్నికాలేజిలు జెరిదివని ప్రారంభించినతర్వాత కందుకూరు కాలేజి చాలా ఆలస్యంగా ప్రారంభించబడింది. బి. ఎ. కోర్సు మరింత లేటుగా ప్రారంభించడం జరిగింది. ఒకరుతర్వాత ఒకరుగా జెళ్ళర్లవచ్చి చేరేసరికే పుణ్యకాలంకాస్తా దాటిపోయింది. కొందరు సెప్టెంబరులో, మరికొందరు అక్టోబరులో, ఇంకా మరికొందరు కడకు ఫిబవరిలోకూడా వచ్చి చేరారు. అయినా అనేక వడిగసెలవలు లేకుండా, కడకు ఆదివారాలుకూడా క్లాసులుపెట్టి పాఠాలుబోధించారు. ఇది ఎంత సుగుణమే. ప్రీయూనివర్సిటీ తరగతులు 175 రోజులు; బి. ఎ. తరగతులు 145 రోజులపాటు పనిచేశాయి.

లేబొరేటరీ సౌకర్యం లేకపోయినందువల్ల కొంతకాలం కందుకూరు జి. వ. హైయ్యర్ సెకండరీస్కూలు లేబొరేటరీలో విద్యార్థులు ప్రాక్టికల్స్ చేసుకొన్నారు. బెంచీలు, కుర్చీలు, బల్లలు కూడా జి. వ. స్కూలునుంచేతెచ్చి కొంతకాలం

**'విద్యావినోది'**

పనిజరుపుకొన్నారు. తర్వాత 1 లక్ష 6 వేల రూపాయలు విలువచేసే లేబొరేటరీ వరికరాలు; రూ. 41 వేలకు పర్నిచర్, 18 వేలకు లైబ్రరీ పుస్తకాలు వచ్చాయి.

### భవనవసతిలేదు

కొత్తగా ప్రారంభించబడిన మాచెర్ల, తాడేపల్లిగూడెం, ప్రొద్దుటూరు వగైరా కాలేజిలకు పి. డబ్లు డి, వగైరా ప్రభుత్వశాఖల భవనాలు ఖాళీచేసియివ్వబడ్డాయి. కాని కందుకూరుకాలేజి అందుకు నోచుకోలేదు. క్లాసురూములు, ఆఫీసు, లైబ్రరీ, లేబొరేటరీలు, విద్యార్థినుల విశ్రాంతిగది, స్టాఫ్ రూము, ఎన్. సి. సి. స్టోర్‌రూము – వీటన్నిటికల్పి జి.వ.నేత షెడ్డులోనవో కల్పుకొని మొత్తం 3వేల చదరపు గజాల స్థలంలోనే కాలేజి అంతా నర్దుకోవల్సివచ్చింది. వచ్చే సంవత్సరానికి బి. ఎస్సీ., బి. కాం కోర్సులను స్థాపించేందుకు ప్రాథమిక ఏర్పాట్లు తీసుకోబడినాయి. అందువల్ల యివ్వడున్న కాలేజివిద్యార్థులసంఖ్య(విద్యార్థులు 90, విద్యార్థినులు 12) 102 మంది వచ్చే సంవత్సరానికి కనీసం 450 కన్నా పెరగగలదు, అప్పై సంవత్సరానికి 600 అయినా అవుతుంది. ఇవ్వడున్న వసతి చాలనేచాలదు. కాలేజి కమిటీవారు లేబొరేటరీలకుగాను 3 షెడ్లు నిర్మించి యిస్తామంటున్నారు. ఇంకా వదిపాకశైనా క్లాసురూములకు కావల్సివుంటుంది. ఇవ్వటినుంచే బూ వసతి విషయం ఆలోచించనిదే వచ్చే జూన్ నాటికి పూర్తికావు.

### కఠినమైన క్రమశిక్షణ

వారంవారం ప్రతి పబ్లెట్లలో క్లాసువారిక్షలు పెట్టారు. ఆపరిక్షలకు హాజరుకాని విద్యార్థులకు 50 శైనలదొప్పున జరిమానా విధించడంకూడా జరిగింది. ప్రతి నెలా విద్యార్థులు క్లాసులకు హాజరైన వివరాలు తెలిపే పట్టిక తయారుచేసి తెలిపేవారు. సరిగా హాజరుకాని విద్యార్థులకు నోటీసు లిచ్చేవారు. ఈ వివరాలతో ప్రోగ్రెస్ రిపోర్టులను విద్యార్థుల తలిదండ్రులకు పంపేవారు.

అర్ధ సంవత్సరపు పరిక్షల తర్వాత అన్నివివరాలతో అందరివిద్యార్థుల తలిదండ్రులకు ప్రోగ్రెస్ కార్డులు పంపితే యిప్పటిదాకా తల్లిదండ్రులు సంతకాలు చేసి కాలేజికితిరిగివంపిన రిపోర్టులు వది కూడాలేవట. అర్ధసంవత్సరం పరిక్షల్లో మొత్తం 102మందికిగాను 50మంది విద్యార్థులు పరిక్షలకు హాజరుకాలేదట. మళ్లీ వారికి ప్రత్యేకంగా పరిక్షలుజరిపితే అందులో కూడా మళ్లీ 26మంది హాజరుకాకపోవడమో ఫెయిల్ కావడమో జరిగిందట ఇదిదాలా అందోళన కలిగించే విషయమే మరి.

### సహకార స్టోరు


విద్యార్థులు – స్టాఫ్ మెంబర్ల సహాయసహకారాలతో ఒక సహకార స్టోరు స్థాపించడం జరిగింది. విద్యార్థులకు కావల్సిన పుస్తకాలు వగైరాలు యీ స్టోర్‌ద్వారా తెప్పించియివ్వడం జరిగింది. వాటిద్వారా వచ్చే 'డిస్కౌంట్' స్టోర్‌కే జమచేయడం జరిగింది. డిస్కౌంట్ రూపంలో యీ ఒక్క సంవత్సరానికే రు. 3700 లు స్టోరుకు ఆదాయంరాగా, ఇందులో స్టోరు ఖర్చులు వగైరాలు రు. 460 లు మాత్రమే అయిందట. ఆ మిగతా డబ్బుతో కాలేజి లైబ్రరీకి 1300 పుస్తకాలుదాకా కొనడం జరిగిందట ఎంతఆదర్శవంతమైన కృషి! అన్ని కాలేజిల్లో ఇట్లా జరుగుతున్నదా? ఎందుకు జరుగకూడదు?

### పుస్తక విరాళాలు

హైదరాబాదులోని అమెరికన్ ఫ్రెండ్‌షిప్ రిసెర్చి సెంటర్‌వారు 41 వాల్యూమ్‌లు కాలేజి లైబ్రరీకి విరాళంగా పంపారు. అట్లనే మద్రాసులోని అమెరికన్ ఇన్ఫర్మేషన్ సర్వీసువారు 80 గ్రంథాలు పంపారు.

ఇదికాక సిల్వర్ కప్పులు, షీల్డులు, ట్రోఫీలను కొందరు బహూకరించారు. శ్రీ చె. సుబ్బరామనాయుడుగారు 300 రూపాయల పెండిక్వ; డాక్టరు వి. వై. కోటా

—కొరవ 8 వ పేజీలో



అమెరికాలోనిరైతులు మనవలె చదువురరంకాదు. తమఉత్పత్తి వస్తువులకు తగిన ధర ఇస్తేనేనరి; లేకుంటే గింజకూడా అమ్మరు. వండినపంటను సముద్రంలో అయినా పారబోసేస్తారుగాని, చవ్తే తక్కువధరకుఇవ్వరు. ప్రస్తుతం పాలధర పెంచమనిఅడిగారు; పెంచలేదు. అంతే! పాలుఅమ్మేదిలేదు పొమ్మన్నారు; పిండి పిధులలోనైనా క్రుమ్మరిస్తాంగాని, తక్కువధరకు అమ్మేదిలేదు పొమ్మన్నారు. శక్తివంతమైన జాతీయకర్షకసంఘం అధ్వర్యాన ఈనమ్మె జరుగుతున్నది; నమ్మె వ్యాపకంగా, దౌర్జన్యరూపంగాకూడాదరిస్తున్నది. చూడేదిక్ష్రీరాజశేఖరం జేస్తున్న కొందరురైతులను పై చిత్రంలో చూడవచ్చు. ('ప్రైమ్' వ్యతికనుండి)

## ఆధ్యాత్మిక విషయాలు

# జిల్లెళ్ళమూడి అమ్మగారు

## –శాస్త్రవేత్త అనుభవాలు

అధ్యాత్మికోన్నతి సాధించడానికి వీడు చెయ్యాలో చెప్పేవారు చాలామంది వున్నారు. అయితే, ''అధ్యాత్మికమూ లౌకికమూ అంటూ వేరు వేమిలేదు ఈ ఉన్నతికి కారణమైనదే అవున్నతికి కారణము''అంటారు జిల్లెళ్ళమూడి అమ్మగారు. ఖావట్లకు 9 మైళ్ళ దూరంలోవున్నది ఆ గ్రామము.అమెఅవూరికరణముగారి భార్య. దిన్న నాటినుంచి అమె ప్రవ్జ్ఞానియేనంటారు ఆమెను వి కొంచెమేనా ఎరిగినవారు.

మనము అనుకున్నవన్నీ జరగకపోవడమూ, అనుకోనివి లభ్యపడడమూ అన్నది లోకులకందరికీ అనుభవమే. ఈ అనుభవము రైలు అందడము దగ్గరనుంది ఉత్తమ కార్యసాధనవరకూ వ్యాపించి వుంటుంది ఒక గజనీమహమ్మదు అన్ని దండయాత్రలు సాగించగలగడమూ; ఒక శివాజీ మూడు సామ్రాజ్యాలనడుమ స్వతంత్రరాజ్యము స్థాపించడమూ సంభవమని అనుకోదగినవి కాదుగదా! సంభవాలన్నిటిని సంభవముచేసే శక్తి మనకు తెలియనిది వీదోఒకటి వున్నదీ, దాని నిర్ణయము ప్రకారమే విశ్వమంతా నడుస్తున్నదీ అంటారు అమ్మ. 'పురుష ప్రయత్నము లేదా?' అని అడిగితే 'ఆ ప్రయత్నానికి ప్రేరణా ఆశక్తే' నంటారు. పురుష ప్రయత్నమూ దైవానుగ్రహమూ అని మనము అనేవి వాస్తవంగా రెండుకావు ఒకటేనా, అశక్తి మానవప్రయత్నాలన్నిటిని నడిపేదిదే నంటారు. అయితే మరి 'నేను చేస్తున్నాను' అని మనకనిపిస్తుంది కదా, దానిమాట వీటిటి? అంటే 'అవును

—కొరవ 10 వ పేజీలో

**డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తి**


## **** ప్రకటన ****

నెల్లూరు స్టోఆహాన్‌పేట కావురస్తులు చేవూరు శేషాచలంశెట్టి, చేవూరు కిష్టయ్యగార్లు బాకీలు వూర్తిగా చెల్లించలేక తమ స్థితిగతులను కిడిటర్లతో చెప్పుకొని, తమ ఆస్తులను తినుకొని తమ్ములను రుణవిముక్తి చేయవలసినదిగా కోరుకున్నందుకు కిడిటర్లు ఒప్పుకున్నందుకు వారున్ను, కిడిటర్లున్ను కలసి 6-3-67 & 5-4-67 తేదిన రుణపరిష్కార అగ్రిమెంట్లు వ్రాసుకొని వున్నారు. నదరు అగ్రిమెంట్లలో మమ్ములను మధ్యస్తులుగా యేర్పరిచి వున్నారు. శేషాచలం, కిష్టయ్యగారల తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తిని మా స్వాధీనముచేసి వున్నారు. నదరు ఆస్తిని మేము వీలముచేసి వీలంలో వచ్చు మొత్తమును కిడిటర్లకు పంచిపెట్టే షరత్తు వున్నది. నదరు అధికారమును అనుసరించి మేము షెడ్యూలు దాఖలా ఆస్తులను బహిరంగమైన వీలం 25-4-67; 26-4-67; 27-4-67 తేదీలలో అయా యిండ్లవద్దనే వ్యతిరోఖ సాయంత్రము 4 గంటలకు వీలము వేయబడును.

చేవూరు హనుమంతరావు తాలూకు నెల్లూరు సబ్‌కోర్టు నెంబరు డిక్రీ బాకీ చెల్లగలందుకు మమ్ము రూ. 14,000/- లు (పదునాలుగువేలు) సెక్యూరిటీ యివ్వబడివున్నది. దీనికి లోబడి ఆస్తులు వీలము వేయబడును. పాట పాడదలచినవారు పాటకు ముందు రూ. 500/- లు డిపాజిట్టు యం. యల్. నరశింహ్మంగారివద్ద చెల్లించవలెను. పాట తెగిన వెంటనే పాటదారుడు 1/6 వంతు చెల్లింది రశీదు తీసుకొనవలెను.

**వీలం ఆస్తులు:-** **పాటతేది:**

(1) నెల్లూరు స్టోఆహాన్‌పేటలో నె 3/3 రు మిద్దెయిల్లు 25-4-67.
(2) నెల్లూరు నవాబుపేటలో నె. 3/73 రు మిద్దెయిల్లు 26-4-67.
(3) నెల్లూరు నవాబుపేటలో నె. 3/74 రు మిద్దెలో 3/4 వంతు 27-4-67.
(4) నరుకూరు గ్రామంలో వట్టా నె. 29 రు, నర్వే 1/214 & 2/216-C నెంబర్లు, మాగాణి యు 1-30 సెంట్లు.

విక్రయవత్రము ను శేషాచలం – కిష్టయ్యగారలచే వ్రాయించి యిప్పించబడును.

వీలమువకు సంబంధించిన ఇతర షరతులను, యిండ్ల కట్టుబడి వగైరాల వివరములను శ్రీ మునగా వెంకటచలపతిశెట్టిగారివద్ద తెలిసికొనవచ్చును.

**యం. యల్. నరశింహ్మం, పనుమర్తి సుబ్రమణ్యంశెట్టి, మునగా వెంకటచలపతిశెట్టి,**

మధ్యస్తులు, 6-4-67.



**ఉత్తరదేశ కాశీ, బదరీ. కేదార్, కాశ్మీరు, ద్వారక యాత్రలు – 60 రోజులు**

**27-4-67 తేది తిరుపతినుండి యాత్రాప్రారంభం**

3-వ తరగతిరైలు: బదరీ, కాశ్మీరు, ద్వారకలు పోనురాను చార్జీలు.
2 పూటలు భోజనముతో సహా. సీటు 1-కి రూ. 625/- లు.
10 సీట్లు బుక్ చేయువారికి 11-వ సీటు ''ఫ్రీ''గా యివ్వబడును. త్వరపడి కావలసిన సీట్లకు అడ్వాన్సు పంపి రిజర్వు చేయించుకోవలయును.

వివరములకు:- **టి. వి. కృష్ణారెడ్డి** - ఆర్గనైజరు.

**శాంతి ట్రావెల్ సర్వీసు,**

143, గో. సన్నిదివీధి – తిరుపతి (P. O.) – (చిత్తూరుజిల్లా.)




# వెంకటగిరిలో కాలేజి స్థాపనాకృషి

- మర్రిపాడు దురంతం–ఒక వివరణ
- వ్యాఖ్యారహితంగా రెండు వార్తలు
- మతకామూడి బాధితులకు సాయం
- చిల్లర వార్తలు–విశేషాలు

### వెంకటగిరి కాలేజి

వెంకటగిరిలో కళాశాల నెలకొల్పాలనే సంకల్పం చిరకాలంగావుంది. రాజాగారలు అప్పుడప్పుడు వెలిబుచ్చేవారు. కాని మామూలు కళాశాలకంటే, వృత్తివిద్యను నేర్పే సంస్థను నెలకొల్పడం ప్రయోజన కరమేమోననే ఆలోచన వుంటుండేది. కాని ఆ కళాశాలగాని, ఈ వృత్తి విద్యా సంస్థగాని, ఏదీ ఈనాటి వరకు రూపం ధరించలేదు. వెంకటగిరిలో వంద సంవత్సరాల వయస్సుగల హైస్కూలువుంది. అది రాజాగారిచే స్థాపించబడి, వారి పోషణలోనే వుంటున్న ఆనాది హైస్కూలు. ఇటీవల కాలాంతరాలో ఎన్నో నెలకొల్పబడినది. కాలేజి చదువు దండగన్నా, వద్దన్నా వినేవారులేరు. పాఠశాలల్లో అందరికీ సీట్లు దొరకడంలేదు. దొరకనివారు ఇంట్లో వూరకే కూర్చోలేక.... ఏదో ఒక చదువుకుపోయి తీరాలి. అలాంటి విద్యార్థులకు మామూలు కళాశాల అయినా వుపయోగమేగదా! ఇప్పుడు కళాశాల విద్యకు అటు తిరుపతికో, ఇటు గూడూరుకో రావాలి. దూరభారాలుపోయి ఖర్చులు భరించి అందరూ చదువుకోలేరు. వెంకటగిరిలోనే ఒక కళాశాలవుంటే ఎంతో మందికి వుపకార విద్యా ప్రాప్తి కలుగుతుంది. అందువల్ల ఈ కృషిని, ఈ ప్రయత్నాన్ని ప్రోత్సహించవలసిందే. అర్ట్స్ కాలేజి పెట్టినంతమాత్రాన, సాంకేతిక విద్యానంస్థలు నెలకొల్పుకోకుండా పోవలసిన పనిలేదు. చదువుకునేవారి సంఖ్య పెరుగుతున్నవుడు, విద్యాశాలల సంఖ్య పెరగక తప్పదు. అందువల్ల మామూలు కళాశాల టెక్నికల్ కాలేజిలకు అడ్డుగాదు.

వెంకటగిరిలో కళాశాలను, ఒక్కదానికి గాదు ఎన్నిటికైనా, అవకాశముంది. ఎందువల్లనంటే కొండంత రాజాగారు అన్నారు; వారొక్కరేదాలు ఒకటి రెండు సంస్థలు స్థాపించడానికి, పోషించడానికి కూడా! రెండవ అవకాశం– అకాశమంత భూరిభవనాలు అనేకమున్నాయి. రాజాగారు ఏ ఒక్కటి దానంచేసినా ఎంత పెద్ద కళాశాలకైనా రెండుమూడింటికి సరిపోతుంది. ఇక మూడవది– పూర్ హాస్టల్సు ఒకటున్నది. అది ఎంత మంది విద్యార్థులకైనా వుచిత భోజన వసతులు కల్పించగలుగుతుంది. ఈ అవకాశాలన్నీ అందుబాటయ్యేది పెద్దరాజాగారు, యువరాజాగారలు పెద్దమనసు చేసుకున్నవుడే! ఇలాంటి సత్కార్యాలు వారికి కొత్త కాదు; అనువంశికంగా వస్తున్నవే. నెల్లూరు జిల్లాకు కళాశాల భాగ్యాన్ని కల్గించిన మహదౌదార్య సాంప్రదాయక సంస్థానంవారిది. అలాంటివారు స్వస్థానంలో ఒక వున్నత విద్యానంస్థకు దాతలు కాలేకుండా పోతారా? రాజకీయాలకంటే కీర్తి తెచ్చేది, సార్థకత కూర్చేది ఇలాంటి ప్రజాహిత కార్యాలే. రాజకీయాలతోబాటు వీరు వీటిలోకూడా ముందడుగు వేయగలిగితే సంతోషం. ప్రజల మధ్యకువస్తూ, ప్రజలతో కలసి తిరుగుతూ, ప్రజాస్వామ్యంలో భాగస్వాములవుతున్న యువరాజాలు ఇలాంటి విషయాలలోకూడా శ్రద్ధ వహించాలని మా కోరిక. కేవలం ఆలోచనలతో వున్న కాలం వెళ్లబుచ్చకుండా, కార్యసాధన వుపక్రమించాలని మా అభిలాష.

ఇక కళాశాల స్థాపనాకృషికి సంబంధించిన వార్త–

ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ (రిజిస్టర్డు) వారు మార్చి 12 తేది సమావేశమై, రేపు ఆర్ట్సులోనే ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలను నెలకొల్పుటకు నిర్ణయించారు. రెండులక్షల నిధిని సేకరించుటకు తీర్మానించారు. ఈ కృషిగావించుటకు శ్రీయుతులు కె. వి. నరసింగరావు ఎం. ఏ., కె. దశరథరామయ్య బి. ఏ., ఎం. వార

—కొరవ 11 వ పేజీలో

## మనం ఎంత విధేయులం!

అవును మనం ఎంత విధేయులం? లేకపోతే కేంద్రప్రభుత్వ త్రిభాషావిధకాన్ని అవ్వగా అమోదించి హిందీయెరుగని వల్లెవ్రజలకు హిందీ నేర్పిస్తామా? మన 'రోడ్డు–బిల్డింగుల'శాఖవారు హైవేస్ రోడ్డు మీద అయావూళ్లగెడ్డిల్లో బోర్డులు నిలబెట్టారు. ఆ యా వల్లెపేర్లను పైన ఇంగ్లీషులో, కింద తెలుగులో, ఆ కింద హిందీలో వ్రాయించితెలుగు కూడారాని మనవల్లీయులు తెలుగుతోపాటు హిందీ, ఆంగ్లాలుకూడా కూడబలుక్కొవల్సివస్తున్నది. మన వ్రక్కన మద్రాసులో త్రిభాషావాదాన్ని తుంగలోకల్పి అంతా అచ్చం అరవమయంచేసేస్తున్నారు. మనం విధేయులమా? వారా? మీరేచెప్పండి!

—భవదీయుడు

## గూడూరు వార్తలు

# బిల్లులు చెల్లించని రైల్వేఫోన్లు!


గూడూరు రైల్వేస్టేషన్ ఫోన్ నెంబరు 8 ఇటీవల కొంతకాలం మూగం వహించిందని. కారణం ఏమిటా అని ఆరాతీస్తే బయటపడినవిషయంయిది–

మొన్న అక్టోబరు–నవంబరు మాసాల్లో జరిగిన ఉక్కుప్యాక్టరీవుద్యమ సందర్భంలోను, దానివు అకాలంలోనే కురిసిన అధికవర్షాలవల్ల రైల్ల రాకపోకలకు అవరోధాలు యేర్పడిన సందర్భంలోను గూడూరు రైల్వే స్టేషన్‌మాస్టరుఆఫీసువారు నదరు ఫోన్‌లో మద్రాసు కంట్రోలు ఆఫీసు, డివిజనల్ అపరేటింగ్ సూపరింటెండెంట్ ఆఫీసుకు మాట్లాడిన సందర్భంగా పిర్యాదిన బిల్లులమొత్తం రు. 227 లు టెలిఫోన్‌శాఖవారికి చెల్లించనందున, ఆ నదరు ఫోన్ నెంబరు 3 డిసెంబరునెల్లు చేయబడిందనితేలింది. అకారణంవంలో వలక్కుండావుండిన ఆ నదరు ఫోన్‌ను గత నెల 16 తేది ఫోన్‌ఇన్‌స్పెక్టరు తీసివేశారటకూడా! ఇదీ జరిగిననంగతి!

ఫోన్ బిల్లులు కట్టడానికి తీరిక లేకపోయిందా పాపం గూడూరు రైల్వేస్టేషన్ వారికి? అయినా రానురాను ప్రభుత్వోద్యోగస్తుల్లోకూడా ఎంతటి నిర్లక్ష్యం ప్రబలిపోతున్నది!

ఎట్టకేలకు గూడూరు రైల్వేశాఖాధికారులు ఆ బిల్లుల ప్రైరంకట్టే యేర్పాట్లు చేసినట్లు తెలుస్తున్నది కాని; ఫోన్ రీకనెక్షన్ చార్జీలకుగాను రు. 40 లు కట్టాల్సి

—కొరవ 10 వ పేజీలో




## 'ఏప్రెల్‌ఫూల్' అయిన కావలి!


మందిసిద్ధవథకం కావాల్నా లేక ముస్సిపాల్టీ కావాల్నా అంటే మాకు ముందు మందిసిద్ధపథకమే కావాలని ముక్తకంఠంతోచెప్పిన కావలికి ఇప్పుడు మందిసిద్ధకన్నా ముందు ముస్సిపాల్టీయే వచ్చింది.

ఇన్నేళ్లుగా వుంటూవచ్చిన "కావలి పంచాయితీ కార్యాలయం" అనేబోర్డు మాయమై ఈ ఏప్రెల్ 1 తేదినాడు "కావలి మున్సిపల్ కార్యాలయం" అనే కొత్తబోర్డువచ్చింది. శ్రీ వీరయ్యచౌదరిగారు కావలి కొత్తమున్సిపాల్టీకి సెక్రెటరీ అండ్ స్పెషల్ ఆఫీసరుగా నియమితులై చార్జితీసుకున్నారు. క్రమంగా యింకకొన్ని మంది పనులు జరగవచ్చు.

### పనులు – పన్నులు

పనులు జరగాలంటే పన్నులు వేయాలగదా, ఎక్కువగా పనులు జరగాలంటే ఎక్కువ పన్నులు వసూలు కావాలగదా! కావలి మున్సిపాల్టీ అయింది గనుక అక్కడ పనిచేసే ప్రభుత్వోద్యోగులకు, టీచర్లకు వగైరా సిబ్బంది గణానికి అన్ని మున్సిపాల్టీలకు వర్తింపజేసే హవున్

—కొరవ 10 వ పేజీలో




వడగండ్లవాన ఎందుకు వస్తుంది–అనే శాస్త్రీయ వివరణను 31–3–67 'మునిరాగాలు' లో వదివారు. ఈ చిత్రాన్ని ముందుంచుకొని మరోసారి చదివితే మరింత స్పష్టమవుతుంది.

# కునిరాగాలు 'లోకల్‌స్టఫ్'



★ పరిక్షల్లో కాపీలు ★★ వి. ఆర్. కాలేజిలో 'ఔట్' మోత! ★★★ తిరుపతి సెనేట్‌లో వి. ఆర్. కాలేజి మోత! ★★★★ మంత్రులకు కంట్రాక్టర్ల విందు భోజనాలు

ఎన్. ఎన్. ఎల్. సి., పీడవపారం వల్లిక్ పరిక్షలు జరిగాయి. నెల్లూరు స్కూళ్లలో బాహాటంగా జరిగిన కాపీల సంగతివిందుంటే మనవిద్యకు ఎప్పటికైనా భవిష్యత్తు వున్నదా అనిపిస్తుంది.

నెల్లూరు పట్టణంలోని వొకానొక హైస్కూలులోని వొకానొక ప్రభుత్వ వున్నతాధికారిగారి అబ్బాయి, అమ్మాయి పరిక్షలకు హాజరయ్యారు గనుక; ఆ అబ్బాయి, అమ్మాయి లిద్దరూ హాయిగా యధేచ్ఛగా కాపీ కొట్టుకొనిద్దారు అయ్యవార్లు. ఈ సందుచూసుకొని మిగతా విద్యార్థి, విద్యార్థినులవని రొచ్చెదిరిగి నేతిలో పడ్డట్టయింది!

పట్టణంలోని మరో స్కూలులో మరో ముఖ్య అధికారిగారి అబ్బాయి పరిక్షలకు కూర్చుంటే అయ్యవారికి నేడుగా కాకిపలే వచ్చాయి–ఆ అబ్బాయి కాపీకొడ్తే పట్టుకోవద్దు, ఇంకా పిలిచేసుకొని ప్రైగా కొన్ని ప్రశ్నలకు సమాధానాలు సిదేచెప్మ అని!

ఇంకో స్కూల్లో ఇంకో అగ్రశ్రేణి ప్రభుత్వాధికారిగారి అబ్బాయి యింకా దిన్న క్లాసులో పాఠం సరిగ్గా వ్రాసుకోరాకపోతే క్లాసుమండి ఆ అబ్బాయిని బయటకు పొమ్మని అయ్యవారు ఆదేశిస్తే–ఆ అధికారి కింద వంచేసే కాసీల్దార్లు, కాలేదార్లు పిలపిలమనిస్కూలుకువచ్చి హెడ్మాస్టరుతో మాట్లాడి ఆ అయ్యవార్ని నేరుగాపిలిపించుకొని గద్దిస్తే ఏమవాలి? ఇవన్నీ చూస్తుంటే మన చదువుల భవిష్యత్తు ఏమిటి

—కొరవ 11 వ పేజీలో


## యాలము నోటీసు

### యేలూరు సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

O. S. No. 51 of 1963. E. P. No. 114 of 1966.

జుజ్జవరపు అచ్యుతరామన్న .... —వాది.

యడవల్లి దొరయ్య .... .... —ప్రతివాది.

వల్లిమ గోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా, మాకొండపాడు గ్రామములోని ప్రతివాది తాలూకు దిగువ షెడ్యూలు దాలా తీరాయితి మెరక తూమి పై కోర్టువారివలన 19–6–67 తేదిన వగలు 11 గంటలకు యాలము వేయించబడును. కావలసినవారు పాడుకోవలెను.

| పాతనర్వే | వర్మితం | కొత్తనర్వే | వర్మితం |
|---|---|---|---|
| నె. 39/2 రు, | య 2–15 ట్టు, | | |
| నె. 37/4 రు, | య 1–96 ట్టు, | | |
| నె. 40/1 రు, | య 2–55 ట్టు, | | |
| నె. 43/3 రు, | య 2–98 ట్టు (నుయ్యితోనహా) | నె. 20 రు, | య 12–39 ట్టు. |
| నె. 43/4 రు, | య 3–50 ట్టు, | | |
| నె. 43/4 రు, | య 0–21 ట్టు, | | |
| —మెరకః– | య13–35 ట్టు, | | |

ఇందులో య 0–20 సెంట్లు తూమి మినహాయించబడినది.

పై తూమికి హద్దులుః– [తూ] వుంత [ద] యడవల్లి పిర్యాదితూమి [ప] యడవల్లి దొరయ్య తూమి [ఉ] యడవల్లి గగరాజు తూమి. పై తూమి ప్రతివాది, కొవ్వూరు కో-అపరేటివ్ బ్యాంకు మార్టిగేజ్ క్యాంకివారిపేర రూ. 7000/- లకు 27–12–62 తేది వ్రాయించిన అస్సాదీనవు కవలాకు లోబడి యాలము వేయబడును. వాది మతింపు రూ. 24,000/- లు.

—రంధాళ పార్థసారథి - వాది అడ్వకేటు.

# నెల్లూరు నలుచెరుగుల్లో
## విమర్శకుడు

### ఏ. సి. కి స్వాగతం

హోం మంత్రిగా నియుక్తులైన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు 9 తేది నెల్లూరుకురాగా, స్టేషన్‌లో గొప్పస్వాగతం ఇవ్వబడింది. కె. దుర్వేశంమందికి పైగా వారి అనుయాయులు, అభిమానులు పుష్పహారాలతో హార్దికమైన స్వాగతమిచ్చారు. శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి చాల పెద్దహారాన్నే మంత్రిగారిమెడలో అలంకరించారు. శ్రీ సునుపాటి రామచంద్రారెడ్డి వగైరాలంతా కూడా ఏ. సి. ని స్టేషన్‌లోనే సత్కరించారు. ఎందరో, ఎన్నివందల మాలలో తెచ్చారుగాని అవి మంత్రిగారి కంఠానికి చేరలేదు; చేరలేనంతసమ్మర్దంగావుండినది. అందువల్ల అవి జనంపైనే స్వేచ్ఛాపహారం చేసినవి. కరుణశ్రీగారు ఈ దృశ్యాన్ని చూచివుంటే పుష్పవిలాపమే కాకుండా పుష్పవిలాసాన్ని కూడా వ్రాసివుందురని పించింది.

ఏ. సి. స్వాగతానికి విస్తృతమైన ఏర్పాట్లే జరిగినట్లుంది. ఉత్సవం, ఊరేగింపులేకుండా మంత్రిగారు సూటిగా రాజు పాళెం పోయారు. దారిలో మాత్రం కన్యకాపరమేశ్వరి ఆలయంవద్ద హారాలు, హారతులు పట్టినట్లుంది—ఏ. సి. పాతమిత్రులు. మాకు తెలిసింది నిజమైతే; ఆడంబరమైన స్వాగత కార్యక్రమాలకు, ఉత్సవాలకు ముందే ఏ. సి. విముఖతతెల్పినట్లు, అందు వల్లే ఉత్సవానికి అవకాశమివ్వనట్లు తెలిసింది.

ఏ. సి. తిరుగా 11 తేది బయలుదేరి హైదరాబాదు పోయారు. నెల్లూరులో వుండగా విందులు, టీపార్టీలే కాకుండా, చేనేత వస్త్రాహాన్నీ తిలకించినట్లున్నారు. దినపత్రిక విలేఖరులేమో టీ యిచ్చారట. నెల్లూరు దినపత్రికయులెవ్వరూ ఏ. సి. ని యిరుకునపెట్టరు; వారినుండి వివాదగ్రస్తమైన విషయాలను సేకరించ ప్రయత్నించరు; అందువల్ల ఈ ప్రెస్‌వాళ్ళ టీలో విశేషాలేమీలేవు. మార్వాడీల అల్పాహార సత్కారసభలో మాత్రం తనకు లా అండ్ ఆర్డరు లేకపోయినా, లోటుపాట్లువుంటే తనకు తెలియజేస్తే సవరింపజేయగలనని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఏ. సి. మంత్రి కాకూడదనుకున్న ఒక్కవర్గంవారు విఫలులయ్యారు; మంత్రిగాతప్ప నెల్లూరులో అడుగుపెట్ట కూడదనుకున్న ఏ. సి. సంకల్పసిద్ధులయ్యారు!

### శ్రీ రఘునాథరెడ్డి

కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డిగారు 25 తేది ఉదయం 9 గంటలకు హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరులో దిగుతారు; 29 తేది సదరన్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుకు పోతారు.

### శ్రీ చెంచురామానాయుడు

పురపాలకశాఖా మాత్యులు శ్రీ చెంచురామానాయుడుగారు 8 తేది నెల్లూరు వచ్చారు. జండావీధి హైస్కూలుకు 20 వేల రూపాయలు విరాళమిచ్చిన వైశ్య వదాన్యరాలు శ్రీమతి పెండ్యాల నారాయణమ్మ పేరుతో నామకరణం జరిపారు. కారకానులోని మహబూబ్‌ఖాన్ పార్కులో నిర్మించబడిన ఓపెన్ ఎయిర్ థియేటరుకు ప్రారంభోత్సవం జరిపారు; ఇక అనధికారంగా రాజకీయ చర్చలు, సమాలోచనలు వుండి వుండవచ్చు.

శ్రీమతి నారాయణమ్మ త్యాగనిరతిని, ఆమెను ఈసార్థక సత్కార్యానికి ప్రోత్సహించిన వారిని అభినందిస్తున్నాము.

## గూడూరులో రాష్ట్రపతి

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణగారిని మద్రాసుకు తీసుకపోతుండిన స్పెషల్ రైలు ఈరోజు (14 తేది) 2-40 గంటలకు గూడూరు స్టేషన్‌లో ఆగగా వందలాదిజనం హర్షధ్వానాలతో దర్శనం చేసుకున్నారు. శ్రీయుతులు ఎం. ఆర్. రెడ్డి, కుమారస్వామిరెడ్డి, డ్బారు కృష్ణస్వామి, కె. సుబ్బరామరెడ్డి, నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి పసుపులేటి సిద్ధయ్యనాయుడు, పొన్నలూరు చెంగారెడ్డి ప్రభృతులు, ఇంకా అనేకసంస్థలవారు రాధాకృష్ణగారిని మాలాలంకృతుణ్ణి చేశారు. పదినిమిషాల తర్వాత రైలు కదలిపోయింది.

——మా గూ. వి.

మహబూబ్‌ఖాన్‌పార్కు నిర్మాణమై ఎన్ని ఏండ్లయిందో ఏమో; ఇప్పటికి అది కమ్యూనిస్టుల మీటింగులకు, డ్రెయినేజి పైపులకు తప్ప పార్కుగా వుపయోగపడింది లేదు. స్పెషల్ ఆఫీసరు ముర్తుజాగారు దానికొక రూపం కల్గించారు. ఆ భవనాలకు, పార్కు పునరుద్ధరణకు కొన్ని వేలు ఖర్చు అయివుంటుంది. కాని ఆ ఖర్చుకు తగిన ప్రయోజనముంటుందా అని మా సందేహం!

### మరణాలు

పెద్దాస్పత్రి డాక్టరు, సామ్యుడు, రోగులకు దయార్ద్ర హృదయంతో సేవజేసే శ్రీ వి. రామరెడ్డిగారి అర్ధాంగి శ్రీమతి ప్రమీలమ్మ ఉగాదిరోజు ప్రమాదవశాత్తు చీర అంటుకొని ప్రాణాలు కోల్పోయింది, 30 ఏండ్ల వయస్సు, ముగ్గురు పిల్లలు.

టెరిలిన్‌చీర ఆమెపాలిటి మృత్యుదేవత అయింది. మొన్న గూడూరు లెక్చరరు సాంబమూర్తి మరణానికికూడా ఇదే కారణమట. ఎంతోమందికి ప్రాణహాని కలిగిస్తున్న యీ టెరిలిన్‌ను నిషేధించగూడదా?

అసిస్టెంటు పబ్లిక్‌ప్రాసిక్యూటరు శ్రీ నర్సేపల్లి సుబ్రహ్మణ్యంగారు అనారోగ్యంతో వుండి అసువులుకోల్పోయారు. వయస్సు 50 సంవత్సరాలుమాత్రమేనట.

ఆదర్శోపాధ్యాయుడు స్వర్గీయ రామనాథశర్మగారి కుమారుడు, రాష్ట్ర అకౌంటెంటు, సెంట్రల్‌బ్యాంకు అకౌంటెంటు, సద్గుణసంపన్నుడైన శ్రీ పి. స్కై కృష్ణమూర్తి అనారోగ్యంతో మొన్న అకాలమరణం పొందాడు. భార్య, ముగ్గురు పిల్లలు, నాయనమ్మ వీరి మృతికి విలపిస్తున్నారు.

సెంట్రల్‌బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్‌వారు 10 తేది సమావేశమై వీరి అకాలమృతికి గాఢసానుభూతిని తెలియజేశారు. ఆర్. రాజారావు, ఎస్. సుబ్రహ్మణ్యం, ఎ. సుందరరావు, ఎం. ఎస్. శాస్త్రిగారలు కృష్ణమూర్తి సౌహార్దతను కొనియాడుతూ, వారి మరణానికి విచారం వ్యక్తంచేస్తూ మాట్లాడారు.

దొడ్లకుటుంబ ముందుతరం సోదరులలో ఒకరు, అంటే దొడ్ల లక్ష్మీనరసారెడ్డివత్సలసోదరుడు, శ్రీ దొడ్ల రాఘవరెడ్డి హృద్రోగంతో దివంగతులైనారు.

పై కుటుంబాల వారందరికీ మా సానుభూతి తెలియజేస్తున్నాము.

## ఎన్. సి. సి. మాయాజాలం!

మొన్న మార్చి నెల మాసాంతంలో నెల్లూరు ప్రభుత్వ ఖజానామండి డ్రాచేసిన 27 వేల రూపాయలు అపహరింపబడ్డాయని చేసిన ఆరోపణదృష్ట్యా నెల్లూరు ఎన్. సి. సి. నౌకా విభాగం ఆఫీసరుగారి కార్యాలయానికి సి. ఐ. డి. పోలీసు సీలు చేశారని, ఆ నెల్లూరు ఎన్. సి. సి. నౌకా విభాగం ఆఫీసరు లెఫ్టినెంట్ కమాండరు ఆర్. ఎల్. ఇంగల్‌ఫీల్డుగారిజాడ వారం రోజులుగా తెలియలేదని; రాష్ట్ర ఎన్.సి.సి. డైరెక్టరు నెల్లూరువచ్చి దర్యాప్తు చేస్తున్నారనేవార్త దినపత్రికలలో పడ్డి మనల్ని చకితంచేసింది.

ఆ కార్యాలయంలోని ఆఫీసరుగారి గదికి పోలీసు సీలుచేసినమాట వాస్తవమే; ఆ ఆఫీసరుగారు నెల్లూరునుండి గైరుహాజరైనమాట వాస్తవమే; పోలీస్ వారికోసం గాలించిందీ వాస్తవమే; ఆయన మద్రాసు మిలిటరీ హాస్పిటల్లో వున్నట్లు తెలిసినమాటా వాస్తవమేనటకాని, ఉన్నట్టుండి నిన్న సాయంత్రం ఆయన నెల్లూరువచ్చి సీలు పగలగొట్టించి ఆ గదిలోనే డబ్బా, డ్రాయిలా చూపారట పోలీసుకు. ఇదీ వాస్తవమే! పోలీస్ నోట్లో వేలేసుకున్నదట!

అంతా విశలాచార్య స్టంట్ మాదిరిగా వుందికదూ! వేసినతలుపులా, సీలూ, వేసినట్టే వున్నాయి; ఆ ఆఫీసు టేబుల్ డ్రాయరులో డబ్బుపాటికి డబ్బు దర్శనమిచ్చింది! అయితే అంతడబ్బు డ్రాచేసి ఆఫీసులో పెట్టేసి మద్రాసుకెందుకని పోయినట్టు? అదీ, నెలాఖర్లో? ఇదేగాకుండా ఆ సదరు ఆఫీసరుపై పలురకాలవార్తలు వినవస్తున్నాయి.

ఏమి ఎన్. సి. సి. యో? విద్యార్థులకు అది అనుకొన్నంత ఉపయోగంగా వుండడంలేదు. గతంలో నెల్లూరు సమీపంలో జరిగిన ఒక ఎన్. సి. సి. క్యాంపు వ్యవహారాలు జ్ఞాపకానికి వస్తున్నాయి.

### సమ్మె

ఆంధ్రచేనేత సహకార సంఘానికి సంబంధించి నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న వుద్యోగులు అధికవేతనాల కొరకు దాదాపు 20 రోజులనుండి సమ్మెచేస్తున్నారు. హాండ్‌లూమ్స్ డైరెక్టరు, రిజిస్ట్రారుగాక ఇక ఏ వ్యక్తుల్లావిరారి మధ్యవర్తిత్వం నెరపినా తాము సమ్మె విరమించగలమని చెప్తున్నారు.

సెంట్రల్‌బ్యాంకు వుద్యోగులుకూడా సమ్మెకు పూనుకొనున్నారట.

### కోలగట్ల అరెస్టులు

కోలగట్లలో శనివారంరాత్రి 25 మంది కాపోలు అరెస్టుగావింప బడినారట.

తనకారకు ఐన్‌వద్దకువచ్చి నిరీక్షిస్తుంటే నిష్కారణంగా వండ్లూరు వెంకట సుబ్బారెడ్డివర్గంవారు అరెస్టుచేయించారని అల్లూరుదశరథరామిరెడ్డి ఆరోపణ; తమపై దౌర్జన్యానికి తలపడిన కారణంగాఅరెస్టులు జరిగినవని వెంకటసుబ్బారెడ్డి వర్గంవారంటారట. ఏదో గొడవగానే వున్నట్లుంది.

నెల్లూరుజిల్లాలో పాలిస్థితి అతకత్తరలో పోకచందమవుతుందో ఏమో!

### గూడూరు సినిమాహాలుపై విద్యార్థులదాడి

7 తేది శుక్రవారంరాత్రి గూడూరు 'సుందరమహల్'లో 'ఇద్దరుమొనగాళ్లు' సినిమా విడుదలైంది. షరా మామూలే అన్నట్టు రష్‌జాస్తిగానేవుండింది. రు. 1-20 సీట్లో కూర్చొనివున్న గూడూరు పాలిటెక్నిక్ విద్యార్థులు తమముందు వరుసలో కూర్చొనివున్న స్త్రీలను ఏదో చిలిపిచేష్టలు చేశారని; వారు విసిగి వేరేసీట్లలో కూర్చోడానికి వుద్యుక్తులుకాగా, ఇంతలో హాల్ గేట్‌కీపర్లు కలుగజేసుకొని స్త్రీలను అక్కడే కూర్చోమనిచెప్పి విద్యార్థులను వెనకసీట్లకు పొమ్మని ఆదేశించారని, విద్యార్థులు ఒప్పుకోలేదని, ఘర్షణపెరిగిందని, గేటుకీపర్లు విద్యార్థులపై చేయిచేసుకున్నారని—

ఆతర్వాత 8 తేది రాత్రి 50-60 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు హాలులోకి ప్రవేశించి నానాగలభా చేసారని, తాము కూర్చొన్న 25 కుషన్‌సీట్లను బ్లేడ్లతో కోసివేశారని, హాలువాళ్ళు మిద్దెపైనుండి విద్యార్థులమీదకు సోడాబుడ్లు విసిరారని, నలుగురు విద్యార్థులకు గాయాలు కూడా తగిలాయని, విద్యార్థులు ఇంకా చెలరేగి, రెచ్చిపోయి బల్బులు, గాజసామాను పగులగొట్టిపారేశారని, ఇనపగేటునుకూడా విరిసేశారని, సుమారు 3 వేల రూపాయలదాకా నష్టం వుంటుందని తెలుస్తున్నది. కడకు ఎట్లనో పోలీస్ కావలాతో ప్రదర్శనలు జరిగినట్లున్నది.

హాలువారికీ, విద్యార్థులకూ రాజీకుదిర్చాలని, పోలీసులు రాజీచేసారట. మంచిపనిచేశారు!

### రంగడి తిరునాళ్ల

శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి బ్రహ్మోత్సవములు 'ఒక భక్తుని' స్వంత మాటలలో "వరాళవలో నవప్రాళవం"గా జరిగాయి. ఈ భక్తుడు విద్యాధికుడు,

—కొరవ 7 వ పేజీలో

## రాష్ట్రపతి ఎన్నిక

(మొదటిపేజీ కొరవ)

లేదాఒలేవు గాని; రాష్ట్రాల శాసనసభ్యుల ఓటు విలువల్లోమాత్రం —ఆయా రాష్ట్రాల జనాభా వివరాలనుబట్టి మార్పు లుంటాయి. రాష్ట్ర జనాభాను ఆ రాష్ట్ర శాసనసభ్యుల సంఖ్యతో భాగిస్తే వచ్చిన మొత్తం దగ్గరివేలసంఖ్యకు సరిచేయబడుతుంది.

ఉదాహరణకు: జనాభాలో అన్నిటికంటే పెద్దరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ నుతీసుకొందాం: ఆరాష్ట్ర జనాభా గత సెన్సెస్‌నుబట్టి 7 కోట్లా 37 లక్షలా 46 వేలా 401 మంది. ఆరాష్ట్ర శాసన సభ్యుల సంఖ్య 425 మంది. పై జనాభా మొత్తాన్ని యీ 425 తో భాగిస్తే, ఆ వచ్చే సంఖ్య—174—అక్కడి శాసనసభ్యుని ఓటు విలువ. అంటే ఉత్తరప్రదేశ్‌లోని ప్రతి శాసనసభ్యుని ఓటువిలువ 174 అన్నమాట.

అట్లనే వివిధరాష్ట్రాల శాసనసభ్యుల ఓటు విలువలు యీ క్రింది విధంగా వున్నాయి. ఆంధ్రప్రదేశ్: 125, అస్సాం: 94, బీహార్: 146, గుజరాత్: 123, హర్యానా: 94, జమ్మూ-కాశ్మీర్: 59, కేరళ: 127; మధ్యప్రదేశ్: 109, మద్రాసు: 144, మహారాష్ట్ర: 146, మైసూరు: 109, ఒరిస్సా: 125, పంజాబ్: 107, రాజస్థాన్: 110, ఉత్తరప్రదేశ్: 174, పశ్చిమబెంగాల్: 125.

17 రాష్ట్రాలలోని శాసనసభ్యుల ఓట్ల మొత్తం విలువ 43 లక్షలా 851 అన్నమాట. ఈ మొత్తాన్ని పార్లమెంటు ఉభయసభలసభ్యుల మొత్తంచేత భాగించగా వచ్చే మొత్తాన్నిబట్టి పార్లమెంటు సభ్యుల ఓటు విలువను నిర్ణయిస్తారు. ఉభయ పార్లమెంటుసభల సభ్యులమొత్తం 748 (లోకసభ: 520, రాజ్యసభ: 228) ఒక్కొక్క పార్లమెంటు సభ్యుని ఓటువిలువ 576 అవుతుందన్నమాట.

మొన్నటి ఎన్నికల తర్వాత వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెస్ శాసనసభ్యుల వివరాలు ఆ శాసనసభ్యుల ఓటువిలువలు ఈ క్రిందివిధంగావున్నాయి. ఆంధ్రప్రదేశ్ 165 – 20 625, అస్సాం 72 – 6768, బీహార్ 128 – 18688, గుజరాత్ 93 – 11439, హర్యానా 48 –4512, జమ్మూ-కాశ్మీర్ 60– 3540, కేరళ 9 – 1143, మధ్యప్రదేశ్ 167– 18203, మద్రాసు 49 – 7056, మహారాష్ట్ర 202 – 29492, మైసూరు 126 –13734, ఒరిస్సా 31 – 3875, పంజాబ్ 48 – 5136, రాజస్థాన్ 89– 9790, ఉత్తరప్రదేశ్ 198 – 34452, పశ్చిమబెంగాల్ 127 – 15875.

ఇక్కడ గమనించవల్సిన దేమిటంటే మొత్తం రాష్ట్రాలలోని కాంగ్రెస్ శాసనసభ్యుల ఓట్లవిలువ 20 లక్షలా 4 వేలా 328. మొత్తం రాష్ట్రాలలోని అసెంబ్లీ సభ్యుల ఓట్ల విలువ 43 లక్షలా 851 లో కాంగ్రెస్ అసెంబ్లీ సభ్యుల ఓట్ల విలువ సగంకంటే తక్కువగా వున్నదన్నమాట.

ఇక పార్లమెంటు సభ్యుల ఓట్ల విలువ తీసుకొంటే కాంగ్రెస్‌దే పైచేయిగా కనపడుతుంది. కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల ఓట్లవిలువ (లోకసభ - రాజ్యసభ సభ్యులు: 287 + 157 = 439 x 576) 2 లక్షలా 52 వేలా 864. మొత్తం కాంగ్రెసేతర పార్లమెంటు సభ్యుల వోట్ల విలువ 1 లక్ష 77 వేలా 984 మాత్రమే. అంటే పార్లమెంటు సభ్యులకు సంబంధించి కాంగ్రెస్‌వారి వోట్లవిలువ 74 వేలా 880 ఎక్కువగావుంటే; అసెంబ్లీ సభ్యులకు సంబంధించి ప్రతిపక్షీయుల వోట్ల విలువ 11 వేలకుపైగాఎక్కువుంది. అయితేఉత్తరప్రదేశ్, హర్యానాలలో యిటీవల సంభవించిన కాంగ్రెస్‌ప్రభుత్వ పతనాల దృష్ట్యా కాంగ్రెస్ వోట్ల విలువ మరికొంత తగ్గింది. కాని ఇండిపెండెంట్ సభ్యులందర్నీ కాంగ్రెసేతరులుగా భావించడానికి వీలులేదు గదా! ఏమైనా పోటీ చాలా తీవ్రంగానే వుండబోతోందనేది సుస్పష్టం కదా!

## బస్ ప్రమాదం స్త్రీ మరణం

13 తేది ఉదయం కాలిరెడ్డిపాలెం చిలికోడువద్ద ఏ. పి. ఎన్. 3088 దుగరాజపట్నం –నెల్లూరు బస్సు నడచిపోతుండిన బుచ్చిగురువిడ్డలతల్లి మల్లి చెంచమ్మ మీద ఎక్కి ఆమెను చంపిందని; రేబాల వీరాస్వామి అనే యువకుణ్ణి గాయపరచిందని తెలుస్తున్నది. డ్రైవరు షేక్‌బాషా అరెస్టు గావింపబడినారు. కోట ఎస్. ఐ. శ్రీ ఆదెప్ప, సి. ఐ. శ్రీ హుసేన్‌గారలు దర్యాప్తుచేస్తున్నారు. — మా. గూ. వి.

"నవమణి" ఎలక్ట్రిక్ మోటార్లు

రైతులకు సదవకాశము

మా "నవమణి" మోటార్లు, పంపులు, ఇతర మోటార్లకంటే వెల చాలాతక్కువ మరియు ఒక సంవత్సరం గ్యారంటీకలదు. డిస్కవుంట్ కూడా ఇవ్వబడుతుంది. గవర్న మెంటువారిచే అనుమతించబడి సమితులకు సూచించబడినవి. సమితులద్వారా రైతులకు సప్లయిచేయబడుచున్నవి.

డిస్ట్రిబ్యూటర్లు:— "మూర్తి ఏజన్సీస్"

67, ట్రంకురోడ్డు (పొగతోట) నెల్లూరు.

## ఈవారం విశేషాలు

(2-వ పేజీ కొరవ)

రాష్ట్రపతి ఎన్నిక కడకు ఇందిరమ్మ ప్రతిష్టా నమన్య అయింది. ఆమెప్రభుత్వ భవిష్యత్తు ఈ పరిణామంపైన ఆధారపడినా పడవచ్చు. కాంగ్రెస్ వాములనేవాళ్లు ద్రోహం చేయకుంటే, కాంగ్రెసుకుగాక, అమెకుగాని ఇది పరీక్ష ఎన్నిక కాక పోవచ్చు.

దేశంలో అత్యంత గౌరవప్రదమైన పదవిలోవున్న శ్రీ నుబ్బరావుగారు ప్రతిపక్షాల రాజకీయ ఎత్తుగడలకు లొనుగావడం విచారకరమని జయప్రకాశ్‌కూడా అండించారు.

మన ప్రజాస్వామ్యంలో ఏపదవినైనా ఎవరైనా స్వేచ్ఛగా పోటీచేసే వీలున్నది గనుక ప్రైవేటిద్దరూ గాకుండా మరో 8 మందికూడా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. 1952 లో రాజేంద్ర ప్రసాద్‌గారితోను, ఆ తర్వాతను రాష్ట్రపతి పదవికి పోటీపత్రం దాఖలుచేసిన వంశాబున్యాయవాది హరిరాం మళ్ళీ యివ్వడుకూడా గమనంగా నామినేషన్ పత్రం దాఖలుచేశాడు.

ఇక వుపరాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థి మైసూరు గవర్నరు శ్రీ వి. వి. గిరిగారు. ప్రతిపక్షాలు ప్రకటించిన అభ్యర్థి అలిఘడ్ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ జంగ్‌గారు పోటీకి అంగీకరించనందున వారిస్థానే అలిఘడ్ మాజీ ప్రొఫెసరు హబీబ్ నామినేషన్ వేశారు.

సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ కోకా నుబ్బారావుగారు రాష్ట్రపతి గొడవల్లోపడి రాజీనామా యిచ్చినకారణంగా అయన స్థానే జస్టిస్ కె. ఎన్. వాంచూ గారు నియమితులైనారు. శ్రీ వాంచూ అంధ్రరాష్ట్రం ఏర్పడ్డప్పుడు రాజధాని నిర్ణయ కమిటీనభ్యుడుగా నెల్లూరుకుకూడా వచ్చివున్నారు.

పాకిస్తాన్‌కు, ఇండియాకు అయుధాలను, సైనిక సామాగ్రి విడిభాగాలను సరఫరాచేసే విషయమై అమెరికా వున రాలోదించి మళ్ళీ సరఫరాలను వునరుద్ధరించగలదని అంటున్నారు. 1965 లో పాకిస్తాన్– ఇండియా మధ్య జరిగిన యుద్ధం తర్వాత అమెరికా రెండు దేశాలకు ఆయుధ సాయాన్ని ఆపివేసింది. ఇప్పుడు మళ్ళీ అమెరికా యీ నిర్ణయం తీసుకోవడంతో పాకిస్తాన్ చెప్పెక్కి కూర్చొని వ్రగల్భాలు వలకదుగదా!

నాట్యంచేయడంలో ప్రపంచరికార్డును సృష్టించాడు, ప్రపంచ ఛాంపియన్ నాట్యగాడు అనిపించుకొన్నాడు శ్రీ గోపీకృష్ణ. మధ్యలో యెక్కడా నిలవకుండా, వీలు దిగిన 9 గంటలసేపు బొంబాయిలో నాట్యంచేశాడు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభించిన నాట్యం రాత్రి 11 గంటలైనంతవరకు కొనసాగింది. మధ్యలో 7½ గంటలకు ఒక్కగ్లాను గ్లూకోన్‌సిళ్ళు మాత్రం వుచ్చుకొన్నాడట. అంతే. తొమ్మిదిగంటలసేపు ప్రేక్షకులు గా కూర్చొని చూడడమే ఒక విచిత్రానుభూతి అయింది!

వంజారీల్లో జరిగిన రాజకీయ మార్పుల నంగతి పాఠకులకుతెల్సు. మాకు బలంవుందని, మాకు బలం వుందని కానన పరిలోని రెండుపక్షాల వారు ప్రకటన లిచ్చుకొంటూ వస్తున్నారు. ఇవ్వడు ప్రభుత్వ పక్షం; ప్రతిపక్షాల మధ్య బలాబలాలు తేల్చుకొనేందుకు వీలుగా పార్యమైనంత త్వరలో ముఖ్యమంత్రిని నంప్రదించి కాననసభను సమావేశపర్చమని స్పీకర్ తోగిందర్‌సింగ్‌ను గవర్నరు ధర్మవీరుగారు కోరారు. ఒక అకాలికదళం కాననసభ్యుడ్ని కాంగ్రెస్‌వారు నిర్బంధంలో పెట్టివున్నారట. మొత్తానికి కాననసభ వ్యవహారాలు పంచాయతీలు, నమితుల ఎన్నికస్థాయిలోనే వుంటున్నాయి.

నెహ్రూ అవార్డును తొలిసారిగా ఐ. రా. ను. కార్యదర్శి ఉథాంట్‌కు అంద జేశారు మొన్న రాష్ట్రపతి రాధాకృష్ణన్. ప్రపంచప్రజలమధ్య స్నేహభావం, అవగాహనాభివృద్ధి చెందడానికి గణనీయమైన కృషి చేసినవ్యక్తికి నెహ్రూ స్మృత్యర్థం లక్షరూపాయలు బహుమానంగా యివ్వాలని వుద్దేశించిన యీ అవార్డు యీ నంవత్సరం ఉథాంట్‌కు యివ్వాలని న్యాయనిర్ణేతలు నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే. ఈ బహుమతిని అందుకొనేందుకు శ్రీ ఉథాంట్ ప్రత్యేకంగా ఇండియా వచ్చారు. ఈ బహుమాన మొత్తాన్ని ఐ. రా. ను. కు అనుబంధంగా వున్నా ప్రపంచకాలల అభివృద్ధి నంస్థకు అయన విరాళంగా యిచ్చారు. ఔదార్య వంతుడుఉథాంట్.

---

## స్వేత్లానా

(3 వ పేజికొరవ)

వల్సవచ్చినవుడు–స్వేత్లానా ఇండియాలో ఆశ్రయాన్ని అభ్యర్థించిందా–అని అడిగిన వ్యక్తికు, లేదు–అని నమాధానం ఇచ్చినా వ్యక్తివర్గాలు నమ్మలేకపోయాయి.

'క్రైమ్' వారవత్రిక వ్రాసిందిగదా: స్టాలిన్ నియంత అర్ధ్ర వాత్సల్యానికి పాత్ర మైనబహుకొద్దిమందిలో కూతురు స్వేత్లానా ఔకతె; అమెకు స్టాలిన్‌వ్రాసిన కొన్ని జాబులువగైరాల్లో పితృవాత్సల్యాన్ని ప్రదర్శిస్తూ 'పాపోచ్కా' అంటే 'సీదిట్టితండ్రి' అని నంతకం చేసేవాడట. 1951లో అమె ఎన్నికచేసుకున్న భర్తవట్ల తనకు అంగీకారం లేకపోయినా, అసోవియట్ నియంత తూరు ప్రభుత్వ బాజీలో వారం రోజులపాటు 5 లక్షల డాలర్లు విలువచేసే విందులోజనాలు యేర్పాటు చేశారట, క్రిమియన్‌షాంపేన్, ఆర్మీనియన్ బ్రాందీలు గ్యాలన్లు గ్యాలన్లు నర్వేయించారట. 1953లో స్టాలిన్ మరణానంతరం స్వేత్లానా మరుగునవుండి, మళ్ళీ యిటీవల ప్రపంచ వత్రికలకెక్కిందంటూ 'క్రైమ్' వత్రిక వ్రాసింది.

'హిందూస్థాన్‌క్రైమ్' పత్రిక మరో వనిచేసింది. స్వేత్లానాతో పరిచయమూ, బంధుత్వమూవున్న కొందరు వ్యక్తులను 'ఇంటర్వ్యూ'చేసి అమె ఇండియావట్టవొక వ్యగాధమైన మమకారం కల్గివుణ్ణింది-అని నిర్ణానించింది. బ్రిజేన్‌సింగ్‌గారి వొదినె-మరదలు చెప్పిందట, స్వేత్లానా హిందీ భాష బాగనే అర్థంచేసుకోగలదగ; వొక తూరి దేవనాగరలిపిలో 'భారత్ హమారా దేశ్‌హై' అనికూడా స్వేత్లానా వ్రాసి చూపిందని అమె చెప్పినట్లు ఆ పత్రిక వ్రాసింది.అంతేకాదు కలకంకార్‌లోవుండినవుడు స్వేత్లానా రోజూ పేకువనేలేది తన భర్తఅస్తికలు నిమజ్జనం చేసినచోట గంగా నదిలో స్నానంచేసేదట; తరచుగా దగ్గర్లో వుండే కృష్ణదేవాలయాన్ని నందర్శించి పూజానమస్కారాలు చేసేదట.

ఇదంతా కూడా నిజమే అయితే అమె నిజంగా ఇండియాలోనే వుండిపోవాలనే అకాంక్షరలిగివుండేదనుకోవాలేమో. మరి ఆ అధ్యాత్మికవరమైన అనక్తి ప్రవృత్తి వుండివుంటే; కమ్యూనిస్టు –నాస్తికుడు అయిన బ్రిజేన్‌సింగ్‌కు ఎట్లా మనసివ్వ గల్గింది? –అనే అనుమానం వస్తుంది.

క్రైమ్ వత్రిక వ్రాసింది: స్వేత్లానా ఇండియాలో అశ్రయాన్ని కోరినవ్వడు ప్రధాని ఇందిరాగాంధి – 'అంతర్జాతీయమైన యిబ్బందులు, ముఖ్యంగా రష్యాతో యిబ్బందులు' వుంటాయని నమ్మతి తెలువలేదట. 'న్యూస్ వీక్' వ్రాసినదాన్ని బట్టచూస్తే రడకు స్వేత్లానా అమెరికా వారిని అభ్యర్థించినప్పుడు వారుకూడా 'ఇదేదో చిక్కులకు దారితీయగలదని చిన్నబుచ్చినదనితెలుస్తుంది 'న్యూస్‌వీక్' మరో విషయాన్నికూడా వెల్లడించింది. న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలోని సి. ఐ. ఎ. ఏజంటు వొకరు స్వేత్లానా రోమ్‌కు వెళ్ళేటప్పుడు సాయంగా అనునరించాడని వ్రాసింది.

'లైఫ్' వత్రిక అన్నదిగదా: స్వేత్లానాను ఇండియాలోనే వుండిపోనిమ్మని దినేశ్‌సింగ్ సోవియట్ అధికారులకు వ్రాశాడట. ఇదంతా వొక కారమ్మ కథ అని అయన తర్వాత వ్రకటించాడనుకోండి.

ఇంతకూ స్వేత్లానా రష్యానుంచి ఎందుకు పారిపోయి వచ్చింది? ఒక్కొక్కరు వొక్కొక్క అగమ్యగోచరమైన నమాధానమిచ్చారు. 'క్రైమ్' వత్రిక వ్రాసిందిగదా: స్టాలిన్ మరణానంతరం క్రెమ్లిన్ నాయకులకు స్వేత్లానాకు నరివడ లేదట. 'న్యూస్‌వీక్'ఇంకోఅడుగుముందుకు వేసి, స్వేత్లానా తిరిగి మళ్ళీ జన్మస్థలానికి వెళ్లిపోతే తనకు ప్రాణహానిస్తుందని భయపడిందని వ్రాసింది.

బహుశా అన్నిటికంటే నమబుద్ధి గలిగిన ప్రశాంతమైన అభిప్రాయాన్ని 'గార్డియన్' వత్రిక వెలిబుచ్చగల్గింది: స్వేత్లానా స్వదేశాన్నుంచి పారిపోవడానికీ, అమెభర్త చనిపోయిన దానికి లంకెలేక పోలేదు. తన విద్దాపావతో రష్యాలోనే శాంతమైన; విదేశస్తుని జీవితంవంటిదాన్ని గడిపేందుకు చేసిన అఖరి తెగింపు వ్రయత్నమే అమె అతనితో చేసుకొన్న వివాహం– అని వ్రాసింది. పశ్చిమజర్మనీ వత్రిక వొకటి అమె తన జీవితఙ్ఞాపకాలను రచించేదానికి 50 లక్షల రూపాయలు యిస్తాన్నదట ఏమైతేనేం, ఇప్పుడు 200 మంది ప్రపంచవిలేఖర్లు, పెరివిజన్‌ఫోటో గ్రాఫర్లు అమెకోనం స్విట్జర్‌ల్యాండ్ అల్ప్స్ పర్వతప్రాంతాలన్నీ గాలిస్తున్నారు.

'గార్డియన్' వత్రిక విలేఖరి బవర్ ఇమమ అంటున్నాడుగదా: స్టాలిన్‌గురించి గాని, స్టాలిన్ ఏయాంనాటి రష్యాగురించి గాని "ప్రపంచం వులిక్కివడేటట్లు చేసే" నమాదారాన్ని అమె ఏమైనా అందించ గలదనుకోవడం కేవలం పొరపాటు–అని అంటాడు. అంతేకాదు స్టాలిన్ ఎవ్వడూ కుటుంబజీవికాదు, తనతో తీరిగ్గా మాట్లాడేందుకుకూడా అయనకు ప్రేములేదని అమె తనతో చెప్పిందని అంటాడుకూడా. 'న్యూస్‌వీక్' వ్రాస్తుందికదా; తన తండ్రితో అమె బంధుత్వం "శ్వాసావరోధకరమైనంత గా నన్నిహితమైనది" (suffocatingly close) -అని వ్రాసింది.

మొత్తానికి అగమ్యగోచరమైన వనిత శ్రీమతి స్వేత్లానాసింగ్. బహుశా ఏకాంతంగా వుండిపోవాలని కాంక్షిస్తున్నదేమో అమె. కాని ప్రపంచం, ప్రపంచవత్రికలు అమెని ఏకాకిగా వుండనిస్తాయా?

ప్రపంచయుద్ధం తర్వాత కమ్యూనిస్టు వుక్కుతెర దేశాలనుండి పాశ్చాత్యదేశాలకు శరణార్థులై వచ్చినవారు 1 లక్ష 12 వేలా 700 మంది వున్నారని 'హిందూ' వత్రిక లో జోసెఫ్‌మార్షల్ రెక్కగట్టాడు. వీళ్లలో కేవలం 30 వేల మందికిమాత్రమే ఆ రాజ్యాల్లో ఆశ్రయంలభించినదట. అమెరికావంటి దేశాలు కేవలం దయాదాక్షిణ్యాలతో ఆశ్రయం యిచ్చింది ఎవ్వడూ లేదంటూ "స్వేత్లానా వొక అణుకొత్త వేత్తఅయివుంటేఅమెరికాలో అమెఅతప్పక ఆశ్రయం లభించివుండేదని" వ్యంగ్యంగా అన్నాడు.

---

## హైదరాబాదులేఖ

(మొదటిపేజీ కొరవ)

నంస్థకు తిలోదకాలిచ్చి. తాము ప్రోత్సహించి, కాననసభ రంగంలో ఏర్పాటు చేసిన జనకాంగ్రెస్ పక్షంలో చేరిపోవడం ఉచితమైనవని. ఇందువల్ల రాష్ట్ర రాజకీయాలుకూడా విస్పష్టరూపం దాల్చుతాయి. ఆరోగ్యవదమైన రాజకీయాలు వీర్పడ్తాయి మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలే తీర్పు చెప్పుతారు.

---

## లోకవృత్తం

(3వ పేజీ కొరవ)

వరిశీలకులుభావిస్తున్నారు. మొదట పాకిస్తాన్ పెరుగుదలరేటు రెండున్నర శాతం. క్రమేపీ, సాయంతో, అది అయిదుశాతం అయినది. అ చిన్నదేశానికి అ పెరుగుదలరేటు ఘనమైనది. కావునే ఇండో – పాక్ యుద్ధానంతరం ఇంకా అయూబ్ రాజ్యం నిల్చివున్నది.

ఒకదేశంలో ఎన్ని దోషములున్నా, ఆర్థికంగా అది క్రమేపీ పైకి వస్తున్న ట్టయితే, దానికి పతనం వుండదు. గంది రగోళాలన్ని నర్దుబాటయిపోతవి.

మనం మన పెరుగుదల రేటుపై మరింత శ్రద్ధ వహించవలెనని ప్రాజ్ఞులంటున్నారు.

మనం ఇటు పాకిస్తాన్‌తో, అటు చైనాతో జాగ్రత్తవడవలసియున్నది.

ఏమంటావ్ మొరార్జీభాయ్?

---

## నెల్లూరుముచ్చట్లు

(8 వ పేజీ కొరవ)

అనుభవంతో వండినవాడు, లోపాలను సహించనివాడు, నిర్భయ విమర్శకుడు. అలాంటివ్యక్తి– "దేవళము ఎగ్జిక్యూటివ్ అఫీసరు నిద్రాహార విశ్రాంతులు యెరుగని శ్రద్ధతో, భక్తితో, ఇటీవల కొన్నివీధులుగా మరి పీ అఫీసరు చేయనంత, చేయడాల నంత గొప్పగాదేయించినాడు... రెండేళ్ల అనుభవముతో దేవళము గుట్టులన్నియు కనిపెట్టి దిద్దితీర్చగలిగినారు. మరికొన్ని వీధులు ఇతనే యిందున్న యీ దేవళము అన్నివిధములుగా బాగువడి వృద్ధికి వచ్చును కమిషనర్లు యితనిని ఇందుండి యింతలో బ్రాన్సఫరుచేయు భావలము వహింపకుండురుగాక!"–అని ప్రశంసిస్తూ నలభై యిస్తున్నారు. ఈ విమర్శకునికి నంతృప్తిని కలిగించిన అఫీసరు ఎంత నమర్థుడుగానో వుండనిదే సాధ్యంకాదు.

పెద్ద ప్రశంసలకు పాత్రుడైన యెగ్జిక్యూటివ్ అఫీసరు శ్రీ నుబ్బారెడ్డిం అభినందిస్తున్నాము.

---

## బాపట్ల డి॥ ము॥ కోర్టులో

O.S. 65 of 60. E.P. 480 of 66.

శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం - మలుకుదురు } —వాది.

యెండ్లూరి రామకృష్ణయ్య —ప్రతివాది.

గుంటూరు డి. పాన్నూరు నబ్ డి. మలుకుదురు గ్రామంలోని ప్రతివాది కాబేలంఅగుచున్న అస్తి:- డి. నె. 436/2 రు య 7-94 సెంట్లు (హె. 3.206) లో య 2-00 ట్లు (హె. 0.81) హద్దులు:- [తూ] ముద్దుకాల్వ [ద] అవుల లక్ష్మమ్మ [ప] కంతనేని నుబ్బయ్యాయ్యం [వ] అవుల లక్ష్మయ్య. ఈ అస్తికి 1-1-1954 to 11-9-66 వరకు ఇ.సి. తీసుకున్నాము. అన్యాక్రాంతములులేవు.

నర్కారుపాటు రూ. 6000/- లు.

వేలమువాయిదా 26-6-67 తేది.

—యు. హయగ్రీవగుప్త అత్యకేటు.

---

## అమ్మబడును

(1) నెల్లూరు నంకేపేట వార్డు నెం. 10 లు, కామాక్షి నగర్‌లో డోర్ నె. 77/1 రు గల 60 అంకణముల ఖాళీస్థలము - చుట్టు వ్యాపారిగోడ వున్నది. 10 అంకణముల విద్దె కట్టుబడికి వేనుమెంబికూడ వున్నది.

(2) నెల్లూరు నంకేపేట వార్డు నెం. 11 లు, హాగాబీవారి పిలో డోర్ నె. 192 రుగల పెంకుటిల్లు. ఇల్లు, ఖాళీస్థలము కలసి 15 అంకములు.

ంవరాలకు: పి. నుబ్బరామయ్య
డోర్ నె. 19/171, కృష్ణమందిరంవీధి
నెల్లూరు

## ఇంటిజొగా అమ్మబడును

నెల్లూరు లక్ష్మీపురంలో విజయా ట్యుటోరియల్ కాలేజీకి ఎదురుగా వుండు నా కాలాపు 50 అంకణముల ఖాళీజాగా అమ్మబడును.

ఉడాలి నుబ్రహ్మణ్యం,
(రేపాలచాన)
స్టోరహవుస్‌పేట – నెల్లూరు.

## అస్తిమీద ప్రకటన

బాసెం మాలెకొండయ్య భార్య రత్నమ్మ – వారి మయినరు కుమారులు, కుమార్తెలు తరపున గార్డియన్‌గానున్ను, యిందువలన తెలియజేయడ మేమనగా:- నా భర్త బాసెం మాలెకొండయ్య దుర్వ్యవ్తులలో వుండి, నన్ను ను, అయిదుమంది బిడ్డలను తరిమివేసి యిప్పటికి పదూరు 3 నంవత్సరములక్రిందట విడవాడివున్నాడు. నేనున్ను, నా బిడ్డలున్ను ఉదయగిరి తాలూకా వెంగనపాళెంలో నావుట్టింటిలోవున్నాము. నేను 5-5-1964 తేదిన లాయరునోటీసును కూడా నా భర్తకు యిప్పించి యున్నాను. యిప్పుడు నాకు తెలియడంలో మమ్మలను అన్యాయంచేసి నాకున్ను, నామైనరు పిల్లలకున్ను జీవనాధారంలేకుండాచేసి మాపాకులను భంగపరచవలెననే దురుద్దేశ్యంతో, కుటుంబాస్తిని పరాధీనములు చేయవలెనని వ్యయత్నములు చేస్తూవున్నట్లు తెలియవచ్చినది. అట్లు చేయుటకు అయనకు వీల్లేదు. అట్లు చేసినను చెల్లదని యిందుమూలకంగా తెలువడమైనది.

ఇట్లు,
బాసెం రత్నమ్మ.

## నెల్లూరు మునిసిపాలిటీ
## టెండరు నోటీసు

1967-68 నంవనకు నెల్లూరు మునిసిపాలిటీకి కావలసిన పెట్రోలు మరియు అయిల్స్ నరఫరా చేయుటకుగాను సీలు చేయబడిన టెండర్లు మునిసిపల్ శెక్రటరి మరియు స్పెషల్ అఫీసరువారిచేత 20-4-67 తేదిన సాయంత్రం 4 గంటల వరకు స్వీకరింపబడును. టెండరు పెట్టి దలచినవారు మునిసిపల్ ఖజానాలో రూ. 2/- లు చెల్లించి టెండరు ఫారమును పొంది మరియు రూ 200/- ల ధరావత్తు మునిసిపల్ ఖజానాయందు చెల్లించి నదరు చెలానా టెండరు ఫారమునకు జతపరచి పంపవలయును. టెండరు ఫారమునందు లేనిటెండర్లు స్వీకరింపబడవు. స్వీకరింపబడిన టెండర్లు అలాగే సాయం 4-30 గంటలకు టెండరుదార్ల నమక్షమునందు తెరువబడును. నిర్ణయించిన తేదికిగాని, కారణము నకుగాని రానిటెండర్లు అమోదింపబడవు. యితర టెండరునరత్తులు అఫీసువనిచేయు కాలమునందు ఉచితంగా పొందవచ్చును.

యస్. యం. ముర్తుజా,
శెక్రటరి & స్పెషల్ అఫీసరు.

ప్రమోదైలు

## ఇల్లు అమ్మకం

నెల్లూరు, చెమ్ముతోటలో అవర్ణ అనే పేరుగలిగిన నా ఇంటిని అమ్మ దంచుకొన్నాను.

స్థలం - 85 అంకణాలు: క్రొత్తు వేసిన 21 అంకణాలు, పెంచు వేసిన 4 అంకణాల కట్టుబడి. ఎలెక్ట్రిసై అయినది; కొనాయిలు అ పీరికి వచ్చినది.

ఇష్టమున్నవారు మాట్లాడవచ్చును.

—మరుపూరు కోదండరామరెడ్డి.

## కోవూరు మునసబు మేజిస్ట్రేటువారి కోర్టులో

E. P. 62 of 66. Kos. 151 of 63.

కొలిపాకుల రంగయ్య —వాది.

రావగిరి సుబ్బయ్యనైరా—వ్యతివాదులు

శ్రీ క్రింది షెడ్యూలు దాఖలా భూమిని సై కోర్టువారి యెదుట 18-4-67 తేదిన వేలము జరువబడును. వచ్చువారు వచ్చి పాడుకోవచ్చును.

షెడ్యూలు:- కోవూరు కా॥ దంవూరు మజరా, గోలకొండాయతోవు గ్రామంలో వ్యతివాదుల కాయింటుకుటుంబ ఆస్తిలో 2, 3 వ్యతివాదుల భాగంఆస్తి:-

(1) నె. 87 రు వట్టా మాగాణి సర్వే నె. 51/1 రు, యు 0-23 ట్టులో శై భాగం యు 0-15½ ట్టు. డిక్రిహోల్డరు కిమ్మతు రూ. 460/- అమీనా కిమ్మతు రూ. 460/-

(2) నె. 87 రు వట్టా సర్వే నె. 52 రు యు 2-48 ట్టులో శై భాగం యు 1-65½ ట్టు. డిక్రిహోల్డరు కిమ్మతు రూ. 293-33 పై. అమీనా కిమ్మతు రూ. 4960/- లు.

(3) నె. 87 రు వట్టా సర్వే నె. 53 రు యు 0-93 ట్టులో శై భాగం యు 0-62 ట్టు డిక్రిహోల్డరు కిమ్మతు రూ. 1860/- లు. అమీనా కిమ్మతు రూ. 1860/- లు.

(4) ఇనాం పట్టా నె. 12 రు మాగాణి సర్వే నె. 50 రు, యు 1-36 ట్టులో శై భాగం యు 0-90½ ట్టు. డిక్రిహోల్డరు కిమ్మతు రు. 2720/- అమీనాకిమ్మతు రు. 2720/-

—కలికి కోదండరామిరెడ్డి—అర్జ్వకేటు

## In the Court of the District Munsiff at JAGTIAL.

O. P. No 1 of 1967.

BETWEEN:-

Abdul Rahaman & others

AND

1. The Medical Officer, Jagtial
2. Govt. of A. P. (Life Insurance Fund.)

Sub; In the matter of succession certificate to the estate of Kubra Bee w/o Ameer Ali R/o Jagtial.

To all to whom it may concern take notice that the above matter is posted for hearing on 5-6-1967 for grant to the petitioner above named a succession certificate to estate of deceased KubraBee w/o Ameer Ali r/o Jagtial, Tq. Jagtial, consisting of a total amount of Rs. 1071-20 standing to the credit of the said deceased with the above named respondents. Hence any one having any objection is at liberty to appear and contest the same on the said date.

By order of the court.

—AHMED MOOSA,
Advocate for Petitioners.

# శివారెడ్డి పద్యాలు

## మనలోమాట

మంత్రులందువచ్చె మనన్నర్థదీకాకు
అలుమగలనందు అలుక, అల్ప
కాయకుమధ్యవచ్చె కొల్లాట పోట్లాట
అంచె అంచె వర్మినెంటుగాదు!

ఎక్కజెప్పినారు ఏ సీని గురియింది
కొంతమందిబొయ్యి మంతనాలు
జరిపినారు రెక్కజమగట్ల వూకొట్ల
దీక్షమిగష్యగారు చెదిరిపెట్ల!

మర్మమెఱుగనోడు, మాటంచె పడనోడు,
అమిత రోషగాడు, అంధ్రనాయ
కులకు తీసిపోడు, కొంగుబంగారమ్ము
ఆశ్రితులకు వీ. సి. అదొకపైవు.

నిలిపినాడు తిరిగి నెల్లూరుమర్యాద
అంధ్రముఖ్యమంత్రి అలోచించి
చూసి, నెమరువేసి వీ. సీ. కి వదవిచ్చి
బుద్ధిమాట్లుచెప్పి బుజ్జగించి!

దీక్షమిగష్య కాను జేసింది పొరపాటొ,
అనమోరుదొరది అనబతప్పొ
నిజము దేవుడెరుగు దజనుమాటరుదాన్ని
వదిలిపెడత, మనకువద్దు గొడవ!

కాను వీ. సి గార్ని కలిపి ఏకముజేసి
మందలించి దాటుమాటు, ఎట్లొ
చక్కదెట్టినాడు 'శంభుప్రసాదు' నం
పాదకులకుగాని వసులుగలవె?

దొంగవాట్లి దొడ్డదొరగ చిత్రిస్తారు,
నందివంది వందినంది వారు
తలమకుంచె లోకం తల్లకిందులవుద్ది
పత్రికోళ్ళు గొవ్వప్రభువలోళ్ళు!

## రత్నాలహారం

ఇందిరమ్మ కెవరొ యిచ్చారు రత్నాల
హారమొకటి అమె అందుకుంది
కానివారు వేడికన్నీరుగార్చారు
రచ్చజేసినారు రాజ్యనభలొ!

అడబాతికెల్ల అపేక్ష పూలంచె,
సొమ్ములంచెప్రేమ సుమ్మురమ్ము
ఆడపిల్లకెవరు అలయ్యకున్నట్ల
పుట్టినట్ల, బుద్ధి మట్టమైంది.

## తారురోడ్డు (ముదివర్తిరూటు)

గుంటమిట్ట వ్రజలు తంటాలుబడుంచె
నలిగినన్నవుంచె నడవశేక
చూసి హైవెపోళ్ళు వేశారు క్రిమైల్సు
తారురోడ్డు వ్రవగతి చోరుగుంది.

గ్రామగ్రామమునకు సీమెంటురోడ్డేపై
పిచ్చిబోడ్డి? ఖర్చు ఎంతవడ్డి?
చూస్కొ చైన నరుకు మాలకయాలేరు!
మాగుతాలేరు! మాటలేరు!

## భూమిశిస్తు

పీనుగొన్న రెండు యికరాలు మాగాణి
పదపుపట్టరాల వద్దినాలు
గడువు అగ్రిమెంటు, బడిదెపై అయ్యోర్ని
అంత రైతునౌత అరకబడత!

పీను చేసుగొన్న వేశాలిశేషమ్మ
దేమొగాని వన్ను భూమిశిస్తు
రద్దయింది, బిట్లురాల ప్యాసేగాల
అప్పు కబడి నాపు అతకాస్తి!

## దుర్భా సాంబమూర్తి

కోడెప్రాయంలొడు గూడూరుకాలేజి
అసిస్టెంటు లోయి అనువర్తిడి
సాంబమూర్తి, చదువుసామేజ్ఞా,కొలుపేజ్ఞా
భార్యవిద్దవేజ్ఞొ కాకి ఋణము

——

## మనకళాశాలలు

(4-వ పేజీ కొరవ)

రెడ్డి 200 రూపాయల షీల్డు, ఇంకా అనేకులు అనేకషీల్డులు, కప్పులు బహూకరించారు.

కాలేజికి వర్సిటీ వన్నెరాలు సమ్మతించిన ముగ్గురు కంట్రాక్టర్లు రూ. 1250 లు విరాళంయిచ్చి విద్యార్థినులు ఆటలు ఆడుకొనే స్థలానికి కాంపౌండుగోడ కట్టించారు. ఈ కాలేజి విద్యార్థులే వారు మందినెహ్రూ టొమ్మను, క్యారమ్బోర్డును కాలేజికి విరాళంగా యిచ్చారు. పిటి సేకరణలో ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణస్వామిగారు తీసుకున్న శ్రద్ధాశక్తులు ప్రశ్నేంచి ప్రశంసనీయమైనవి. ప్లానింగ్‌పారం అధ్వర్యాన విద్యార్థులచేత శ్రమదానం చేయించి కాలేజి ఆవరణాన్ని శుభ్రం చేయించారటకూడా.

ఇక వచ్చేనంవత్సరం కాలేజికి అనుబంధంగా హాస్టలువసతికోసం ప్రయత్నించవలసివున్నది ఇంకా ఎన్నో ప్రాథమిక వసులను, వసతులను సమకూర్చుకోవలసివుంటుంది. వీటికోసం యిప్పటినుంచే ప్రయత్నించి ఏర్పాట్లుచేసుకోనిదే వచ్చే సంవత్సరంలో కాలేజి అనేక బాధలకు లోను గావల్సివుంటుంది.

## కావలి 'జవహర్ భారతి' గొడవలు

వేసవి రాబోతున్నదంటే కావలికాలేజి జవహర్‌భారతిలో కొన్ని గొడవలు తయారుగా వుంటాయి. ఈ సంవత్సరం అవ్వడే వేసవిప్రారంభమైంది.నమ్మర్ శలవులు యివ్వబోతున్నారుగదా! అంతకు ముందే జవహర్‌భారతిలో గొడవలు గూడు కట్టుకొని సిద్ధంగా తయారైనాయి.

## ప్రిన్సిపాల్ కై అన్వేషణ

మొదటిగొడవ-ప్రిన్సిపాల్‌కోసం అన్వేషణ. ప్రస్తుత 'తాత్కాలిక' ప్రిన్సిపాల్ శ్రీ రుజంగరాయ శర్మ గారి స్టాండింగ్ రాజీనామా వుండనేవుంది. ఈ సెలవల తర్వాత ప్రిన్సిపాల్‌గా ఎవర్ని తీసుకొనిరావాలా అనే విషయం మళ్లీ తలెత్తింది. అనలు విశ్వోదయ అవతరించిన క్రొత్తలో రెక్టార్ శ్రీ దొడ్డ రామచంద్రారెడ్డిగారే ప్రిన్సిపాల్‌గా వుండాలని అనేకులు కోరడం జరిగింది. కాని యూనివర్సిటీ సూత్రావళి ప్రకారం ప్రిన్సిపాల్ కు ఎం. ఎ. పట్టా వుండాలగనుక, ఆ పట్టా శ్రీ డి. అర్. గారికి లేదుగనుక బ్రిటన్‌లోని కేంబ్రిడ్జికో, ఆక్సఫర్డుకో వెళ్లి ఎం. ఎ. చదివివచ్చి ప్రిన్సిపాల్ పదవిని చేపట్టాల్సిందని పలువురు కోరడం జరిగింది. కాని అది అప్పట్లో సాధ్యంకాలేదు.

తమ స్వప్నాలకు, ఆశయాలకు, కామనలకు తగినవక్తిని ప్రిన్సిపాల్‌గా ఎవర్ని, ఏ ప్రముఖ విద్యావేత్తను తీసుకొనిరావాల్సా-అనే విషయంపై, గత కొన్ని సంవత్సరాలుగా వారిలోవారు తర్జన భర్జనలు చేసుకుంటూనే వస్తున్నారు. మహామహా వ్యక్తులకు దోట్లు వేశారు. శ్రీయుతులు సి. డి. దేశ్‌ముఖ్, ఆల్బర్ట్‌పాండ్లిన్, వి. కె. గోకక్-ఇత్యాది ప్రముఖులను అభ్యర్థించడం జరిగింది. కాని దురదృష్ట వశాత్తు యిదొక్కటి యీడేరలేదు.

ఇవ్వడు మళ్ళీ కొత్తదినిర్ణయం తీసుకున్నారు. ఏమిటా నిర్ణయం? డి. అర్. గారు వెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఎం. ఎ. (ఫిలాసఫీ) చదివిరావాలి. ప్రిన్సిపాల్ ఆర్హతను పొందిరావాలి. ఈలోగా కొన్ని సంవత్సరాలపాటు – వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైసచాన్సలర్ అయిన శ్రీ గోవిందరాజులనాయుడుగారిని కాని, లేక అంధ్రవిశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామిగారినికాని లేక రామానుజరావునాయుడుగారిని కాని ప్రిన్సిపాలుగా వుంచుకోవాలి. ఇదీ నిర్ణయం!

కావలి జవహర్‌భారతివారికి వ్యాఖ్యాస్వామ్యోరణిపై విపరీతమైన నమ్మకం కాబట్టి– ఈ నిర్ణయంపై సీనియర్ రెక్చరర్ల అభిప్రాయాలు తీసుకోవడం మందిదనుకున్నారు. వారి అభిప్రాయ సేకరణ యివ్వడు జరుగుతున్నది. గతంలో ప్రధాని ఎన్నిక సందర్భంలో శ్రీ కామరాజ్ 'కాన్‌సెన్సస్' పార్టమెంటు సభ్యులనుండి సేకరించినట్లుగా యిక్కడకూడా సీనియర్ రెక్చరర్లనుండి వారి 'కాన్‌సెన్సస్'ను సేకరిస్తున్నారు.

## ఐదుమంది వైస్ ప్రిన్సిపాల్స్ బృందం

ఇంకొక క్రొత్త పద్ధతిని కూడా ప్రవేశపెట్టబోతున్నట్లున్నారు. పై ముగ్గురులో ఎవరినైనావారికి ప్రిన్సిపాల్‌గాను, జవహర్‌భారతియుల్లోని సీనియర్ సభ్యులు ఐదుగురుతోకాని లేదా ముగ్గురుతోకాని ఒక 'వైస్-ప్రిన్సిపాల్స్ కౌన్సిల్'ను ఏర్పరచి కొన్నిబాధ్యతల వికేంద్రీకరణచేయాలని నిర్ణయించుకొన్నారటకూడా.

మంచి నిర్ణయం. విమర్శ కైన నిర్ణయం. ఏమైతేనేం ఈ వేసవిసెలవలై పోయి వచ్చేనంవత్సరం ప్రారంభానికల్లా శ్రీ గోవిందరాజులునాయుడుగారు కాని, లేదా కె. వి. గోపాలస్వామిగారుకాని ప్రిన్సిపాల్‌గా కావలికాలేజి పొందబోతున్నదంటున్నారు. మరి వారు తమ నమ్మకాన్ని తెలిపారో లేదో తెలియదు. ఒకటిమాత్రంనిజమనిపిస్తుంది. ఈ ఒకటి రెండు సంవత్సరాల్లో కాలేజిలో క్రమశిక్షణ, రెక్చరర్లను ఏకధ్యేయంతో, లక్ష్యంతో ఏకత్రాటిపైన నడిపించుకొనే స్థోమత బాగా నన్నగిల్లిందని పలువురి అభిప్రాయం. గట్టివారెవరైనా క్రొత్తగా ప్రిన్సిపాల్‌గావస్తేతప్ప పరిస్థితి మెరుగు కాదేమోనన్నంతగా మొద్దుబారిపోయి వున్నది. వచ్చేనంవత్సరానికైనా నడలిన యీ కట్టుబాట్లు సర్దుకొనగలవని విశ్వసిస్తున్నాం.

## కళ్లలు – కలతలు

"సర్వకళలలా
సర్వవిద్యలలా
సర్వ సంస్కృతులలా
ఒకటిగా వల్లవించాల"ని పిలిచో అళలూ, పిలిచో మధురాశలు కావలి జవహర్ భారతిలో కనపడుతుంటాయి. అక్కడి లెక్చరర్లలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు, జనసంఘిస్టులు, కాంగ్రెసిస్టులు – అంతా వున్నారు. అందరూ కల్సి సహజీవనం నెరవేరుస్తున్నారు. ఈ వైవిధ్యాన్ని వారు ఆహ్వానిస్తారు, ఆకాంక్షిస్తారు, ఆరాధిస్తూ వచ్చారుకూడా.

కాని ఇటీవల యిప్పుడు అక్కడొక దోరణి ప్రబలినట్లున్నది. 'కమ్యూనిస్టు లెక్చరర్లు'; 'కమ్యూనిస్టేతర' లెక్చరర్లు-అనే మాటాలుగాదిలిపోయి కట్లో లాన్ని శేవుకొంటున్నారు అక్కడి స్టాఫ్. ఇన్నాళ్లూ కమ్యూనిస్టులెక్చరర్లని చెప్పబడే వారు కొన్ని కొన్ని కాలేజివ్యవహారాల్లో వ్యముఖపాత్రనే నిర్వహిస్తూవచ్చారు. కొన్ని కొన్ని ప్రత్యేకపదవులలో వుంటూ కొంత ప్రాభవంకలిగినవారైవుండారు ఈ దోరణినవసిగట్టి కలదెల్సుకొన్న కమ్యూనిస్టేతర లెక్చరర్లు ఒక మెజారిటీముఖాగా యేర్పడి ఆ కమ్యూనిస్టులెక్చరర్లకు స్థానచలనం కల్గిస్తున్నారు. కాలేజివ్యవహారాల్లో వారు నిర్వహిస్తూవచ్చినపాత్రను రూపుమాపడానికి వుద్యమించినట్లున్నారు. దీంతో ఒకవిధమైన అనవసరం యేర్పడింది. సిద్ధాంతవిభేదాలున్నా లక్ష్యసాధనలో ఒకవిధమైన ఏకత్వం కనపడుతూవచ్చింది. ఇప్పుడది మృగ్యమవుతున్నదా అనిపిస్తున్నది.

కమ్యూనిస్టేతర లెక్చరర్లు ముకాగట్టి ఆవతలవారిని 'పర్సిక్యూట్' చేసే స్థితికి దిగజారడంవల్ల లెక్చరర్లలో స్పష్టమైన కక్షలు బయలుదేరి కమ్ముకొనిదశకు వరణంచింది. లక్ష్యశుద్ధిలోయి కక్షలశుద్ధి యేర్పడిందా అనిపిస్తున్నది. అన్నిరకాలవారూ అక్కడ వేదికపైది వహజీవనం చేస్తున్నారనడమే కావలి విశ్వోదయకు వొక 'క్వాలిఫికేషన్'. దానిని నిలబెట్టుకొని ప్రకాశింపజేయడమే విశ్వోదయకు అలంకారం!

## ప్రచురించిన పుస్తకాలు అమ్ముడు పోవడంలేదు

లెక్చరర్లు యిచ్చిన విరాళాలతో కావలి విశ్వోదయ నాలుగు మంది ప్రచురణలను తీసుకొచ్చింది. అదునిక ఆంధ్ర మహాకవి శ్రీ చేవూలవల్లి కృష్ణశాస్త్రిగారి కృతులు మూడు; బి. ఎన్. అనసూయాదేవిగారి 'శ్యామవర్ణి' వొకటి, పూర్వపు ప్రిన్సిపాల్‌బోంపేగారి జటిలమైన అంగ్ల గ్రంథమొకటి– యింతవరకు ప్రచురించ కలిగారు. కృష్ణశాస్త్రిగారి కృతులన్ని కలిపి ఇంకో పది సంపుటాల్లో తీసుకొనిరావాలనే సంకల్పంకూడా వున్నది. ఈ రోజుల్లో వొక ప్రయివేటు కాలేజి పుస్తకాలు ప్రచురించి, వొక ప్రచురణ విభాగాన్ని స్థాపించడమనేది వొక విప్లవాత్మకమైన పరిణామమే. ఎట్టనో ఆ గుండెధైర్యం కావలి కాలేజికి యేర్పడింది.

పుస్తకాలు ప్రచురించడనైతే ప్రచురించిందికాని, ఆ ప్రచురించినవి అమ్ముడు కావడంలేదని వాపోతున్నది. వర్సిటెడి 2 వేలా 5 వందల రూపాయలకు మించి పుస్తకాలు అమ్ముడు పోకేదట యిచ్చాళ్లయినా. చిత్తూరు జిల్లాపరిషత్ వారే 800 రూపాయలకు కొన్ని పుస్తకాలు కొన్నారట. తెలుగుదేశంలోని మూడు విశ్వవిద్యాలయాలవారితో సంప్రతించినవులు జరిపితే వారిలో యే వొక్కరినుండీ ప్రోత్సాహమనేది లభించనేలేదట! ఇంతవరకు ఆ పుస్తకాలకు ఆర్డరివ్వని హైస్కూళ్లు, కాలేజీలు బోలెడన్ని వున్నాయట!

ఏమైనా అమ్ముడై వసూలైన ఆ 2 వేలా 5 వందల రూపాయలతో మరికొండు పుస్తకాలు తీసుకొనిరావాలని అలోచిస్తున్నారు. కృష్ణశాస్త్రిగారి చిగతా సంపుటాలేమైనట్లు అని అంధ్రలో అక్కడక్కడా చిగిలివున్న సాహిత్యప్రియులు ఎదురు చూస్తున్నారు. విశ్వోదయ విషాదంమాత్రం యిట్టున్నది!

——

# పంచాంగం

## అశ్వినికార్తె

ఏప్రిల్ 13 శేదిరాత్రి నాలుగోజాము గం. 3-11 మొదలు 27 శేదిరాత్రి గం. 9-13 నిమిషములవరకు అశ్వని కార్తెయుండును. పూర్ణఫలరాశి.

## శ్రీరామనవమి

ఏప్రిల్ 18 శేది శ్రీరామనవమినాడు.

## ముహూర్తం

ఏప్రిల్ 20 శేది పెళ్లిముహూర్తం.

## ఏప్రిల్ తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 15 | శని | పంచమి | ఉ. 9-21 | గం.వ. |
| 16 | ఆది | షష్టి | ఉ. 9-37 | ,, |
| 17 | సోమ | సప్తమి | ఉ. 9-22 | ,, |
| 18 | మంగళ | అష్టమి | ఉ. 8-57 | ,, |
| 19 | బుధ | నవమి | ఉ. 7-25 | ,, |
| | | దశమి | తె. 5-47 | ,, |
| 20 | గురు | ఏకాదశి | రా. 3-46 | ,, |
| 21 | శుక్ర | ద్వాదశి | రా. 1-25 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

——

### తెలుగు ఫిలిం జర్నలిజం రజతోత్సవం

# ప్రహసనంవలె ఎందుకు జరిగినట్టు సభాసన్మానాలు?

## ఘంటసాల కంఠశోష – జడ్జిగారి ప్రసంగం

'ఆంధ్రా ఫిల్ము జర్నలిస్టు అసోసియేషన్, రిజిష్టర్డు మద్రాసు' సంస్థ రజతోత్సవ సందర్భంలో అధ్యక్షస్థానమలంకరించిన మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు కడవట యిచ్చిన తీర్పు 'అణా కల్పర్డు బ్రూట్స్' అని. తుది మొదలైన యీ యుక్తి వైయక్తికరించాడు. 1941 లో స్థాపించబడిన యీ సంఘం 66 నాటికి 25 ఏళ్లు పూర్తిచేసుకుని 67 ఏప్రెల్ 4 న రజతోత్సవం జరుపుకున్నది. ఫిలింరంగంలోని 174 మంది వెటరన్స్‌కు 'స్క్రాల్స్' (అభిమాన పత్రాలో, అభినందన పత్రాలో అర్థంకాదు) సమర్పించింది. అదే రజతోత్సవం. మరో కార్యక్రమంలేదు. 25 ఏళ్ల యీ సంఘం ఏంచేసిందన్న వివరణచేయలేదు.

టి. నగర్, వాణీమహల్‌లో జరిగిన ఈ ఉత్సవం నిజంగా చరిత్రాత్మకమైనదే. సినీ పితామహుడు అని చెప్పదగ్గ శ్రీ సి. పుల్లయ్యగారి తరంనుండి వారి తర్వాతి తరంవారు సి. ఎస్. రావు వరకు; సురభి బాలసరస్వతినుండి రాజసులోచనవరకు ఎందరినో సన్మానించారు. పద్మశ్రీ నాగయ్య, శ్రీ పి. పుల్లయ్యగార్లు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి, అంజలి, గిరిజ, మొదలైన నటీనటులు ఈ సత్కారం ప్రత్యక్షంగా పొందారు. పత్రికలవారంటే సినిమావారికి ఒకప్పుడు ఆదరణవుండేది అది భయంగామారి, ఇప్పుడు అసహ్యంగానూ పరిణమించింది. సినిమా పత్రికలు కావాలి. తమనుగురించి పొగడాలి. కాని పత్రికంవారిని ద్వేషించాలి. అదీ నేటి సినిమాలోకపు తత్వం.

**శార్వరి**

అధ్యక్షత వహించిన న్యాయమూర్తి శ్రీ రెడ్డిగారికి అక్కినేని నాగేశ్వరరావు ఎవరో తెలియదు. రేలంగి అనేమాట ఆయన వినలేదు. గుమ్మడి అంటే వింత. ఆపేర్లు చదివినప్పుడు ప్రేక్షకుల అవిరామ హర్షధ్వానాలు ఎందుకు చేశారో అర్థంకాక, ప్రక్కనున్నవారినడిగి ఆ ఫలానావ్యక్తులెవరో తెలుసుకున్నారు పాపం! కాస్త సినీ ప్రపంచజ్ఞానంవున్న పెద్దమనిషి పుత్సవసభకు అధ్యక్షతవహిస్తే బాగుండేది. బహుశా శ్రీ పి.వి. రాజమన్నార్‌ను గురించి నిర్వాహకులు మరచిపోయివుంటారు! ఈ అధ్యక్షులవారు చిన్నపుడు హరిశ్చంద్ర నాటకం, చంద్రమతి నాటకం చూచి కన్నీరు కార్చారట. సినిమాలు సీరియస్‌గా వుండకూడదని కామిక్‌గా వుండాలనీ, జనాన్ని నవ్వించాలని సినీ ప్రయోజనాన్నిగూర్చి వీరు వుపదించారు! రజతోత్సవసంఘ నిర్వాహకులు ఈయన్ని అధ్యక్షుడుగా వరించడం పొరపాటేమరి.

వచ్చిన వారందరికీ చదివింపులు అయినాక శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారిని ప్రసంగించమని కోరారు. కోరినవారు (ఆయన రజతోత్సవసంఘ అధ్యక్షుడు, అష్టా కార్యదర్శి) శ్రీ నాగేశ్వరరావుగారికి ఒకదండవేయాలన్న మర్యాదకూడాకోల్పోయారు. తనమెడలో దండ చేతిలోకిరాగానే ఆయన శరీరాన్ని ఆయనే మరచిపోయివుంటారు. తానుగా ప్రసంగించమనికోరి, ఒక్కదండకు కక్కుర్తిపడడం శోచనీయం.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు యిలా ప్రసంగించారు– "ఇందరు పెద్దలతోకలపి నన్ను సన్మానించడం నాకు అర్థంకాలేదు. నేను చిన్నవాణ్ణి, ఏ ప్రమాణాలతో వెటరన్స్ ఎన్నిక జరిగిందో తెలియదు. పెద్దలు వెనకవుండగా నేను ముందుకు రావడం సిగ్గుగా వున్నది.

"నా 23 ఏళ్ల సినిమా జీవితంలో పత్రికల విమర్శనలను చూచుకొని నన్ను నేను సరిదిద్దుకున్నాను. నాకు విమర్శలంటే యిష్టం. జర్నలిస్టులు నావారు. వారు నాకు ఆత్మీయులు. కళాకారుడు నటుడుగానీ, నటిగానీ, డైరెక్టరుగానీ, ఈ రంగంలోని అందరూ కళాకారులే– వారు పైకిరావాలంటే వారిలోని లోపాలు ఎత్తి చెప్పగలది పత్రికలే. అందుకే విమర్శలను గీటురాయిగా తీసుకొని ముందంజ వేయాలి. నేను అదేపని చేశాను. నన్ను విమర్శించారు. వారి విమర్శను నేను గర్వంగా తీసుకున్నాను. కళాకారుని ప్రగతికి దోహదం చేసేది పత్రికారచన. విమర్శ."

పద్మశ్రీ నాగయ్యగారు 35 ఏళ్ల క్రితం పత్రికలవారు తనను ఉత్తమనటుడుగా సన్మానించి ఉత్తమాభిరుచిని కలిగించి తన అభివృద్ధికి దోహదం చేసినందుకు కృతజ్ఞతచెప్పి, పత్రికల బాధ్యతలను గుర్తుచేశారు

శ్రీ సి. ఎస్. రావు తన తండ్రిగారైన శ్రీ సి. పుల్లయ్యగారి పక్షాన కృతజ్ఞత తెలియజేశారు.

35 ఏళ్ల క్రితం చిన్న పిల్లలతో శ్రీ పుల్లయ్యగారు చిత్రం తీసి రవీంద్రనాథ్ ఠాగూర్ మెప్పుపొంది, మా భారతీయుడు ఇలాంటి చక్కనిచిత్రం నిర్మించాడు అని ప్రశంసలుపొందారనిఅనాటినుండి-ఈనాడు విడుదలైన భువనైక సుందరికథ వరకు శ్రీ సి. పుల్లయ్యగారు లక్ష్యశుద్ధితో చిత్రాలు నిర్మిస్తున్నారని అన్నారు.

శ్రీ సి. ఎస్. రావు విమర్శలకు మహోన్నత స్థానంయిచ్చారు. సృజనాత్మకశక్తి స్త్రీ శక్తి అనీ, విమర్శనాశక్తి పురుష శక్తి అనీ; స్త్రీ పురుషుని అలంబనలేనిదే రాణించనట్లు సృజనాత్మకశక్తి ఎంతవున్నా విమర్శన లేనిదే రాణింపుకురాదనీ అన్నారు.

ఆ పైన అరుద్రగారు రంధ్రాన్వేషణ ప్రారంభించారు. ఇంతచేశారు వెటరన్ అనేమాటకు తెలుగుమాట చెప్పలేదు ఎవరూ అన్నారు. "అతడనేక యుద్ధములనరితేరిన వృద్ధమూర్తి" అంటే వెటరన్, లేదా ఏమిటిపెద్ద అరిందాలా చెప్పొచ్చావు అన్నదాంట్లోని 'అరిందా' వెటరన్ అని కాపీకొట్టలేకపోయారు అరుద్ర! తనకు భాషాభిమానం ఎక్కువనో, లేదా తాను గొప్ప విమర్శకుడననో చెప్పాలనీ, నిరూపించుకోవాలనీ అవస్థపడ్డట్టున్నారుగానీ, ఎవరూ మెచ్చలేదు ఆయన గారడీలను. అమాట చెప్పడంకోసం ముందుకురానవసరంలేదు అరుద్రగారు. పెద్ద అరిందాలాచెప్పదలచిన ప్రయోజనం లేకపోయిందిపాపం!

### ఘంటసాల కంఠశోష

అనుచితంగాను, అసభ్యంగాను ప్రసంగానికి పూనుకొని అటు నిర్వాహకులను, ఇటు అహూతులను శ్రోతలను జడ్జిగారిచేత 'బ్రూట్స్' అనిపించినవ్యక్తి ఈ ఘంటసాల వెంకటేశ్వరరావు. ఈయన 22 ఏళ్లుగా మద్రాసు వీధుల్లో తిరుగుతున్నాడట. సినిమాలలో వున్నాడట. ఎవరూ కాదనరు! అయితే సభ్యత, సభామర్యాద, ఉచితానుచితవర్తన తెలియని పెద్దమనిషి యీయన. ఈయన ప్రసంగించడానికి అనుమతియిచ్చిన నిర్వాహకులది తప్పు.

ఒకానొక పత్రికా సంపాదకుడు తన పత్రికలో ఒక చిత్రం 'చెత్త' అన్నాడట. దానికి సంగీతం నిర్వహించినవ్యక్తి ఖూనీ చేశాడనిఅన్నాడట అదిఅప్రస్తుతప్రసంగం. ఆ పత్రికారచయిత, నిర్మాతలకు అవలానా సంగీతదర్శకుని తీసుకోవద్దని ఉత్తరాలు వ్రాశారట. ఒకపత్రిక వ్రాసినంతమాత్రాన తనను ఏ నిర్మాత తీసుకోడని భయం యెందుకు! తనను పొగుడుతూ రాసిన పత్రికలన్నిటినీ తాను గుర్తించాడా, గౌరవించాడా, పోషించాడా! ఒక పత్రిక తన ధోరణిలో వ్రాస్తుంటే. యిష్టంలేకుంటే చదవకు! విభేదాలుండే ఆ పత్రికా రచయితను కలిసి, అభిప్రాయభేదాలు తొలగించుకొని తన కష్టసుఖాలు అతనితో చెప్పుకోవాలి. అతని కష్టసుఖాలు తాను వినాలి. పరిష్కరించుకోవాలి. తమ కష్టసుఖాలుమాత్రం పత్రికంవారు గమనించాలి, వారిని తాము ద్వేషించాలి! ఏం న్యాయం?

అయినా వ్యక్తిగత విషయాలు, స్టేజిమీద వాపోవలసిన అవసరంలేదు. మారు పత్రికలను, పత్రికారచయితలను ఆదరించి పోషిస్తున్నామంటె అందమున్నది. అది లేదు. నెల్లూరు ఫిలిం క్రిటిక్స్‌వారి నాటక పోటీల సందర్భంలోను ఘంటసాలవారు ఇలాగే అన్నారు. అది వారికి ఏమాత్రం ఆరోగ్యకరం కాదని మనవిచేస్తున్నాం.

అష్టా చిన్నదైనా, ఇందరు వెటరన్స్‌ను ఒకే వేదికమీద సమావేశపరచి పెద్దగా సన్మానించడం ముందుముందు చరిత్రలో నిలుస్తుందని, ఇది మరోమహత్తర కృషికి నాంది కాగలదని శ్రీ పేకేటి శివరాం అన్నాడు.

ఈ సందర్భంలో వెలువరించిన రజతోత్సవ సంచిక చూడముచ్చటగావున్నది. అందులో శ్రీ నాగేశ్వరరావు, నాగయ్య, ఆమంచర్ల శేషగిరిరావు, రేలంగి, మిక్కిలినేని మొదలైన వారి రచనలు పసందుగా వున్నాయి. తెలుగు సినిమా పరిశ్రమ సింహావలోకనం వ్యాసంబాగుంది. తెలుగు ఫిల్ము జర్నలిజం పరిణామదశల గురించిన ప్రసంగవ్యాసం సంపూర్ణం కాకపోయినా ఫరవాలేదు. కొందరు ప్రముఖులగురించి యిందులో ప్రస్తావనలేదు. కొన్నిపత్రికల విషయమూలేదు. ఇలాటి వ్రాతలు నిష్పక్షపాతంగా వుండడం అవసరంమరి. వార పత్రికల ఫిలిం రచనలో ఒకపుట వ్యాసంలో బొమ్మకంటి సుబ్బారావు స్వోత్కర్ష ఎక్కువగా వున్నదేగాని సమగ్రతలేదు.

——

# సంక్షిప్తవార్తలు

### నందన్ ఫిలిమ్స్‌వారి 'సాక్షి' ప్రయోగం

ప్రముఖ చిత్రకారుడు బాపు, రచయిత ముళ్లపూడి వెంకటరమణ కలిసి తీస్తున్న చిత్రం 'సాక్షి' ఒక కొత్త ప్రయోగం. ఔత్సాహికులైన వివిధ సినీరంగ ప్రముఖులు ఇటీవలనే తూర్పు గోదావరిజిల్లా పులిదిండి కుగ్రామంలో 20 రోజులపాటు షూటింగు పూర్తిచేసుకొచ్చారు. మొత్తం ఔట్‌డోర్‌లోనే షూట్ చేశారు. కొబ్బరితోటలు, పల్లెవీధులు, అసలు సినలు పల్లెటూరిజనాలే, ఊళ్ళకట్టు వేణుగోపాలదేవుని ఆలయం. అంతా కలిసి నూరుమంది షూటింగులో పనిచేశారు.

అందమైన అమ్మాయిల బొమ్మలువేసే బాపు ఈ చిత్రానికి దర్శకుడు. శ్రీ రమణ రచయిత. నటవర్గం: కృష్ణ, విజయనిర్మల, విజయలలిత, జగ్గారావు, రామన్నపంతులు, రాజబాబు, శివరామకృష్ణయ్య, బొడ్డపాటి, కె. వి. చలపతిరావు. కొత్త ముఖాలు: అల్లు వెంకటేశ్వర్లు, ఆర్. రంగారావు, భాస్కర్, ఆనంద మోహన్, కనకదుర్గ, భావరాజు సీతారాముడు.

### భువనసుందరి కథ

శ్రీ తోట సుబ్బారావు నిర్మించిన భువనసుందరి కథ ఇటీవల ప్రివ్యూ చూపించారు. పత్రికలలో తన చిత్రాలకు ప్రకటనలిచ్చి తర్వాత మరచిపోయే శ్రీ తోట సుబ్బారావు (శ్రీ దేవ్రపాటర్సన్సు) గారి చిత్రంపై విమర్శవ్రాయడం, అనవసరం.

——

# బి. ఎన్. రెడ్డితో పదినిమిషాలు

ఇటీవల మద్రాసులో బి. యన్. రెడ్డిగారిని 'వాహిని' ఆఫీసు వెనుక కుటీరంలో కలిసాను. రంగులరాట్నం తర్వాత వారిలో వొక విధమైన కొత్త 'ఆత్మవిశ్వాసం', వొక సంతృప్తి, వొక వుత్సాహం పురకలు వేస్తున్నట్లుండినది. నేను వెళ్ళిన సమయానికి వారు సరిగ్గా యేదో సినీ రచనా నిమగ్నులై వున్నారు. ఆత్మీయమైన పసివాడని చిరునవ్వుతో ఆహ్వానించారు.

తాను త్వరలో తీయనున్న చిత్రానికి స్థూలమైన 'స్క్రీన్‌ప్లే'రచనలోనిమగ్నమైవున్నానన్నారు. 'ఏమిటాచిత్రం' అని కుతూహలం కొద్దీ అడిగాను. కృష్ణ దేవ రాయలుగారి కాలంలో వొక 'Spy girl' గూఢచారిణినిగూర్చినకథఅది. నేడుజేమ్సు బాండు బ్రాండు గూఢచారి చిత్రాలపై జనం వేలంవెర్రిగా కనపరుస్తున్న వ్యామోహానికి నేనూ తల వొగ్గవల్సివచ్చింది–అని ఛలోక్తిగా అన్నారు. అయితే మన సొంతం అనేదానిపై ఆధారం చేసుకొని యీ చిత్ర నిర్మాణానికి దిగే సాహసం చేస్తున్నాను. స్వర్గీయ అడివి బాపిరాజుగారు వ్రాసిన 'వనుబాలుడు' అనే కథే దీనికిమూలం. కృష్ణదేవరాయలుగారి కాలంలో గూఢచారిణుల పాత్రనుగూర్చి కొంత పరిశోధన చేయాలి. ఇద్దరు చరిత్ర అధ్యాపకులను యీ విషయమై సమాచారం అందజేయవల్సిందని అభ్యర్థించి వున్నాను– అన్నారు బి. యన్.

అంటే–మల్లీ 'మల్లీశ్వరి' కథా కాలానికి కొనిపోతున్నారన్నమాట. అన్నాను. 'మల్లీశ్వరి' పుట్టుకనుగూర్చి వొక కొత్త విషయం చెప్పారు. బుచ్చిబాబుగారు వ్రాసిన

—కొరవ 10 వ పేజీలో


**జమీన్‌రైతు**

సంవత్సరం చందా ... రు. 12–00
6 మాసములకు ,, 7–00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.



నమ్మకానికి
నాగరికతకు
★
గుండాల
వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు – నెల్లూరు.


### నెల్లూరు సబ్ కోర్టులో

E.P. 199 of 66. Scs 290 of 65.
కె. చంద్రశేఖర రెడ్డి —వాది-
డి. యశోదమ్మ —ప్రతివాది.

ఈ దిగువ కనుపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టువద్ద 19-6-67 తేదిన బహిరంగ యాలము వేయబడును.

నెల్లూరు రి. డి. యిలాకా ఇందుకూరు పేట స. రి. లో చేరిన కొమిరిక గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవముగల పట్టా నెం. 113 రు, సర్వే నెం. 60–B రు, య 1–66 సెంట్లు, 645 మీటర్లు.

డిక్రీహోల్డరుకిమ్మతు రూ. 2000/-
అమీనా కిమ్మతు రూ. 5000/-

షరా:- ఈ ఆస్తిమీద ప్రతివాది చేసియుండు విక్రయములు నామకార్థమని కోర్టు నిర్ణయించియున్నారు.

—యం. మల్లికార్జునరావు,
వాది అడ్వకేటు.

### వెంకటగిరి డి॥ ము॥ కోర్టులో

I. A. 31 of 67. O. S. 111 of 66.
కంకణాలపాటి సుబ్బరామయ్య
—పిటిషనరు-(వాది.)
వైవారపు రామయ్య వగైరాలు
—రెస్పాండెంట్లు-(ప్రతివాద్లు.)

నోటీసు :-

ఈ నెంబరున పిటిషనరు (వాది) 30–1–67 తేదిన తోసివెయ్యబడియున్న దావాను మరల వయిలులోనికి తీసుకొనవలసినదిగా కోరుచూ, పిటిషన్ దాఖలు చేసియున్నందువల్ల అందులకుగాను మీకేమయినా ఆక్షేపణలున్న 22–4–67 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలసినది. లేకున్న మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

—వి. వీరాస్వామినాయుడు.
పిటిషనరు అడ్వకేటు.

### మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

Sc. No. 48 of 1966.
వాగిచర్ల వెంకటసుబ్బయ్య —వాది.
దొడ్కా కొండయ్య } —ప్రతివాది.
పురక్ బుడ్డయ్య }

ఈ నెంబరు వాదిః నిపు ప్రోనోటుపై బాకి వుండి రూ. 55–96 లకు దావాచేసి, సమనులు నీకు పంపగా జారీకానందున 31–5–67 తేది పగలు 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల వాదిని విచారించి డిక్రీచాబడును.

—ఎం. వి. సీతారామయ్య, అడ్వకేటు.


పసిరికలు –
– కామెర్లు
భయపడవలసిలేదు
•
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకుల పేట—నెల్లూరు

# కావలి కబుర్లు

(5 వ పేజీ కొరవ)

రెంట్ అలవెన్సులు, డి. ఏ. వగైరాల్లో వాటాసొమ్ము ఎక్కువగా తీతాలు రావచ్చునని సంతోష పడ్తున్నారు. మున్సిపాల్టీ అయింది గనుక; డాక్టర్లు, లాయర్లు కెక్చరర్లు వగైరాలు తమనుండి యిబ్బడిగా వృత్తి పన్నులు గుంజుతారని అందుతున్నారు. ఇక తమ ఇళ్లకానాలకు, షావుకు, బజారులకు, బిల్డులకు, తియే బర్లకు యెక్కువ పన్నులే పడతాయని మధ్యతరగతి జనం భీతి చెందుతున్నారు. పోసి పన్నులెక్కువ గట్టినా పనులు జరుగుతాయిలే, టౌనకు మరిన్ని సౌకర్యాలు కలుగుతాయిలే అనే ఆశతో నంతృప్తి పడ్తున్నారు.

ఏ మైనా పౌరబిమాత్రం నిజం. ప్రస్తుతం తిల్లాలోని అనేకానేక మేజర్ పంచాయతీల ఆదాయం కన్నా కావలి వంటి పెద్ద పంచాయతీకి వనూలు అవుతున్న ఆదాయం అట్టడుగునే వుంటున్నది. అంటే ఇక్కడ ఆ నాదిగా వుంటున్న పన్నుస్థాయి చాలాతక్కువగా వుంటున్నదనేది నిర్వివాదాంశం. ఈ 'పన్నులస్థాయి' యి కమీద పెరిగి తీరవల్సి వుంటుంది.

కొత్త మున్సిపల్ కమీషనర్‌గారు దీన్ని గమనించి యివ్వబోతున్న పన్నులను అమాంతంగా అయిదింతలు పదింతలు పెంచి వ్యతిరేకతను కొని తెచ్చుకోకుండా క్రమక్రమంగా పెంచి, క్రమంగా పనులు జరిపిస్తూ, క్రమాభివృద్ధికి సోపానాలు నిర్మించగలరని విశ్వసిస్తున్నాం. ముందుగా ఎర్రమట్టి దుమ్ము కొట్టుకొని వున్న రోడ్లను తారురోడ్లుచేసి కాస్తపరిశుభ్రమైన గాలిపీల్చే అవకాశాన్ని కావలి పౌరులకు కల్గించగలరని భావిస్తున్నాం.

కావలి అభిమాని అయిన శ్రీ చెంచు రామానాయుడుగారు యివ్వబోతున్న మున్సిపల్ మంత్రి గనుక -కొత్తగా యేర్పడిన కావలి మున్సిపాల్టికి కొన్ని మంచి పథకాలైనా మంజూరు చేయగలరనేఆశ కావలి వాళ్లలో లేకపోలేదు.

### రైళ్లు ఆగడంలేదు

ఏప్రిల్ 1 తేది శనివారం; కావలి మున్సిపాల్టికావడం; కావలిలో రైళ్లుఆగకుండావెళ్లడం అంతా ఒకేసారిజరిగింది. అంతకుముందు ఎప్పుడూ ఆగుతూవచ్చిన 'నర్కార్ ఎక్స్‌ప్రెస్'కూడా ఈ ఏప్రిల్ 1 తేదినుంచి కావలిలో ఆగడంలేదు. హైద్రాబాదు ఎక్స్‌ప్రెస్ నరే అంతకు ముందూ ఆగడంలేదు, ఇప్పుడూ ఆగడంలేదనుకోండి. కావలి పట్టణప్రాధాన్యం రోజురోజుకు పెరుగుతున్నదని, అది రైల్వే బోర్డువారిదృష్టికి యెక్కకపోవడం కావలి పౌరులకు 'అపెండింగ్'గా వున్నది. అందునా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా 'సౌత్ సెంట్రల్ రైల్వే' అవతరించిన తర్వాతకూడా యిట్టాజరగడం మరీ దారుణంగా వుందని కావలి జనాభిప్రాయంగా వున్నది.

హేతువాదానికి ఎక్కడా నిలవకుండా అశ్చర్యంగా కనపడుతున్న అంశమేమిటంటే వెయ్యిమైళ్ళు, ఇంకా అంతకంటే యిక్కువదూరంపోయే హౌరాఎక్స్‌ప్రెస్, ఢిల్లీ జనతాఎక్స్‌ప్రెస్‌లు కావలిలో ఆగుతున్నాయికాని కోకిస్కా 400 మైళ్ళకు మించి ప్రయాణంలేని ఈ నర్కార్‌ఎక్స్‌ప్రెస్, హైద్రాబాద్‌ఎక్స్‌ప్రెస్‌లు కావలిలో ఆగకపోవడం ఇది విడ్డూరంగావుంది. ఇది కావలిలో ఆగేటట్లుచేయడానికి ఒక పద్ధతం లేవడీయాల్నా? లేక నిరాహార దీక్షచేసి కావలి రైల్వేవాల్టాలమీద తూర్పో వాల్నా? అని జనం అలోచిస్తున్నారు.



## అమెరికాపెళ్లిన కావలి కాలేజీయుడు

ఇన్నాళ్లూ కావలి కాలేజి 'జవ్వార్ కారతి' లో 'స్టూడెంట్ పర్సనల్ సర్వీసెస్' డైరెక్టరుగా అక్కడి చరిత్ర అధ్యాపకులు, కామేడ్ వి. రామకృష్ణమాదార్యులు వుంటూవచ్చారు. కావలి కాలేజి పిచ్చిగాని యీ స్టూడెంటు పర్సనల్ సర్వీసెస్ ఏమిటి- అని అనుకొంటూ వచ్చాం మనం ఇన్నాళ్లూ. ఇప్పుడు మనదేశంలోని కాలేజిల్లో నంగతుంది, అమెరికాలోని కాలేజి విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అక్కడివారు ఏ విధంగా తీరుస్తున్నది పరిశీలించేదానికిగానుఇండియాలోని 'అమెరికన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్' వారు, 12 మందితో కూడిన భారతీయకళాశాలల అధ్యాపకుల బృందాన్ని ఎన్నిక చేశారు. ఆ బృందంలో నభ్యుడుగా శ్రీ రామకృష్ణమాదార్యులు ఎన్నికయ్యారు.

శ్రీ రామకృష్ణమాదార్యులు గతంలో అమెరికన్ విద్యానంస్థవారు ఇండియాలో నిర్వహించిన నదస్సులో పాల్గొన్నారు కూడా. అత్యంత వుత్సాహవంతుడైన అధ్యాపకుడుగా జవ్వార్‌భారతిలో పేరు పొందాడు. మొన్న మార్చి మాసాంతంలో శ్రీ రామకృష్ణ ఆ బృందంలో కలిసి 29 తేదిన న్యూఢిల్లీ నుండి అమెరికాకు బయలుదేరి వెళ్ళారు. రెండునెలలపాటు అమెరికా విద్యానంస్థల్లో పర్యటిస్తారు, పరిశీలిస్తారు.

కావలి ఒళ్వోదయ రెక్టార్ శ్రీ దొడ్డ రామచంద్రారెడ్డి, అధ్యాపకులు, బంధుమిత్రులు కల్సి 28 తేదిన మద్రాసు మీనంబాకం విమానాశ్రయంలో శ్రీ రామకృష్ణకు హార్దిక వీడ్కోలు యిచ్చారు. మేటి చలనచిత్ర దర్శకులు, విళ్వోదయ నలహానంఘనభ్యులు అయిన శ్రీ వి. ఎన్. రెడ్డిగారు తన నృగృహంలో యీ కావలి బృందంవారికి అల్పాహార విందుకూడా చేసి సత్కరించారు. -మా. వి.

అంతదూరంపోకుండా ముందు కొంతి రుతంగానే సాధించుకొందామనే తలంపుతో కావలి రైల్వేప్రయాణీకులసంఘం ఒకటి డాక్టరు సి. శంకరశాస్త్రి అధ్యక్షతన, శ్రీ పెంచెల వెంకటేశ్వర్లు కార్యదర్శిత్వాన శ్రీ ఎన్. వి. రమణయ్య దాకిరితో అవతరించింది. సికింద్రాబాద్ రైల్వే బోర్డుపద్దకు దెవ్యుటేషన్‌ను కొనితీసుకొనిపోవాలని నిర్ణయించుకున్నారు. మొన్న మున్సిపల్ మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారు కావలికి వచ్చినపుడు ఈ రైల్వేప్రయాణీకులసంఘం తరపున వారికి విజ్ఞప్తికూడా సమర్పించుకొన్నారు.

### దుమ్ములో చుట్టుతిరిగి వస్తున్న బస్సులు

కావలినుంచి నెల్లూరుకు రావాలనుకున్న బస్సు ప్రయాణీకులకు యీ ఏప్రిల్ మొదటివారం నుంచి అర్ధగంట అలస్యం అవుతున్నది. కారణం దిన్నదే! కావలి-నెల్లూరు మధ్యన, సాక్షాత్తు గ్రాండు ట్రంకురోడ్డుమీద, గుండవరం ప్రాంతాన కొక తూము వున్నట్టుండి కూలిపోయింది దాని దుంపతెగా! అనవరపు తూము కూలిన కారణంగా బస్సులు, లారీలన్ని అ మామూలు రోడ్డున ప్రయాణం చేయడానికి వీల్లేకుండా అల్లారు, సింగపేటకు మీదుగా ఇరుకు-గతుకుల రోడ్డమీదుగా ఎర్రమట్టి దుమ్ములో స్నానమాడి మట్టు తిరిగి రావల్సివస్తున్నది. ఇందుమూలంగా ప్రయాణం అర్ధగంట అలస్యం అవుతున్నది.

ఆ తూము – ఖిల్లిగాడికి పింపాయ్యే కాలం వచ్చిందో కాని ఈ మధ్యనే రెండు సార్లు నిర్మించ బడడం, రెండు సార్లు కూలడం జరిగిందట. (కంట్రాక్టర్లకు, ఇంజనీర్లకు చేతినిండా పనతగిలి బ్రతకాలిగదా!) ఇప్పుడు మళ్ళీ కూలిన యీ తూము-ఖిల్లిని వునర్మించే దెప్పుడు? బస్సులు మళ్ళీ మామూలు రూటున మామూలుగా నడిచే దెప్పుడు?

—మా. వి.

—

## జిల్లేళ్లమూడి అమ్మ

( 4 వ పేజీ కొరవ )

అనిపిస్తుంది, 'అది సహజము' అంటారు. బ్రతుకులో వైకల్యము 'కొంత మనవల్లా కొంత అశక్తివల్లా జరుగుతోంది అనుకోడము వల్లనే; పూర్తిగా అశక్తివల్లనే అనుకున్నా, పూర్తిగా మనవల్లనే అనుకున్నా వైకల్యము వుండదు, వైకల్యము లేక పోవడమే కైవల్యము' అంటారు అమ్మ.

'అనుకున్నది జరగదు, కనుకున్నది తప్పదు' కనుక సుఖదుఃఖాలన్నవి ఏవి నమకూడినా, ఇవి నావంతుకు వచ్చినట్టివి అని ఉద్విక్తరహితంగా హాయిగా అనుభవించమంటారు. జగత్తులో అనుభవం అన్నది ఎలాగూ తప్పదు, అయినా 'నవ్వుతూ అనుభవించేవాడి దగ్గరకు వీడుస్తూ అనుభవించేవాడు నలహాకు వస్తాడు' అంటారు.

అయితే మమ్మల్ని 'ఏ సాధన చెయ్యమంటారూ?' అని అడిగితే 'నీవు చెయ్యగలిగినదే కదా సాధనా? వారూ వీరూ నిర్ణయించినది సాధన కాదుగదా? కనకనీకు నచ్చినది వీదిదేసినానరే, అంతటావుండే ఆ శక్తికి ఒరటి దారిఅంటూ వీము న్నదీ? తోచినదేదో చెయ్యి తోపించేది వాడేగా?' అంటారు. చేయించేది అశ్రే అయితే హాయిగా గోళ్లుగిల్లుకుంటూ తూర్పో వచ్చునే? అంటే–'వీదీ, అదేనా చేసిచూడు అద్దైనా సి చేతిలో వున్నదేమో సోదాచేసి చూడు' అంటారు.

మీ సాధన వీమిటీఅంటే 'వీమిలేదు. వీదివస్తే దాన్నిహాయిగా అనుభవించటమే' నంటారు. అమ్మను చూడడానికి అనుదినమూ జనమువస్తారు జిల్లేళ్లమూడికి. పూలతో,కుంకుమతో,మరమరాలతో,అటుకులతో, అరటులతో, బిన్కత్తులతో, కొబ్బరి దివ్వలతో అమె పాదాలకు పూజచేస్తారు తీర్థప్రసాదాలు తినుకువెళ్లుతారు. ''పూజ చేస్తున్నారంటే నాకని చేస్తున్నారా? వాళ్ల ఇష్టదైవానికి చేస్తున్నారు.''అంటారుఅమ్మ. చూడవచ్చిన వారినందరినీ 'భోంచేసి వెళ్లండి నాయనా' అంటారు. చేయవనే వున్న అన్నపూర్ణభవనంలో వ్యాసదభావనతో భోజనముదేసి వెళ్లుతారు జనము. ఇంతమందికి ఎలాగ ఏర్పాటుచేస్తున్నారూ అని అడిగినవారికి ''దేసేదేమున్నదీ, ఎవడికున్నన్నం వాడుతిని వెళ్లుతున్నాడు, అది ఇక్కడలేనివాడు ఇక్కడికిరాడు, వచ్చినా భోజనానికి బాధ్యుడు, కూర్చున్నా తిన లేడు'' అన్నారట అమ్మ.

ఎన్నోప్రశ్నలు అమ్మను అడగాలని వచ్చినవారు దగ్గరకూర్చున్నతర్వాత 'వీమీ లేవ'నడమూ, ప్రశ్నలుఅడిగిన వండితులు అమెకు సాష్టాంగము చేసి వెళ్లడమూ మామూలే. శరీరారోగ్యమునుగురించి, ఉద్యోగాలు, పరీక్షలగురించి అడిగిన వారికి అమ్మ 'అవేవీ నాకు తెలియదు నాయనా, తెలిస్తే హాస్పిటల్సలేకుండా చెయ్యనా?' అంటారు. అయినా 'అమ్మను చూచినతర్వాత నాకు కడుపులోని ఒణుకు పోయిందని ఒక మొహతాదూ, వంకానం కలిగిందని ఒక న్యాకలుచేస్తారూ, అమ్మా యికి పెండ్లికుదిరిందని ఒకగృహిణీ అనందము విందూనేవుంటాము.

'పరిమితమైన మమకారము మానవ క్యాన్ని, సర్వత్రావున్న మమకారము మాధవత్వాన్ని గుర్తింపజేస్తుంద'ంటారు అమ్మ. మానవత్వము పరిమితివల్లా, మాధవత్వము అనంతత్వమువల్లా నిడుపించడిము హేతువాదులకు హాయిగా వుంటుంది. అమ్మ అందరికీ మంచిగానే వుంటారు. తనను అవమానమూ, హింసా పెట్టినవారియెడ, పెట్టనెందినవారియెడ, తానే జిల్లేళ్లమూడిఅమ్మను అంటా ప్రవర్తనచేస్తూ (చందాలుతూడా అవ్యాయముగా వసూలుచేస్తూ) న్నవారియెడా అమె చూపేది మాతృత్వమే. వారిముందు ఎవరిని విమర్శించినా మనలోలేని మంచితనం వారిలోచూపిస్తారు అమ్మ.

భగవంతుడువేరూ, జగత్తువేరూ అనరు అమ్మ. 'జగత్తే తల్లి. అమ్మ అంతులేనిది. (ఎవరికీ ఎటువంటి) అడ్డులేనిదీ, (మనమెరిగినదానికంతటికీ) ఆధారమైనదీ' అంటారు. కాత్వికులు నేతి నేతి అని ఖండభావన (Negative Concept) లో చెప్పే నత్యాన్ని అమ్మ 'అస్తినూ, పి ఒక్కటిమాత్రమేకాదు' అని ధనభావనలో (Positive concept) చెప్తారు. అమ్మ అన్న కారణజన్మ. మహోపురుషుల దర్శనము శుభప్రదము.

—

## గూడూరువార్తలు

(5 వ పేజీకొరవ)

వుందటు. అది కడ్డేదెప్పుడు? ఫోన్ వున రుద్ధరింపబడే దెప్పుడు గూడూరు స్టేషన్ మాస్టర్ గణపతిగారూ?

అట్టనే గూడూరు రైల్వేపోలిస్ ఫోన్ నెంబరు 29 కి కూడా ఇదే గతి పట్టిందట! అంత బాగా మేలుకొనివున్నారన్నమాట రైల్వే పోలిస్‌వారు! ఇదీ మనదేశం!

### పన్నుల వసూలు

గూడూరు మునిసిపాలిటీలో 1967 మార్చినాటికి బకాయివున్న రూ 1,75,000 లలోను, ప్రస్తుత రావలసిన రూ. 2,23,000 లలోను 97 శాతం మార్చి ఆఖరుకు వసూలైనవి. 1951 లో గూడూరు మునిసిపాలిటీ అయినప్పటినుండి వన్నులవనూళ్ళు ఇంతయెక్కువగా జరిగిందిలేదు.

ఇంత కృషిచేసిన స్పెషల్ఆఫీసరు శ్రీ ఎ. సుందరరాజా, వారి సిబ్బంది అభినందనీయులు.

### కాస్మాపాలిటన్ క్లబ్బు

కాస్మాపాలిటన్‌క్లబ్బు 16 వ వార్షికోత్సవం 8 తేది క్లబ్బు స్వాతభవనంలో శ్రీ డి. ఎన్. రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ వి. కళ్యాణయ్య. కోశాధికారి శ్రీ దొడ్డ కాన్యకరెడ్డిగారిలు తమ తమ నివేదికలను సమర్పించారు

నూత్నసంవత్సరానికి శ్రీ డి. ఎన్. రెడ్డి అధ్యక్షులుగ, శ్రీ కళ్యాణయ్య కార్యదర్శిగ, శ్రీ కాన్యకరెడ్డి కోశాధికారిగ; శ్రీయుతులు డాక్టరు వి. కృష్ణస్వామి, ఇ. ఎన్. రెడ్డి, వై. బంగారురెడ్డి, ఎన్. రామకోటీశ్వరరావు, అల్లూరు అదిశేషారెడ్డి గారలు సభ్యులుగా ఎన్నుకోబడినారు. రాత్రి విందు జరిగింది.

### వ్యాపారుల సంఘం

గూడూరు మర్చంట్స్ అసోసియేషన్ (రిజిస్టర్డు) ద్వితీయ వార్షికోత్సవం 6 తేది శ్రీ కొక్కం వెంకటరమణయ్యశెట్టి అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ పెద్దిశెట్టి సత్యనారాయణయ్య మాట్లాడుతూ, సంఘం ప్రస్తుతం 42 మంది సభ్యులతోమాత్రం వున్నదని, కొత్తసభ్యులను చేర్చుకొనుటద్వారా దీనిని బస్తీతవరదాలని విజ్ఞప్తిచేశారు. శ్రీ కంద నూరు సిద్ధయ్య సంఘాభి తన జరిగి అద్దిశేషుడ యిచ్చినందుకు కృతజ్ఞతా ములు తెల్పారు.

నూత్నకార్యవర్గం: శ్రీ పేపేటి వెంకట రమణయ్య-అధ్యక్షుడు; శ్రీ లోగనాథుల వెంకటసుబ్బయ్య – ఉపాధ్యక్షుడు; శ్రీ ఇందుకూరు జనార్దనరెడ్డి-కార్యదర్శి; శ్రీ షేక్ సాబ్జాసాహెబు – సంయుక్తకార్యదర్శి; శ్రీ వల్లంకొండ వెంకటసుబ్బయ్య శ్రేష్టి-కోశాధికారి; శ్రీయుతులు వి. సుబ్బరాయులుశెట్టి, కలగట్ల దశయ్య, కొన్నా కాలయ్య, కందమూరు సిద్ధయ్య, మహమ్మద్‌రఫీ, కామిశెట్టి సుబ్రహ్మణ్యం, సిహెచ్. రామమూర్తి, కొల్లేటి సుబ్బరాయులు, పురిణి సుబ్రహ్మణ్యం, పెద్దిశెట్టి సత్యనారాయణయ్య, జిల్లా రామస్వామి, కోటిలింగాలశేషయ్య, వరిదిరెడ్డి రమణారెడ్డి-సభ్యులు.

శేసిబిందుతో కార్యక్రమం ముగిసింది.

### టెన్నిస్ ఆట

పి. ఆర్. క్లబ్ కోర్టులో 3 తేది ప్రముఖ ఆంధ్ర టెన్నిస్ క్రీడాకారులు శ్రీయుతులు గోపాలరావు, కె. సత్యనారాయణ, కృష్ణరావు (విజయవాడ), వీరభద్రరావు (ఏలూరు), రామచంద్రరావు (విజయనగరం) గారలు 2 డబుల్స్, 2 సింగిల్సు ఆడారు.

డబుల్సులో ఒకవైపు గూడూరు శంకరరెడ్డి-గోపాలరావు, ఇంకోవైపు అల్లూరు అదిశేషారెడ్డి, కె. సత్యనారాయణగారలు ఆడారు.

### ధర్మరాజస్వామి బ్రహ్మోత్సవాలు

గూడూరు ధర్మరాజస్వామి తిరునాళ్లంటే ప్రసిద్ధి. వన్నెండేళ్లకొకసారి జరిగే ఈ బ్రహ్మోత్సవాలు వేలాదిజనాన్ని ఆకర్షిస్తాయి. గతవర్యాయం తిరువాళ్ళ జరిగి వచ్చేనిమిదేళ్ళయింది. ఈ సంవత్సరం జూన్, జులైమాసాలలో తిరువాళ్ళ జరిపించాలని అలయ పాలకవర్గంవారు నవ్వాహాలు జరుపుతున్నారు. పౌరులందరూ సహకరిస్తే, గూడూరుకు పేరుప్రతిష్ఠలు తెచ్చే ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతం కాగలవు. —

## బి. ఎన్. రెడ్డి

(9వ పేజీ కొరవ)

'కృష్ణదేవరాయలుగారి కరుణకృత్యం' అనే దిన్న నాటిక చదివినవ్యక్తులు వాల్మీకి రసవాదులు నృందించాయి. ఆ నాటికయే మల్లీశ్వరి పుట్టుకకు మూలం అవును, యివ్వుడు మళ్ళీ అకాలవు వాతావరణంలోకి వెళ్తున్నాను. ఇప్పుడు మళ్ళీ కొత్తచిత్రం తియాలంటే భయం వేస్తున్నది. నేటి ప్రేక్షకుల అభిరుచులు చూస్తుంటే భయంకరంగా వుంటున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుండా చిత్ర నిర్మాణానికి పూనుకోవడం ఎవరికైనానరే నేలవిడిచిసాము అవుతుంది- అ నామగరిటీలు చేసే కోపిక, స్థైమత నాలో యివ్వుడులేదు'-అన్నాడు. తాను తియబోయే చిత్రానికి తాత్కాలికంగా 'జన్మభూమి' అని నామకరణం చేశామని కూడా చెప్పారు. చూద్దాం, ఎట్లా తయారవుతుందో నన్నాడు. అతర్వాత మాట్లాడుకున్న విషయాలు అంత వార్తా ప్రాధాన్యం కలవికావు గనుక వాటి ప్రస్తావనలేకుండా ముగిస్తాము. -బం. గో. రె.

—




(5 వ పేజీకొరవ)

వాడ్ వి. ఎన్‌సి., పి. సత్యనారాయణశెట్టి వి. పి. ఎల్‌ఎల్. వి., వి. సేతురమణయ్య వి. రామదాస్ వి. ఎ., వి. ఎల్., వి. ప్రసాద్, వి. వెంకట్రామయ్య, వి. సుబ్బరాయులుగార్లతో కమిటీ వీర్పడింది. ఈ సంస్థకు ప్రత్యేక గౌరవసభ్యులుగా శ్రీ వెంకటగిరిరాజా, సమితి అధ్యక్షుడు శ్రీ వి. జి. కె. యాచేంద్ర, సలహాదారుగా శ్రీ కె. ఎల్. నారాయణరావు; బితిబర్సుగా శాసనసభ్యుడు ఓశేవల్లి వెంకట సుబ్బయ్య, శాసనమండలిసభ్యుడు శ్రీ పాదిశేటి వెంకటస్వామిరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ సి. దాస్ గారలు ఎన్నుకోబడినారు. ఈ కమిటీవారి సంకల్పాన్ని ఆశీర్వదిస్తూ శ్రీయుతులు గవర్నరు తాను పిళ్ళై, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, వి. సి. సుబ్బారెడ్డి, ఎం. ఆర్. అప్పారావు, శేఖాల లక్ష్మినరసారెడ్డి, ఎం. వి. రాజగోపాల్, ఎం. రామానుజరావునాయుడు, మద్రాసు ముఖ్యమంత్రి అన్నాదురై, శివాజిగణేశన్ ప్రభృతులు సందేశాలు పంపారట. సందేశాలు, ఆశీర్వాదాలతో కాలేజిరాదు; వీరందరూ అవసర సహాయాన్ని చేయగలిగితేనే ప్రయోజనం!

ఈ కమిటీవారు ఉగాదిరోజు రాజాగారిని కలసుకొన్నారట, కొంతనిధి సేకరణకూడా జరిగిందని తెలుస్తున్నది. రాజాగారు ఏమిసెలవిచ్చారో తెలియదు. ఈ కృషికి వారు ముందు నిలబడాలని; రాజకీయాలలో బంగారు కలలు కంటున్న యువరాజులు ఎక్కువశ్రద్ధ వహించాలని కోరుతున్నాము.

ఈ ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి మా విజయాకాంక్షలు తెలియజేస్తున్నాము.

## మర్రిపాడు దురంతం— ఒక వివరణ

మంత్రసానిమీద జరిగిన దురంతాన్నిగూర్చి బహుశా మొదటవ్రాసిన వ్యక్తే- ఇవ్వడు మేము ప్రకటించిన వార్తపై "ఒక వివరణ" వ్రాశారు. అతని నాలుగు పేజీల వివరణసారాంశం- ఆ మంత్రసాని మందిదికాదు. పూర్వపు డాక్టరుహయాంనుండి రగడగానే వుంటున్నది. ప్రస్తుతంవున్న డాక్టరు వనిచేయనిసిబ్బందివట్ల కఠినంగా వ్యవహరించడంతో ఆ వర్గమంతా వ్యతిరేకమయింది; ఆ వర్గానికి ఉదయగిరి నమితి అధివతులు మద్దతయ్యారు. డాక్టరును ఇబ్బందిపెట్టజూశారు. మంత్రసానిని కొట్టిందినిజమే; కాని ఈవనిచేసింది ఆ వూరువాడుకాదు. అవిషయం ఆమె అంతరాత్మకుతెలుసు. ఆమె బంగారుగొలుసు తీసుకపోయారనడంకూడా కల్పిత. గ్రామంలోని స్వతంత్రపార్టీవారిని బాధించాలనేవుద్దేశ్యంతో వ్యతిరేకవర్గంవారు ఆమెచేత స్టేట్‌మెంటు యిప్పించారు. -ఇదీ ఆ వివరణసారాంశం.

మేము ఇతరులవల్ల తెలుసుకున్నదానిని బట్టి ఆమెను ఆగ్రామస్తులు కొట్టింది, ఆమెమీద అత్యాచారం జరిగిందీ ముమ్మాటికీ నిజం. ఇక దానికి కారణమేమంటే వ్యక్తిగతంకాదు, రాజకీయాలేవని అంటున్నారు. గ్రామంలో స్వతంత్రపార్టీ-కాంగ్రెసువర్గాలున్నాయి. డాక్టరుగారివట్ల స్వతంత్రపార్టీ వర్గం సుహృద్భావంతో వ్యవహరిస్తుంది; ఈ మంత్రసాని కాంగ్రెసువర్గాన్ని బలపరుస్తుంది. డాక్టరుకు-సమితికి పడదు. అందులో ఈ మంత్రసాని సమితిసభ్యురాలు వహిస్తుంది. మొన్న ఎన్నికలలో ఈమె ప్రత్యక్షంగానే కాంగ్రెసభ్యర్థికి పనిచేసింది. అసెంబిద బొర్జన్యంబరగడానికి రాజకీయాలే కారణంగాని, వ్యక్తిగతంకాదు అని ఉదయగిరికాంగ్రెసు రాజకీయవాది ఒకరు చెప్పారు.

కారణం ఏదైనాగాని ఒక స్త్రీ మీద బొర్జన్యం జరపడు సహించరాని విషయం, నమ్మశక్యంకాని విషయం. అందులో రాజకీయ కారణాలతో జరగడం మరీ దారుణం. ఈ సంఘటనవల్ల మర్రిపాడు చెడ్డపేరు తెచ్చుకోవడమే కాదు, స్వతంత్రపార్టీవారికి ఇందులో సంబంధముండడం ఆ పార్టీకి అప్రతిష్టను చేకూరుస్తుంది.

ఈ దారుణ సంఘటనకు సంబంధించి పోలిస్ ఈ పాటికి తగిన చర్య తీసుకొని వుంటుందనే ఆశిస్తాము.

## వ్యాఖ్య రహితంగా రెండు వార్తలు

మాకు చేరిన రెండు వార్తలను వ్యాఖ్యా రహితంగా దిగువ ఇస్తున్నాము-

రావూరు తాలూకా విదువళ్లు చెర్లోపల్లినుండి గ్రామసేవానంగం కార్యదర్శి శ్రీ పి రామయ్య ఇలా వాస్తున్నారు-

"4 శేదిరాత్రి సుమారు 10 గంటలప్పుడు రాడ్‌లాండ్ మైకామైన్ మేనేజరు, వాచ్‌మన్, ఇంకా వదిమంది మైకావర్కర్లు చెర్లోపల్లిగ్రామమునకు వచ్చి రేడియోకూడా తెచ్చి, ఓటరి లింగారెడ్డిగారి ఇంజకిపోయి అవ్వట రెండు బొట్లు కాల్చారు (వీ. సి. మిస్టరు అయినాడని). గ్రామంలో ఆ ఒక్క యిల్లుకవ్వ మిగతా గ్రామమంతా సైకిలుకు చేసినది. ఆ కారణముచే నదరుగని మేనేజరు, వారి బృందము, లింగారెడ్డిగారి ఇద్దరు కుమారులతో కలిసి గ్రామ మధ్యలోకివచ్చి చావిడివద్ద రేడియోవేసి, బొట్లు కాల్చడోశే ఎలక్షన్ కక్షలు మరచిపోయిన కుర్రకారు మనస్సులు ఎట్టుండునో ఆలోచించండి. ఇంత గ్రామంలో ఒక్క కుటుంబం ఎదురు తిరిగి ఓటుచేసినందుకు గ్రామమంతా పిమియు భావించుకొనక ఎలక్షన్లైన మరునాటినుండి అంతా కలిసిమెలసి వుంటున్నాము. ఈ విధంగా మాగ్రామమేకాదు, మా పంచాయతీలోని అరు గ్రామాదులుకూడా అందరూ ఏకీభవించే వుంటున్నాము. పినాడూ మేము ఎలక్షన్ల కొరకు వగలు పెంచుకున్నది లేదు. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినాడని మేము పీ విధమైన మందుగుండు ప్రేల్చిడంగాని, అట్టహాసములుగాని చేయలేదు. కారణము, మాకు వుత్సాహముండికూడా, గ్రామములో ఒకానొక కుటుంబమును అవమాన పరచుట మా కిష్టం లేకపోవడమే. పైగా అందరం కాగుంటున్నాము. ఈ మైకా ఓనర్సు శ్రీ అనం వెంకటరెడ్డి, శ్రీ గువ్వల వెంకటనుబ్బారెడ్డి గారలు. ఎలక్షన్ స్పర్ధలు మరచిపోయిన గ్రామంలో ఈ చిచ్చుపెట్టడం వీరికి తెలియకుండా జరిగివుండే, ఈ వనిచేసిన మైకా మేనేజరును, వారి బృందాన్ని పిలపించి తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాము."

ఇక రెండవలేఖ-కోవూరుతాలూకా మానేగుంటపాడునుండి పేరు ప్రకటించవద్దని ప్రత్యేకంగా కోరుతూ ఒకరు వ్రాసింది—

"మాగ్రామంలోని వార్డిప్రసాదరెడ్డి గారు ఈసారి సెర్పంచ్‌కమ్యూనిస్టు అభ్యర్థికి చేశారు. పోలింగు అయిపోయిన తర్వాత నిర్ణకొరకు యాగర్ల వేసుకుందామని అడిగితే మీరు ఓట్లిచ్చినవారు వెయ్యారాని నమాగానమిచ్చారు. కిరిలావస్థలో వున్న అనంత కోదండరామాలయాన్ని పునరుద్ధరిద్దామని అడిగితే అదే సమాధానం! శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారేమో బ్రహ్మానంద రెడ్డిగారి మంత్రివర్గంలో చేరి హోంగా వుంటే మీరు ఇట్లా ఎలక్షన్ పగలుపెంచకోవడం వుచితంగా లేదు"

ఈరెండు వార్తలమీద మావ్యాఖ్య అవసరంలేదు.

## మతకామాడి వస్త్రదానం

ఎండాకాలం వచ్చిందంటే ఇద్దరికి చేతినిండావని. ఒకటి:అగ్నిమాఎకదళం; రెండవది: జిల్లా రెడ్‌క్రాస్ సంఘం, దానికార్యదర్శి శ్రీ శేదాల సుబ్బరామరెడ్డి. పావం! సుబ్బరామరెడ్డి ఎక్కడ ఇబ్బందికలి ప్రజలు అల్లాడుతున్నారన్నా రెడ్‌క్రాస్ సంఘాన్ని ప్రాణంతిసి, గుడ్డలు వగైరాలు తెప్పించి, పోయి వందివస్తుంటాడు. ఇటీవల సూళ్లూరుపేటతాలూకా మతకామూడిలో అగ్నిప్రమాదంవల్ల 60 కుటుంబాలు నిరాశ్రయమై, కట్టగుడ్డహూడా శేకదావడుతుండగా సుబ్బరామరెడ్డి రెడ్‌క్రాస్ సహాయాన్ని అందించివచ్చాడు.

ఈనందర్భంలో 8 శేది నభజరిగింది. రెడ్‌క్రాస్ సంఘం వక్షంగా సుబ్బరామరెడ్డి పంచలు, బొక్కాలు, చడ్డీలు, గొన్లు దాదావు రెండుమూడువేల రూపాయల విలువగలవి జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు బి. నారాయణరెడ్డిగారిద్వారా పంపకం చేయించారు. జిల్లా స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి కుమారి అనసూయ బాధిత కుటుంబాలలోని ప్రతిస్త్రీకి చీర-రవిక ప్రదానం చేయించారు.

సభాధ్యక్షురాలి శ్రీమతి శేదాల రమయంతీదేవి, అసనూయగారలు కుటుంబ నియంత్రణ ప్రబోధాన్ని గావించారు సూళ్లూరుపేట నర్సింగ్ శ్రీ కాళంగి రాజగోపాల్ వందన సమర్పణంతో సార్థకమైన ఈ కార్యక్రమం సమాప్తమైంది. ——

## కవిరాగాలు తోకచిప్ప

(5 వ పేజీ కొరవ)

కానున్నది? అని అనిపించడంలేదూ?

' ' '

వీ. సి మంత్రి అయినందుకు నెల్లూరు వీధులపుల్లోనేకాదు వి. ఆర్. కాలేజి; సాక్షాత్తు వి. ఆర్. కాలేజి ఆవరణంలో వట్టవగలు ప్రిన్సిపాల్‌గారు స్వయంగాఆఫీసులో వున్నవుడు, లెక్చరర్లంతా చూస్తుండగానే బాట్ ప్రేల్చారు! వి. ఆర్. కాలేజికి బహుకాలం నేతృత్వం వహించిన నాయకుడు బువ్వుడు మళ్లీ మంత్రి అయినాడంటే కాలేజికే గౌరవమని కాల్చివుండవచ్చు. ఇది సబబుగానే వుందికాని, విద్యాలయాల్లో రాజకీయ ప్రమేయాలు, సంబరాలు చోటు చేసుకోవడం మంచి సంప్రదాయంకాదని కొందరు భావించి బాధవడడంలో తప్పున్నదంటారా? ఈ సందర్భంలో యిటీవల వొక సంఘటనకూడా జ్ఞాపకం వస్తున్నది.

మొన్న డిసంబరులో విద్యార్థులు ఆ కాలేజిప్రిన్సిపాల్‌పై దాడా వేసినవుడు; ఆ దాడాలో-కాలేజి సాంస్కృతికోత్సవాలకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని, అప్పటి ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు తిమ్మారెడ్డిగారిని, తెన్నేటి విశ్వనాధంగారిని ఆహ్వానించినందుకు ప్రిన్సిపాల్ కినుక వహించారనికూడా ఆరోపించడంజరిగింది. ఆ ఆరోపణకు, యీ విజృంభణకు సంబంధంలేదా? ఉన్నత విద్యాలయాలుకూడా యీ ముదనష్టపు ముఠా రాజకీయాలకు తలవొగ్గడం శోచనీయమని గుర్తించక పోవడం ఘోరంకాదా!

దశాబ్దంక్రితం —యీ లేఖకుడు వాల్తేరులో చదువుతున్నవుడు శ్రీ ఎ. సి తన పుత్రుని వివాహ సందర్భంగా కాలేజికి బంధువంతంగా సెలవులిప్పించి కాలేజి ఆవరణలో వివాహాన్ని వైభవంగా వీర్పాటు చేసినవుడు 'స్వతంత్ర'లో శ్రీ గోరాశాస్త్రి వరసగా రెండుమూడైన సంపాదకీయాలు వ్రాయడం; వాటిని మా విద్యార్థి వ్యక్తిత్వ పోటీల్లో విశ్వ విద్యాలయపు ఆదార్యుడు ప్రస్తావిస్తూ మాట్లాడివప్పుడు కొంత గాడవను నెల్లూరు విద్యార్థులం లేవనెత్తడం జ్ఞాపకమొస్తున్నది! గత చరిత్రను త్రవ్వడం యీ లేఖకుని వుద్దేశ్యం కాదు గాని; నెల్లూరు కాలేజి రాజకీయ ముఖాలకు యే విధంగా గురి అయిపోతూవ్నదనే విషయాన్ని ప్రస్తావించడానికి మాత్రమేనని గ్రహిస్తేచాలు!

' ' '

తిరువళ్ళువర విద్యాలయం సెనేట్ సమావేశంలో వి. ఆర్. కాలేజి మోతమోగిపోవడం యిది మొదటిసారేమీ కాదు. గత అక్టోబరు సెనేట్ సమావేశంలో సెనేట్ సభ్యులు శ్రీ టి. వేణుగోపాలరెడ్డి వి. ఆర్. కాలేజి వ్యవహారాలపై దుమ్ముకేసారు. అప్పుడు వైస్‌ఛాన్సలర్‌కు దిక్కుతోచక వెంటనే గట్టిచర్యలు తీసుకోగలనని కూడా హామీ యివ్వవల్సి వచ్చింది.

ఇప్పుడు మళ్లీ మొన్న మార్చి అంతరున జరిగిన బడ్జెటు సమావేశంలో సెనేట్ సభ్యుడు శ్రీ కె. విశ్వనాధరెడ్డి తనులు కొన్నారు- అరునెల్లక్రితం వైస్ ఛాన్సలర్ గారిచ్చిన హామీ ఏమైంది, ఆ తీసుకున్న చర్యలేమైనవి- అని గద్దించాడు నిండు సభలో. ఆ సభ్యుడు మూడు ప్రయివేటు కాలేజిల్లో జరిగే అవందనలనుగూర్చి ప్రస్తావిస్తూ మధ్యలో తన వుపన్యాసాంశాన్ని వి. ఆర్. కాలేజిపై మళ్లించి మోతమోగించారు. దాని సారాంశం యిదిః-

కమిటీ గడువు దాటిపోయి మూడేళ్ళు కావస్తున్నా పాత కమిటీయే తిష్ఠవేసుకొని వున్నది. కాలేజి డోనార్ అయిన వెంకటగిరిరాజాగారిచే నామినేట్ అయిన సభ్యుల్లో ముగ్గురు, కమిటీ అధ్యక్షులతోసహా బహుకాలంక్రితం రాజీనామాలిచ్చిన తర్వాత, వారిబదులు కొత్తవారిని అయన నామినేట్ చేస్తే, ఆ కొత్తవారికి కమిటీ మీటింగ్ నోటీసులు పంపకుండా వుండడం; కమిటీ సభ్యుల్లో వొకరైన శ్రీ తూములూరు శివ శివరామయ్యగారు మరణించి నెలలు కావస్తున్నా అయన స్థానే మరొకర్ని నియమించే యేర్పాట్లు చేయకపోవడం-ఇవన్నీ చూస్తుంటే అక్కడ కాలేజి కమిటీ అనేది వొకటి నిజంగా బ్రతికున్నదనుకోడానికి వీల్లేదన్నారు.

సాధారణంగా యీ కమిటీ గొడవల్ను విశ్వవిద్యాలయం పట్టించుకోవల్సిన పని లేకున్నా, కాలేజి పరిపాలన నవ్యంగాలేక అనేక మోరాలు జరిగిపోతుండేమాత్రం విశ్వవిద్యాలయం మిన్నకుండడం బావ్యం కాదని విశ్వనాధరెడ్డిగారన్నారు.

ఇంతకూ అసెనేట్ సభ్యుడు మాట్లాడ్తూ ఆ కాలేజిలో జరుగుతున్న ఆ ఘోరాలేమిటో దాఖలాలతోకూడా చెప్పాడు. జనవరినుండి లెక్చరర్లకు జీతాలు సరిగా యివ్వడం లేదు; రెండు నెల్ల జీతాలు యివ్వబిదాకా యివ్వలేదు. కాలేజి అడ్మిషన్లు కాని; అపాయింట్‌మెంట్లుగాని నక్కమంగా జరగడంలేదు. ఇంకా కొందరు లెక్చరర్లకు న్యాయంగా రావల్సిన జీతబత్తేలు ప్రభుత్వం మంజూరుచేసిన మొత్తాలుకూడా యివ్వడంలేదు. కాలేజి లైబ్రేరియన్ రాఘవయ్యగారికి యు. జి. సి. వారు మంజూరుచేసినా, 7 వేల రూపాయలదాకా ఆయనకు యివ్వకుండా నతాయిస్తున్నారని అవివరాలన్నీ ఆఫీసు సైలు నెంబర్లతోసహా చెప్పారు, పూనగ్రుద్దినట్లు.

యానవర్సిటీ సిండికేట్ పాసుచేసిన రిజల్యూషన్సుమ కూడా ఆ కాలేజి యే మాత్రం జాతరు చేయడంలేదని అరోపిస్తూ యిందుకు సంబంధించిన దాఖలా వొకటికూడా సభముందు పెట్టారు.

విద్వాన్ కె. నరసింహారాధారి ఆ సందరు కాలేజిలో మూడు సంవత్సరాలపాటు లెక్చరర్‌గా చేసిన తర్వాత అక్రమంగా అర్ధంతరం చేవనే సాకుతో ట్యూటర్‌గా రిపర్ట్ చేసినపుడు అయన యూనివర్సిటీకి అప్పీలు చేసుకోగా, యూనివర్సిటీ వారి ఎంక్వయిరీ కమిటీ నియమించి, ఆ కమిటీ యిచ్చిన తీర్పు ప్రకారం సిండికేట్ సమావేశంలో పెట్టి; అతనిని రిపర్టు చేయడం సబబుగా లేదని, లెక్చరర్‌గా తీసుకోవల్సిందని స్పష్టమైన తీర్మాన రూపంలో తాకీదు పంపితే ఆ తీర్మానాన్ని కాలేజివారు ఖాతరు చేయనేలేదు.

ఆ తర్వాత అతనిస్కేలు నిర్ణయించడంలో అన్యాయంగావ్యవహరించి అతన్ని వెనక్కు నెట్టేస్తే అతను మళ్ళీ యూనివర్సిటీకి అప్పీలుచేసుకోగా మళ్ళీ సిండికేటు కల్పి అతనికిస్తి యింక్రిమెంట్లు కట్టిస్తూ స్కేలు నిర్ణయించాలని తీర్మానంచేసి పంపితే దాన్నికూడా నాలుగైదు సంవత్సరాలనుంచీ అమలు పర్చకుండా అతనికి రావల్సిన దాదాపు 5, 6 వేల రూపాయలను కట్టవ్యకుండా నతాయిస్తున్నారనిచెప్తూ-ఇట్టాగతంలో, యూనివర్సిటీ సిండికేట్ తీర్మానాలను ఖాతరు చేయనందుకు కొన్ని కాలేజిలకు అఫిలియేషన్ రద్దు చేసిన ఘటనలుండగా యిప్పుడు ఈ కాలేజిని మాత్రం ఎందుకు రద్దుచేయలేదో తనకు అర్థంకాలేదన్నాడు. ఇట్టాంటి తీవ్రమైన అరోపణం ఆ కాలేజిపై కొల్లలుగా విన్పిస్తున్నాయని, లెక్చరర్లు ఆ కమిటీపాలన క్రింద ప్రమాదిపోతున్నారని నవివరంగా అఫీసురెవరెన్సు నెంబర్లతోసహా యేకరువు పెట్టి తీవ్రాతితీవ్రంగా విమర్శిస్తూ వుపన్యసించారు.

-ఇదీ అయన వుపన్యాస సారాంశం. అతను రుజువూ మారుతంగా యీ విషయాలన్నీ చెప్తుంటే నెల్లూరు ట్రయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ దీనదయాళ్ నాయుడు సంస్థాగత విషయాలు, వ్యక్తిగత అరోపణలను యీ బడ్జెట్ సమావేశంలో అజెండాలో శేకుండా విమర్శించరాదని అక్షేపణ తెల్పారు. సి. యస్. రామయ్య అనే మరో సెనేట్ సభ్యుడు పాయింట్ అఫ్ ఆర్డరు లేవనెత్తాడు. ఈ అక్షేపణలను ఖాతరుచేయకుండా ఆ వక్త్య తాను చెప్పాలనుకొన్నది గడగడ చెప్పేసి కూర్చున్నాడు. జడివాన వెల్సినట్లయింది. కడకు ఏమైందయ్యా అంటే వచ్చే సిండికేట్ సమావేశంలో కాలేజి పరిస్థితి చర్చకు తీసుకోవాలని కాలేజి నిర్ణయించుకొన్నట్లున్నది. మళ్లీ ఆ సిండికేట్‌లో వొక కొత్త నుడిగాలి రేగదుగదా! మొత్తానికి వి. ఆర్. కాలేజి వరువుప్రతిష్ఠలు ఆ తిరువళ్ళువర విశ్వవిద్యాలయానికి ఎక్కువల్ల వచ్చిందన్నమాట!

' ' '

ఈవారంలో మంత్రి శ్రీ ఎ. సి. కి యిద్దరు కంట్రాక్టరు వ్యక్తులు విడివిడిగా విందులిచ్చారు. ఆ రెండింటికీ ఆయనవెళ్ళి విందు కుడిచివచ్చారు. మొన్న మంత్రి శ్రీ కె. వి. నర్సింగరావుగారు నెల్లూరుమీదుగా వెళ్లినవుడు నెల్లూరులో వొక కంట్రాక్టరు, వెంకటగిరిలో వొకవ్యక్తి విందులిచ్చారు. అయన నుష్టుగా భోంచేసి వెళ్ళాయి. నరే, యిక వెంకరామావాయిడుగారు, అయినకూ యీ వ్యక్తులిచ్చే విందులకువెళ్ళే అలవాటు లేకపోలేదు.

మంత్రులతో ఎవ్వరూ తమకు వనులు తగుల్తాయి గనుక, ఆ మంత్రి ప్రియ్రూవుడైనానరే, మంత్రిఅన్నవాడికల్లా విందులిచ్చే కంట్రాక్టర్లు, వ్యక్తులు సిద్ధంగా వుంటారు. ఇట్లా వ్యక్తులిచ్చే విందులకు మంత్రులు నగిచ్చినట్లు వెళ్లడం నబబేనా అని నాబోటివాడి ధర్మసందేహం! ఇక 'అడ్మినిస్ట్రేషన్' ఏంటాను? వంత్రిచ్చే వాటికిమాత్రం వెళ్ళి వ్యక్తులిచ్చేవాటిని నిరాకరించే మంత్రులు యీ కొత్తవారిలో ఎవరైనా వున్నారా అని నా సంశయం! ఉండకపోతే, వుండాలని ఆకాంక్షించడం మనవంతు, అది అర్థంచేసుకోవడం వారివంతు!


శ్రీ బెజవాడ గోపాలరెడ్డి


శ్రీ వి. బి. రాజు


శ్రీ సిద్దారెడ్డి


శ్రీ తోట రామస్వామి


శ్రీ రామలింగరాజు

# కోట సమితి సమ్మేళనం

## ఏప్రిల్ 20 నుండి 28 తేది వరకు కోటలో

(సభలు రోజూ సాయంకాలం 5 గంటలకు ప్రారంభమగును.)

### 20-4-67 గురువారము

నభాధ్యక్షులు:- పసుపులేటి సిద్దయ్యనాయుడు.
సమ్మేళన ప్రారంభకులు:. తోట రామస్వామి
(పంచాయతీరాజ్ మంత్రి)
ఉపన్యాసకులు:- రుద్రరాజు రామలింగరాజు,
(దేవాదాయ ధర్మాదాయ మంత్రి)


కాసు బ్రహ్మానందరెడ్డి,

### 21-4-67 శుక్రవారము

నభాధ్యక్షులు:-సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి M.L.C.
ఉపన్యాసకులు:- బి. వి. సుబ్బారెడ్డి,
(శాసనసభ స్పీకరు.)
కె. విజయభాస్కరరెడ్డి,
(సహకారశాఖ మంత్రి.)
డాక్టరు వి. సి. వామనరావు,
(వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు)

నన్మానగ్రహీత:- శ్రీ కొంగర జగ్గయ్య,
(పార్లమెంటు సభ్యులు, సినినటులు)

### 22-4-67 శనివారము

నభాధ్యక్షులు:- పొన్నలూరు కోటారెడ్డి.
ఉపన్యాసకులు:- వి.బి.రాజు (రవిన్యూమంత్రి)
శ్రీ రాజనాల (సినీనటులు)
శ్రీ రామకృష్ణ ,,

### 23-4-67 ఆదివారము

కుటుంబ నియంత్రణ దినోత్సవం
నభాధ్యక్షురాలు:- రేబాల దమయంతీదేవి.
ఉపన్యాసకుల :- కుమారి కె అనసూయ,
(జిల్లా శ్రీ సంక్షేమాధికారిణి)
డా॥ సి. రాధాకృష్ణారెడ్డి, M. S.

### 24-4-67 సోమవారము

నభాధ్యక్షులు:- శ్రీ సిద్దారెడ్డి వెంకట్రామిరెడ్డి,
ఉపన్యాసకులు:- శ్రీ కృష్ణ (సినినటులు)
శ్రీ రాజ్‌బాబు (సినినటులు)
కుమారి విజయనిర్మల (సినినటి)
శ్రీ ముళ్లమూడి వెంకటరమణ
శ్రీ బాపు (సినీకవి)

### 25-4-67 మంగళవారం

నభాధ్యక్షులు:- తిక్కవరపు రామరెడ్డి.
ఉపన్యాసకులు:- కాకాణి వెంకటరత్నం.
(వ్యవసాయ శాస్త్రవేత్త)
ఉపన్యాసకులు:- శ్రీ శోభన్‌బాబు (సినీనటులు)
మీనాకుమారి (సినీనటి)

### 26-4-67 బుధవారము

నభాధ్యక్షులు:- పొన్నలూరు వీరరాఘవరెడ్డి.
M. L. C.
ఉపన్యాసకులు:- డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి
కుమారరాజా (వెంకటగిరి)
మరుపూరు కోదండరామరెడ్డి
ఉపన్యాసకుడు:- శ్రీ హరనాథ్ (సినీనటులు)

### 27-4-67 గురువారము

నభాధ్యక్షులు:- బెజవాడ పాపిరెడ్డి, M. L. A.
ఉపన్యాసకులు:- కొండా లక్ష్మణ్‌బాపూజీ
(కార్మిక శాఖామాత్యులు)
శ్రీ రామమోహన్ (సినీనటులు)
కుమారి సుకన్య (సినీనటి)

### 28-4-67 శుక్రవారము

నభాధ్యక్షులు:- జి. సి. కొండయ్య.
ఉపన్యాసకులు జె. వి. నరసింగరావు,
(రహదార్ల శాఖామంత్రి)
పి వి. నరసింహారావు,
(ఆరోగ్యశాఖామంత్రి)
శ్రీ టి. వి రమణారెడ్డి (సినీనటులు)
శ్రీ నెల్లూరు కాంతారావు ,,
శ్రీ బాలకృష్ణ ,,

సమాపనసమితిప్రదానం:-
శ్రీ అక్కినేని నాగేశ్వరరావు (సినీనటులు)

### జిల్లా రైతుమహాసభ

నభాధ్యక్షులు:- నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి,
(జిల్లాపరిషత్తు అధ్యక్షులు)


కాకాణి వెంకటరత్నం

ప్రారంభకులు:- కాసు బ్రహ్మానందరెడ్డి
(ముఖ్యమంత్రి)
స్వాగతోపన్యాసం:.
వేమారెడ్డి వెంకురెడ్డి, M.L.A.
ఉపన్యాసకులు:-
ఎన్. చెంచురామానాయుడు,
(పురపాలక అటవీశాఖామాత్యులు.)
శేలం సిద్దారెడ్డి (నీటివనరులమంత్రి)

### నాటక, నాటిక ప్రదర్శనలు రోజూ సభానంతరం జరుగును.

తే 28-4-67 ది వుదయం గం॥ 7 నుండి సాయంకాలము గం॥ 5 ల వరకు పశు ప్రదర్శనము యేర్పాటుచేయబడినది. తే 20-4-67 ది నుండి తే 28-4-67 ది వరకు వ్యవసాయ, పారిశ్రామిక తదితర ప్రదర్శనశాలలు యేర్పాటు చేయబడును. స్టాల్స్ కావలసినవారు ముందుగానే రిజర్వు చేసుకొనప్రార్థన. తామెల్లరు విచ్చేసి కార్యక్రమములను జయప్రదముచేయప్రార్థన.

ఇట్లు

| పి. పట్టాభిరామయ్య, | నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, | ఎద్దల వేణుగోపాలరెడ్డి, | నల్లపరెడ్డి సుబ్బారెడ్డి, | కె. శ్రీనివాసరావు. |
|---|---|---|---|---|
| బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు. | కోట సమితి అధ్యక్షుడు. | కోట సమితి వుపాధ్యక్షుడు. | సర్పంచ్, కోట. | సామాజిక సంక్షేమ విస్తరణాధికారి. |


శ్రీ విజయభాస్కరరెడ్డి


శ్రీ కొండా లక్ష్మణ


శ్రీ చెంచురామానాయుడు


శ్రీ పి. వి. నరసింహారావు


శ్రీ జె. వి. నరసింగరావు

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuveri Street, Nellore.